సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+20 వెల : ₹ 5.00

సంపుటి: 11
సంచిక: 1

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'



పదేళ్లు..
పదివేల
ఆనందాలు

- ఫ్యామిలీలో



2008 మార్చి 24: సాక్షి తొలి సంచిక..

'సాక్షి'కి శుభాకాంక్షలు



తెలుగు నేలపై ఒక వర్గం మీడియా గుత్తాధిపత్యాన్ని సవాలు చేస్తూ పదేళ్ల కిందట పుట్టింది సాక్షి. నాణేనికి బొమ్మతో పాటు బొరుసు కూడా ఉంటుంది. దాన్ని కూడా జనానికి తెలియజేయాలనేదే 'సాక్షి'ని ఆరంభించటానికి ప్రధాన కారణం. ఆనాటి చైర్మన్‌గా నా ఆలోచన అదే. సహజంగానే చాలామందికి అది నచ్చలేదు. ఫలితంగా సాక్షిని దెబ్బతీయటానికి ఎన్నెన్నో కుట్రలు జరిగాయి. అన్నిటినీ ఎదుర్కొంటూ అలుపెరుగని చరిత్రాత్మక పోరాటం సాగించింది సాక్షి. మరోవైపు... పత్రికగా తన ధర్మాన్ని నూరు శాతం పాటించింది. ఎన్నెన్నో కుంభకోణాల్ని బయటపెట్టింది. అక్రమార్కుల గుట్టు రట్టు చేసి వారి నిజ స్వరూపాలను పాఠకులకు చూపించింది. వ్యవస్థల్లోని లొసుగుల్ని కళ్లకు కట్టింది. ఎందరో విద్యార్థుల విజయానికి మెట్టుగా మారింది. ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీని ఒడిసి పట్టుకుని... కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ... తిరుగులేని మీడియా సంస్థగా ఆవిర్భవించింది.

విలువలకు కట్టుబడి... పాత్రికేయ ధర్మాన్ని నిబద్ధతతో కొనసాగిస్తున్న సాక్షికి... పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఇవే నా శుభాభినందనలు. ఇదే దీక్ష, నిబద్ధతలతో తెలుగువారి మనస్సాక్షిగా ఎల్లప్పుడూ నిలిచి ఉండాలని... మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మీ
వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

జైట్లీతో సుజనా లాలూచీ భేటీ



కేంద్ర మంత్రితో రహస్యంగా సమావేశమైన టీడీపీ ఎంపీ

- టెలికాన్ఫరెన్స్‌లో స్వయంగా వెల్లడించిన సుజనా
- ఇప్పుడున్న పరిస్థితుల్లో మనం లోపాయికారిగా ఒప్పందం చేసుకుంటే ఎలా?.. ప్రజలకు ఏమని సమాధానం చెప్పుకోవాలి: యనమల
- పైపైన కేంద్రంపై పోరాటం.. లోన రాజీకి ఆరాటం

2లో

తప్పు చేశావు కాబట్టే భయపడుతున్నావ్

సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ ఎంపీల ధ్వజం
విచారణ భయంతో మళ్లీ ఎన్డీయే వైపు బాబు మొగ్గు: మేకపాటి
లాలూచీతోనే ప్యాకేజీ మాట: వైవీ సుబ్బారెడ్డి
బాబుపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం: విజయసాయిరెడ్డి

6లో

యూపీలో బీజేపీ ప్రతీకారం

- ఉత్కంఠభరిత పోరులో కమలం తొమ్మిదో అభ్యర్థి విజయం
- ఒక స్థానాన్ని దక్కించుకున్న ఎస్పీ.. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి ఓటమి
- కర్ణాటకలో కాంగ్రెస్‌కు 3, బీజేపీకి ఒకటి
- బెంగాల్‌లో తృణమూల్, కాంగ్రెస్ కూటమి క్లీన్‌స్వీప్
- జార్ఖండ్‌లో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెరోసీటు
- తాజా ఫలితాలతో రాజ్యసభలో పెరిగిన బీజేపీ బలం

- 11లో

మట్టిలో రూ.150.93 కోట్లు మింగేశారు

పోలవరం జలాశయం పనుల్లో భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడిన 'ముఖ్య' నేత

1.63 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు చేయకున్నా చేసినట్లు చూపి రూ.150.93 కోట్లు కాజేసిన వైనం

అవసరం లేకున్నా 66.59 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు పెంపు.. మరో రూ.61.66 కోట్లు మింగేసేలా వ్యూహం

- పనుల పరిమాణాన్ని 10.55 కోట్ల నుంచి 11.15 కోట్ల క్యూబిక్ మీటర్లకు పెంచేయించిన ముఖ్యనేత
- టెండర్ల వివాదంతో రంగంలోకి దిగిన కేంద్రం
- అక్రమాలు బయటపడితే ఇబ్బందులు తప్పవని సర్దుబాటు చేయాలంటూ అధికారులపై ముఖ్యనేత ఒత్తిడి
- ఐదు నెలలుగా చేస్తున్న పనులను గతంలో చేసినట్లు చూపుతూ రికార్డులు తారుమారు
- ఇప్పటికీ చెల్లించిన బిల్లులకూ చేసిన పనులకు పొంతన కుదరని వైనం
- ఇంకా 68 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు చేయాల్సి ఉందని అంగీకరిస్తోన్న అధికారవర్గాలు



2లో

ఆరో 'సారీ'

- విపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అనుమతించని లోక్‌సభ స్పీకర్
- మరోసారి నోటీసులు ఇచ్చిన ఎంపీ వైవీ, తోట
- మంగళవారానికి వాయిదా పడ్డ లోక్‌సభ

6లో

అవిశ్వాస నోటీసులిచ్చిన కాంగ్రెస్ 2లో



ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనంటూ పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద వైఎస్సార్‌సీపీ ఎంపీల ఆందోళన

నాలుగేళ్లుగా హోదాపై బాబు ఉక్కుపాదం

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల అరెస్టులు

- ఇప్పుడేమో నాదే పోరాటమంటూ సీఎం పలుకులు
- హోదా, అవిశ్వాసంపై చంద్రబాబు పిల్లిమొగ్గలతో విస్తుపోతున్న జనం

6లో

అనర్హతపై 'ఆప్' విజయం

- 20 మంది ఎమ్మెల్యేలకు ఊరటనిచ్చిన ఢిల్లీ హైకోర్టు
- సహజన్యాయాన్ని పాటించలేదంటూ ఈసీపై మండిపాటు
- 'లాభదాయక' కేసును పునఃసమీక్షించాలని ఆదేశం

11లో



అమెరికా ✗ చైనా
వాణిజ్య యుద్ధం

సుంకాలతో కత్తిదూసిన అమెరికా అధినేత ట్రంప్
60 బిలియన్ డాలర్ల విలువైన చైనా దిగుమతులపై టారిఫ్‌లు
3 బిలియన్ డాలర్ల అమెరికా దిగుమతులపై చైనా వేటు
తామూ వెనకాడబోమని సంకేతాలిచ్చిన యూరోప్ దేశాలు
ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం
మళ్లీ ప్రపంచీకరణ ముందునాటి రోజులొస్తాయనే భయాలు

- వివరాలు 14లో

భారతీయ టెకీలకు ఆస్ట్రేలియా షాక్



457 వీసా పథకం రద్దు

- కొత్తగా షార్ట్ టర్మ్, మీడియం-లాంగ్‌టర్మ్ వీసాలు
- ఇకపై ఆస్ట్రేలియాలో శాశ్వత నివాసం కష్టమే - 11లో

ఇదండీ వరస



... 'వాళ్లు' 46 అంతస్తులు ఎక్కి వచ్చేసరికి మనం హెలికాప్టర్‌లో ఎగిరిపోవచ్చు సార్!!

బీసీ కమిషన్ చైర్మన్ రాజీనామా

- తాను నిర్వర్తించాల్సిన పని పూర్తయ్యిందని వెల్లడి
- చైర్మన్‌కు తెలియకుండానే నివేదిక తెప్పించుకోవడమే కారణమా?
- నేటికీ అధికారికంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించని బీసీ కమిషన్

16లో

ప్రజాసంకల్ప యాత్ర 119వ రోజు



నేటి పాదయాత్ర షెడ్యూల్

ప్రారంభం: ఉదయం 7.30 గంటలకు, కావూరు శివారు

ముఖ్యాంశాలు

- చిలకలూరిపేట మండలంలోని కావూరు శివారులో ప్రారంభమై.. కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం, ఇర్లపాడు క్రాస్, నాదెండ్ల మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం, నరసరావుపేట నియోజకవర్గంలోని బసికాపురం, కేసానుపల్లి, నరసరావుపేటలో ప్రజలతో మమేకం
- నరసరావుపేటలో బహిరంగ సభ

మట్టిలో రూ.150.93 కోట్లు మింగేశారు

- పోలవరం జలాశయం పనుల్లో భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడిన 'ముఖ్య'నేత
- 1.63 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు చేయకున్నా చేసినట్లు చూపి రూ.150.93 కోట్లు కాజేసిన వైనం
- టెండర్ల వివాదంతో రంగంలోకి దిగిన కేంద్రం
- అక్రమాలు బయటపడితే ఇబ్బందులు తప్పవని సర్దుబాటు చేయాలంటూ అధికారులపై ముఖ్యనేత ఒత్తిడి

Earth work Progress & Balance Quantities
(as on 18.09.2016)
In Lakh Cu.m

Component	Description	Unit	Total Qty.	Qty Executed	Balance Qty
Spill Channel	Earth Work	Lakh Cum	776	208	568
Spillway	Earth Work	Lakh Cum	165	149	16
Power House (Foundation excavation)	Earth work	Lakh Cum	108	58	50
Total		Lakh Cum	1049	415	634

2016 సెప్టెంబర్ 18 నాటికి వాస్తవంగా చేయాల్సిన మట్టిపనులు 1049 లక్షల క్యూబిక్ మీటర్లు

Earthwork Progress in nutshell
(as on 17.10.2016)
In Lakh Cu.m

Component	Description	Unit	Total Qty.	Qty Executed	Balance Qty
Spill Ch+App Ch +Pilot Ch	Earth Work	Lakh Cum	776	212	564
Spillway	Earth Work	Lakh Cum	161	133	28
Power House (Found excava includg embkt)	Earth work	Lakh Cum	118	58	60
Total		Lakh Cum	1055	403	652

2016 అక్టోబర్ 17న మట్టిపనులు 6 లక్షల క్యూబిక్ మీటర్లు (1055) పెంచేసిన వైనం

సాక్షి, అమరావతి

తివిరి ఇసుక నుంచి తైలం తీయవచ్చునో లేదో గానీ మట్టిలో వందల కోట్లు కొట్టేయడం సాధ్యమేనని 'ముఖ్య'నేత నిరూపించారు. 1.63 కోట్ల క్యూబిక్ మీటర్లకు పైగా చేయని మట్టి పనులను చేసినట్లు చూపి రూ.150.93 కోట్లకు పైగా తినేశారు. మరోవైపు చేయాల్సిన మట్టి పనుల పరిమాణాన్ని అవసరం లేకున్నా 66.59 లక్షల క్యూబిక్ మీటర్లు పెంచేసి.. రూ.61.66 కోట్లకుపైగా కాజేయడానికి పక్కాగా ప్రణాళిక రచించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు జలాశయం(హెడ్ వర్క్స్)ను ఈ అక్రమాలకు వేదికగా మార్చుకున్నారు. మట్టిలో వందల కోట్ల రూపాయలు ఏరుకుంటున్న 'ఏలుతున్న'వారి అక్రమాల బాగోతం ఇదిగో..!

మట్టి పనుల పరిమాణాన్ని పెంచేసి...

జలాశయంలో స్పిల్ వే, స్పిల్ ఛానల్, అప్రోచ్ ఛానల్, పైలట్ ఛానల్, పవర్ హౌస్ పునాది తవ్వకంతో కలిపి మొత్తం 10.49 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు చేయాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం దక్కించుకున్నాక జలాశయం పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించేశారు. ఈ క్రమంలోనే మట్టి తవ్వకం పనులను త్రివేణి ఎర్త్ మూవర్స్ సంస్థకు సబ్ కాంట్రాక్టు కింద కట్టబెట్టారు. ఇదే సమయంలో అవసరం లేకున్నా మట్టి పనుల పరిమాణాన్ని పెంచేసి.. పెంచిన పనులను చేయకుండానే చేసినట్లు చూపి బిల్లులు నొక్కేసేలా ఆదిలోనే త్రివేణి సంస్థతో ముఖ్యనేత రహస్య అవగాహనకు వచ్చారు. అందులో భాగంగానే 2016 అక్టోబర్ 17 నాటికి మట్టి పనుల పరిమాణాన్ని 6 లక్షల క్యూబిక్ మీటర్లు పెంచేసి 10.55 కోట్ల క్యూబిక్ మీటర్లుగా అధికారుల చేత ఖరారు చేయించారు. పనులు మరింత పెంచాలంటూ ముఖ్యనేత ఒత్తిడి చేయడంతో గత ఫిబ్రవరి 5న 16 లక్షల క్యూబిక్ మీటర్లు, ఫిబ్రవరి 19న మరో 44.59 లక్షల క్యూబిక్ మీటర్ల మేర అధికారులు పెంచేశారు. దాంతో మట్టి పనుల పరిమాణం 11,15,59,000 క్యూబిక్ మీటర్లకు చేరుకుంది. అంటే.. అవసరం లేకున్నా 66.59 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి పనులను పెంచేసి.. వాటిని చేయకుండానే చేసినట్లు చూపి రూ.61.66 కోట్లను కాజేయడానికి ముఖ్యనేత పక్కాగా ప్రణాళిక వేసినట్లు స్పష్టమవుతోంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు 'సాక్షి' వద్ద ఉన్నాయి. 2015–16 ధరల ప్రకారం క్యూబిక్ మీటర్ మట్టి పనికి రూ.92.60 చెల్లిస్తారు. హార్డ్‌రాక్(బండరాళ్లు)తో కూడిన మట్టిని తవ్వే పనులకు అదనంగా బిల్లులు చెల్లిస్తారు.

చేయని పనులు చేసినట్లు చూపి...


ప్రతి సోమవారం విజయవాడ నుంచి పోలవరం జలాశయం పనులపై వర్చువల్ రివ్యూ నిర్వహించే సీఎం చంద్రబాబు.. మూడు వారాలకు ఒకసారి ప్రాజెక్టును క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ వస్తున్నారు. ఇదే క్రమంలో 2017 అక్టోబర్ 3న 20వ సారి పోలవరం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆ రోజు నాటికి 7.59 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు పూర్తయ్యాయని, మరో 2.96 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు మిగిలాయని అధికారులు రికార్డుల్లో పేర్కొన్నారు. కానీ ఆ రోజు నాటికి వాస్తవంగా 5.96 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు మాత్రమే చేశారు. ముఖ్యనేత ఒత్తిడి మేరకు 1.63 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు చేయకున్నా చేసినట్లు చూపి రూ.150.93 కోట్ల మేర కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారు. ఆ తర్వాత ఆ డబ్బులను ముఖ్యనేత తన జేబులో వేసుకున్నారు. అంతటితో ఊరుకోలేదు. అవసరం లేకున్నా పెంచేసిన మట్టి పనులను చేసినట్లు చూపి.. బిల్లులు చెల్లించాలంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చారు.

కేంద్రం నిఘాతో సర్దుబాటు యత్నాలు..

మరోవైపు పోలవరం జలాశయంలో అంతర్భాగమైన స్పిల్ వే, స్పిల్ ఛానల్‌లో రూ.1483.22 కోట్ల విలువైన పనులను మరో కాంట్రాక్టర్‌కు అప్పగించి కమీషన్లు రాబట్టుకోవడానికి గత నవంబర్ 16న రాష్ట్ర ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. తమ అనుమతి లేకుండా దీన్ని జారీ చేశారని.. ప్రాజెక్టు పనుల్లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) అదే రోజున కేంద్రానికి ఫిర్యాదు చేసింది. అక్రమంగా జారీ చేసిన టెండర్ల ప్రక్రియను నిలుపుదల చేయాలంటూ గత నవంబర్ 27న కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం కలకలం రేపింది. పోలవరం పనులపై పీపీఏ, కేంద్ర ప్రభుత్వం నిఘాను పెంచాయి. చేయని పనులకు రూ.150.93 కోట్ల మేర బిల్లులు కాజేసిన అక్రమాల బాగోతం బయటపడితే ఇబ్బందులు తప్పవని భావించిన ముఖ్యనేత.. ఆ మేరకు పనులను సర్దుబాటు చేయాలంటూ అధికారులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెచ్చారు. రోజుకు రూ.లక్ష నుంచి 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి పనులు చేసే సామర్థ్యం త్రివేణికి ఉంది. గత అక్టోబర్ నుంచి వర్షాలు లేవు. మట్టి పనులు భారీ ఎత్తున చేస్తున్నా.. ఈ పనులనే గతంలో చేసినట్లు చూపుతూ రికార్డులను తారుమారు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గత ఏడాది నవంబర్ నుంచి ఈనెల 12 వరకూ సుమారు 95 లక్షల క్యూబిక్ మట్టి పనులను గతంలోనే చేసినట్లు చూపి రికార్డులు సర్దుబాటు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద ఈనెల 12 నాటికి 7.78 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు పూర్తి చేసినట్లు చూపారు. అంటే ఐదు నెలల్లో కేవలం 19 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మాత్రమే చేసినట్లు చూపడం గమనార్హం. ఈనెల 12 వరకు జలాశయం మట్టి పనులకు సుమారు రూ.900.01 కోట్ల మేర అధికారులు బిల్లులు చెల్లించారు. వీటిని పరిశీలిస్తే ఇప్పటికీ 68 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనిని సర్దుబాటు చేయాల్సి ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.


అధికార వర్గాల్లో కలకలం...

కేంద్రం నిఘాను పెంచడంతో పోలవరం జలాశయం పనులను పర్యవేక్షిస్తున్న అధికార వర్గాల్లో కలకలం రేగుతోంది. పనుల పరిమాణం పెంచేయడం బహిర్గతమైతే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికిప్పుడు కేంద్రం ఆడిటింగ్ నిర్వహిస్తే చేయని పనులకు బిల్లులు చెల్లించిన అక్రమాల బాగోతం బయటపడుతుందని భయపడుతున్నారు. ఈ అక్రమాలపై ఏ అధికారిని కదిపినా నోరుమెదపడం లేదు. ఇదే అంశంపై ఓ కీలక అధికారిని 'సాక్షి' వివరణ కోరగా... చేయని పనులకు బిల్లులు చెల్లించిన మాట వాస్తవమేనని అంగీకరించారు. కేంద్రం నిఘాను పెంచడంతో గత ఐదు నెలలుగా చేస్తున్న పనులను గతంలోనే చేసినట్లు చూపామని అంగీకరించారు. ఇంకా రూ.60 నుంచి రూ.65 కోట్ల విలువైన పనులను సర్దుబాటు చేయాల్సి ఉందని చెప్పారు. తన పేరు బయటపెట్టవద్దంటూ 'సాక్షి'ని ఆ అధికారి ప్రత్యేకంగా కోరడం గమనార్హం.



మట్టిపనుల పరిస్థితి

2018 ఫిబ్రవరి 5న మట్టిపనిని 16 లక్షల క్యూబిక్ మీటర్లు (1055+16= 1071) పెంచుతున్నట్లు తెలిపే చిత్రం



మట్టిపనుల పరిస్థితి

2018 ఫిబ్రవరి 19న మట్టిపనులను 44.59 లక్షల క్యూబిక్ మీటర్లు (1115.59- 1071= 44.59) పెంచినట్లు తెలిపే చిత్రం

అంబులెన్స్‌లోనే పరీక్ష



అంబులెన్స్‌లోనే పరీక్ష రాస్తున్న వీరేష్

కౌతాళం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ విద్యార్థి కదల్లేని పరిస్థితి ఉండడంతో అధికారులు అంబులెన్స్‌లోనే పదోతరగతి పరీక్ష రాయించారు. ఈ ఘటన కర్నూలు జిల్లా కౌతాళం మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని బదినేహాల్ ఉన్నత పాఠశాలకు చెందిన 23 మంది పదోతరగతి విద్యార్థులు శుక్రవారం కౌతాళంలో పరీక్ష రాసేందుకు ఆటోలో బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న ఆటో కౌతాళం సమీపంలో బోల్తా పడింది. వీరేష్, కృష్ణ, దీపిక, మహాదేవి అనే విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. మరో 16 మందికి స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదం నేపథ్యంలో పరీక్ష తప్పుతుందని కృష్ణ, వీరేష్ బోరున విలపించగా.. అధికారులు వారిని అంబులెన్స్‌లోనే పరీక్ష కేంద్రానికి తరలించారు. కృష్ణ చేతికి కట్టుతోనే పరీక్షకు హాజరయ్యాడు. అదే సమయంలో వీరేష్ కదల్లేని పరిస్థితి ఉండడంతో అంబులెన్స్‌లోనే పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష రాయించారు.

కేంద్రంపై కాంగ్రెస్ అవిశ్వాస నోటీసులు

లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు అందజేత

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా డిమాండ్‌తో దేశ రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. ప్రత్యేక హోదా కోరుతూ కేంద్ర ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ ప్రారంభించిన అవిశ్వాసం పోరులో తాజాగా కాంగ్రెస్ పార్టీ కూడా చేరింది. ఇప్పటి వరకూ ఏపీ ఎంపీలకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్.. కేంద్రంపై నేరుగా అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చింది. శుక్రవారం లోక్‌సభ సెక్రటరీని కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే కలసి ఆ నోటీసులు అందజేశారు. మంగళవారం నాటి లోక్‌సభ బిజినెస్‌లో దీనిని చేర్చాలని కోరారు. 27వ తేదీన సభకు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ తమ సభ్యులకు విప్ జారీ చేసింది. 48 మంది సభ్యులున్న కాంగ్రెస్ పార్టీ కూడా అవిశ్వాసం నోటీసులివ్వడంతో లోక్‌సభలో ఆ తీర్మానానికి అనుకూలత పెరిగింది. ఇప్పటి వరకూ వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఇచ్చిన నోటీసులు తీసుకోవడానికి సభ ఆర్డర్‌లో లేదని చెబుతూ వాయిదా వేస్తున్న స్పీకర్.. మంగళవారం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే విషయంపై ఉత్కంఠ రేగుతోంది. కాగా, శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం లోక్‌సభకు, రాజ్యసభకు సెలవు ప్రకటించారు. కాగా అవిశ్వాసానికి మద్దతుగా ఇతర యూపీఏ భాగస్వామ్య పక్షాల సహాయం కోరుతున్నట్లు ఏపీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో చెప్పారు.

టెట్ రెస్పాన్స్ షీట్లు పొందే అవకాశం

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) తుది ఫలితాల్లో మార్కులు తారుమారైనట్లు విమర్శలు వస్తున్న నేపథ్యంలో అనుమానాల నివృత్తికి అభ్యర్థులకు రెస్పాన్స్(ఆన్సర్) షీట్లను ఇవ్వనున్నట్లు ఏపీ టెట్ కన్వీనర్ ఎ.సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 31వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా రూ.200 రుసుము చెల్లించి అభ్యర్థులు రెస్పాన్స్ షీట్లను పొందవచ్చన్నారు. టెట్‌కు అధికారిక వెబ్‌సైట్ల నుంచి పేమెంటు గేట్‌వే ద్వారా రుసుము చెల్లించాలని, ఓటీపీ (వన్‌టైమ్ పాస్‌వర్డ్) వచ్చిన తదుపరి రెస్పాన్స్‌షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

జైట్లీతో సుజనా లాలూచీ భేటీ

- కేంద్ర మంత్రితో రహస్యంగా సమావేశమైన టీడీపీ ఎంపీ
- టెలికాన్ఫరెన్స్‌లో స్వయంగా వెల్లడించిన సుజనా



సాక్షి, అమరావతి: ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై పోరాడుతున్నట్లు పైకి హడావుడి చేస్తున్న సీఎం చంద్రబాబు తెరవెనుక రాజీ ప్రయత్నాలు చేయటం నిజమేనని తేలిపోయింది! బీజేపీతో రాజీ కోసం తన సన్నిహితుడైన సుజనా చౌదరిని ఆయన కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ వద్దకు పంపారు. ఈ విషయాన్ని సుజనాయే స్వయంగా వెల్లడించడం గమనార్హం. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో శుక్రవారం సీఎం చంద్రబాబు నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో తాను అరుణ్ జైట్లీతో మాట్లాడినట్లు సుజనా చౌదరి వెల్లడించారు. రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం లాంటి వాటిపై జైట్లీ సానుకూలంగా మాట్లాడారన్నారు. ప్రత్యేక హోదా మినహా మిగిలిన అన్ని అంశాలపైనా కేంద్ర పెద్దలు సుముఖంగా ఉన్నారని, ఇప్పుడేం చేద్దామని కాన్ఫరెన్స్‌లోనే ఆయన చంద్రబాబును ప్రశ్నించారు. దీంతో చంద్రబాబు కేంద్రంతో రాజీకి సుజనాను రంగంలోకి దించినట్లు బహిర్గతమైంది.

కేంద్రమే నేరుగా చెప్పాలన్న యనమల

కేంద్రమే నేరుగా ఈ విషయాలపై మాట్లాడితే బాగుంటుందని సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. మనమే కేంద్ర మంత్రులను కలిస్తే జనంలో వ్యతిరేకత వస్తుందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో సమాధానం కూడా చెప్పుకోలేమని అన్నట్లు సమాచారం. దీంతో చంద్రబాబు జోక్యం చేసుకుని కేంద్ర పెద్దలు కనిపించినప్పుడు మర్యాదగా పలకరించాలని మిగిలిన విషయాలపై ఏం చేద్దామో ఆలోచిద్దామని చెబుతూనే అయినా ఇలాంటి విషయాలు ఇక్కడ మాట్లాడితే ఎలా? అని సుజనాపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈశాన్య రాష్ట్రాలకు రూ.మూడు వేల కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇచ్చే నిధుల్లో మాత్రం కోత విధిస్తోందనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించినట్లు తెలిసింది.

మళ్లీ కలిసేందుకు తహతహ

అరుణ్‌జైట్లీతో సుజనా సమావేశమైన విషయం అనూహ్యంగా బయటపడిపోవడంతో టీడీపీ నేతల మధ్య ఈ అంశం చర్చనీయాంశమైంది. పార్టీలో పైకి కనిపించేది వేరు లోపల జరిగేది వేరని, కేంద్రంతో మళ్లీ కలిసేందుకు తమ నేత ప్రయత్నిస్తున్నారని టీడీపీ ముఖ్య నేత ఒకరు వ్యాఖ్యానించారు.

వైఎస్సార్ సీపీ ప్రకటనతో ప్రకంపనలు

నాలుగేళ్లపాటు కేంద్రంలో అధికారాన్ని అనుభవించి ఎన్డీఏ నిర్ణయాల్లో భాగస్వామిగా ఉన్న టీడీపీ కొద్ది రోజుల క్రితమే బయటకు వచ్చి రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందంటూ స్వరం మార్చటం తెలిసిందే. కేంద్రంపై పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని వైఎస్సార్ సీపీ చేసిన ప్రకటన దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించటంతో ఉలిక్కిపడ్డ సీఎం చంద్రబాబు తాము కూడా అదే తీర్మానంపై నోటీసులిస్తున్నట్లు చెప్పారు. ఇన్నాళ్లూ కేంద్రంలో కొనసాగుతూ అంతా సవ్యంగా ఉందని చెప్పిన చంద్రబాబు ఎన్డీఏ నుంచి బయటకు రాగానే మాట మార్చారు. తనపై కేసులు పెట్టే అవకాశం ఉందని, కక్ష సాధింపులు పెరుగుతాయని, అన్నిటికీ సిద్ధంగా ఉండాలంటూ పదేపదే చెబుతున్నారు. ఓ ఎంపీగా తాను ప్రధాని కార్యాలయానికి వెళితే తప్పేమిటని వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నిస్తే చంద్రబాబు సమాధానం చెప్పడంలేదు. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై పార్లమెంటులో సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వనున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు.

2016 గ్రూప్1 తుది ఫలితాలు విడుదల

వెబ్‌సైట్లో జాబితా ఉంచిన కమిషన్



మధుసూదన్‌కు స్వీట్లు తినిపిస్తోన్న తల్లిదండ్రులు

సాక్షి, అమరావతి: గ్రూప్1–2016 తుది ఫలితాలను ఏపీపీఎస్సీ శుక్రవారం విడుదల చేసింది. రాష్ట్రంలోని 78 గ్రూప్1 పోస్టుల భర్తీకోసం నిర్వహించిన పరీక్షలో మెయిన్స్, ఇంటర్వ్యూల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కుల వివరాలను కమిషన్ తన వెబ్‌సైట్లో పొందుపరిచింది. ఈ గ్రూప్–1 మెయిన్స్‌కు 2,392 మంది హాజరయ్యారు. అనంతరం రోస్టర్ రిజర్వేషన్ తదితరాలను అనుసరించి వీరినుంచి ఒక్కో పోస్టుకు ఇద్దరేసి చొప్పున అభ్యర్థులను మౌఖిక పరీక్షకు ఎంపిక చేసింది. మొత్తం 156 మందికి గాను 151 మంది అర్హులయ్యారు. వారికి ఈనెల 12 నుంచి 23 వరకు కమిషన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. www.psc.ap.gov.in వెబ్‌సైట్లో మార్కులను జాబితా పొందవచ్చు. కాగా, గ్రూప్–2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల్లో కంప్యూటర్ నైపుణ్యత అవసరమైన పోస్టులకు సంబంధించిన వారికి ఏప్రిల్ 2న సంబంధిత పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి కమిషన్ ఆయా అభ్యర్థులకు పరీక్ష సమయాన్ని నిర్దేశిస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొత్తం 203 మందికి ఈ పరీక్ష నిర్వహించనున్నారు.

తండ్రి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్.. కొడుకు డిప్యూటీ కలెక్టర్

తిరుపతి మంగళం: గ్రూప్–1 ఫలితాల్లో తిరుపతి యువకుడు గజ్జెల రామచంద్ర మధుసూదన్ (హాల్ టికెట్ 361303161) రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. మధుసూదన్ తండ్రి గజ్జెల రామచంద్రయ్య తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మధుసూదన్ బీటెక్ చదివి గ్రూప్–1కి ప్రిపేరయ్యి.. డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు అర్హత సాధించాడు. తొలి ప్రయత్నంలోనే ఈ పోస్టును కైవసం చేసుకున్నాడు.

చేపల పెంపకం పేరుతో ఐడీబీఐ బ్యాంకుకు బురిడీ

- బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కై రుణాల ఎగవేత
- రూ.500 కోట్లకుపైగా బ్యాంకుకు కుచ్చుటోపీ
- పలువురిపై కేసులు నమోదు చేసిన సీబీఐ



సాక్షి, అమరావతి/హైదరాబాద్: చేపల పెంపకం పేరుతో తప్పుడు పత్రాలు దాఖలు చేసి గుంటూరు, విశాఖ, హైదరాబాద్‌లో రూ.ఐదు వందల కోట్లకు పైగా ఐడీబీఐ బ్యాంకుకు బురిడీ కొట్టించిన వారిపై సీబీఐ కేసులు నమోదు చేసింది. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాకు చెందిన వారితో పాటు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిని నిందితులుగా పేర్కొంటూ సీబీఐ కేసులు నమోదు చేసింది. బ్యాంకు సిబ్బంది సహకారంతో ఈ కుంభకోణానికి పాల్పడినట్లు నిర్ధారించారు.

హైదరాబాద్, విశాఖ బ్రాంచీల్లో రుణాలు

హైదరాబాద్‌లోని ఐడీబీఐ బషీర్‌బాగ్, హబ్సిగూడ, విశాఖలోని సిరిపురం బ్రాంచ్‌ల నుంచి 22 మంది చేపల పెంపకం, సంబంధిత వ్యాపారం పేరిట 2009 నుంచి 2012 వరకు రూ.192.98 కోట్ల మేర రుణాలు తీసుకున్నారు. అనంతరం వీటిని చెల్లించకుండా బ్యాంకు అధికారులతో కుమ్మక్కు కావడంతో రుణాలను నిరర్థక ఆస్తులుగా ప్రకటించారు. 2017 సెప్టెంబర్ వరకు రూ.445.32 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. బ్యాంకు రుణం పొందేందుకు చూపిన ఆస్తి పత్రాలు, చేపల పెంపకం అంతా ఉత్తదేనని గుర్తించిన ఐడీబీఐ సీనియర్ రీజినల్ హెడ్, జనరల్ మేనేజర్ మంజునాథ్ హైదరాబాద్ రేంజ్ సీబీఐకి ఫిర్యాదు చేశారు. కంపెనీల పేరిట తీసుకున్న రుణాలను ఇతర వ్యవహారాలకు మళ్లించినట్లు సీబీఐ గుర్తించింది.

పలు సెక్షన్ల కింద కేసులు నమోదు

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వారితోపాటు తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారు రుణాలు ఎగవేసిన వారిలో ఉన్నట్లు సీబీఐ గుర్తించింది. ఐడీబీఐ జనరల్ మేనేజర్ బట్టు రామారావు(ప్రస్తుతం ఉద్యోగం నుంచి తొలగించారు), ఆర్.దామోదర్(సీజీఎం రిటైర్డ్), ఆదిలక్ష్మీ గ్రూపునకు చెందిన ముప్పిడి లక్ష్మణ్‌రావు, ఎస్.సుధాకర్ గ్రూపునకు చెందిన సుధాకర్, ఎన్‌వీ సుబ్బరాజు గ్రూపునకు చెందిన వెంకటసుబ్బరాజు, చంద్రకాంత్ గ్రూపునకు చెందిన తోరం చిన్న వెంకటేశ్వర్‌రావు, ఎన్ రామరాజు గ్రూపునకు చెందిన నడింపల్లి రామరాజు, కేఎస్‌వీ ప్రసాద్‌రాజు గ్రూపునకు చెందిన కేఎస్‌వీ ప్రసాద్‌రాజు, సునీల్ చౌదరి గ్రూపునకు చెందిన ఆంజనేయరాజు, పాతూరి సునీల్ చౌదరి, ఎయిర్‌టెల్ సోమరాజు గ్రూపునకు చెందిన పీవీ కృష్ణంరాజు, బెల్లాల గ్రూపునకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, చైతన్యరాజు గ్రూపునకు చెందిన కేవీవీ సత్యనారాయణరాజు, వికేస్‌కుమార్ అగర్వాల్ గ్రూపునకు చెందిన వికేష్‌కుమార్ అగర్వాల్, సురేంద్రవర్మ గ్రూపునకు చెందిన సురేంద్రవర్మ, హరిప్రియా గ్రూపునకు చెందిన తోరం వెంకటేశ్వర్‌రావు, మింటే గ్రూపునకు చెందిన రమావత్ బాలు, గుట్టకోటయ్య గ్రూపునకు చెందిన కోటయ్య, ఓక్‌ట్రీ గ్రూప్‌నకు చెందిన కడాలి వెంకటరమణ, సూరం రవీందర్ గ్రూపునకు చెందిన రవీందర్, రంగరాజు గ్రూపునకు చెందిన కలిదిండి రామరాజు, సాయివర్మ గ్రూపునకు చెందిన అల్లూరి సాయిబాబా, సూరం వెంకటేశ్వర్‌రెడ్డి, సాయిబాబా గ్రూపునకు చెందిన ఏవీవీఎస్ సాయిబాబాతో పాటు ఏడుగురు బ్యాంకు ప్యానల్ వాల్యూయర్స్‌పై కేసు నమోదు చేసినట్టు సీబీఐ పేర్కొంది. వీరిపై పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని సీబీఐ ఎస్పీ వివేక్‌దత్ వెల్లడించారు.

గుంటూరులో రూ.93 కోట్లకు టోపీ

గుంటూరు ఐడీబీఐ బ్రాంచిలో కూడా 2010–2012 మధ్య కాలంలో 142 మంది నకిలీ పత్రాలు పెట్టి రూ.33.81 కోట్లు రుణాలు తీసుకున్నారు. 2017 సెప్టెంబర్ నాటికి ఇది వడ్డీతో సహా రూ.93.73 కోట్లకు చేరింది. గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు తప్పుడు పాస్‌బుక్‌లు, పత్రాలు పెట్టి రుణాలు పొందినట్లు శాఖాపరమైన విచారణలో తేలింది. ఇందులో బ్యాంకు సిబ్బంది పాత్ర కూడా ఉన్నట్లు ఐడీబీఐ జనరల్ మేనేజర్ ధనంజయ గత ఏడాది సీబీఐకి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీబీఐ ఈనెల 22న కేసు నమోదు చేసింది. సర్వీసు నుంచి తొలగించిన ఐడీబీఐ గుంటూరు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ హరీష్ చెన్నపగారి, బ్యాంకు ప్యానల్ అడ్వొకేట్ పి.ప్రభాకరరావు, బ్యాంకు ప్యానల్ వాల్యూవర్ ఎం.నాగరాజుతోపాటు బ్యాంకుకు మధ్యవర్తులుగా వ్యవహరించిన ప్రైవేటు వ్యక్తులు గండూరి మల్లికార్జునరావు, ఎం.శ్రీనివాసరావు, ఏలూరి ప్రసాదరావు, గరిగంటి రాజేష్, కోటేశ్వరరావు, నాగఫణిబాబు వెనిగళ్ల, రావూరి హరిబాబులతోపాటు మరికొందరిపై సీబీఐ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

ఏప్రిల్ 8న జేఈఈ మెయిన్స్

15, 16 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు

- ఉదయం 7 నుంచే పరీక్ష హాల్లోకి అనుమతి
- సమయం దాటితే అనుమతి నిరాకరణ
- టైంటేబుల్ జారీ చేసిన సీబీఎస్ఈ

సాక్షి, హైదరాబాద్: జాతీయ స్థాయి సాంకేతిక విద్యా సంస్థల్లో 2018–19 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న జేఈఈ మెయిన్ రాత పరీక్షలు ఏప్రిల్ 8న జరగనున్నాయి. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) అన్ని ఏర్పాట్లు చేసింది. అలాగే ఏప్రిల్ 15, 16 తేదీల్లో జేఈఈ మెయిన్ ఆన్‌లైన్ పరీక్షలను రోజూ రెండు దఫాలుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పరీక్షలకు సంబంధించిన పూర్తిస్థాయి టైంటేబుల్‌ను జారీ చేసింది. ఉదయం 9:30 గంటలకు జరిగే పరీక్షకు విద్యార్థులను ఉదయం 7 గంటల నుంచే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని పేర్కొంది. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు విద్యార్థులను మధాహ్నం 12:45 గంటల నుంచే అనుమతిస్తామని వెల్లడించింది. నిర్ణీత పరీక్ష ప్రారంభ సమయం తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేసింది. 8న ఉదయం బీఈ/బీటెక్ కోసం పేపర్–1 పరీక్ష ఉంటుందని, బీఆర్క్/బీప్లానింగ్‌లో ప్రవేశాలకు మధ్యాహ్నం పేపర్–2 పరీక్ష ఉంటుందని వెల్లడించింది. అలాగే 15, 16 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు పరీక్షలు ఉంటాయని, ఉదయం ఆఫ్‌లైన్ పరీక్ష టైంటేబులే వర్తిస్తుందని వివరించింది.

అయితే 15వ తేదీ మధ్యాహ్నం రెండో విడత పేపర్–1 ఆన్‌లైన్ పరీక్ష మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభం అవుతుందని, విద్యార్థులను 12:45 గంటల నుంచే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని, 2:30 తర్వాత అనుమతించేది లేదని స్పష్టం చేసింది. రాత పరీక్షలను హైదరాబాద్, ఖమ్మం, వరంగల్‌లో, ఆన్‌లైన్ పరీక్షలను హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్‌లో నిర్వహిస్తామని వివరించింది.

రాత పరీక్ష టైంటేబుల్..

పరీక్ష వివరాలు	పేపర్–1 (బీఈ/బీటెక్)	పేపర్–2 (బీఆర్క్/బీప్లానింగ్)
పరీక్ష తేదీ	8–4–2018	8–4–2018
పరీక్ష హాల్లోకి అనుమతి	ఉదయం 7 గంటల నుంచి	మధ్యాహ్నం 12:45 నుంచి
పరీక్ష బుక్‌లెట్ పంపిణీ	ఉదయం 9:20కు	మధ్యాహ్నం 1:50కు
పరీక్ష హాల్లోకి అనుమతి	ఉదయం 9:30 వరకే	మధ్యాహ్నం 2 వరకే
పరీక్ష ప్రారంభం	ఉదయం 9:30 గంటలకు	మధ్యాహ్నం 2.00 గంటలకు
పరీక్ష ముగింపు	మధ్యాహ్నం 12:30కు	సాయంత్రం 5.00కు

సిలబస్‌లో మార్పు లేదు..

జేఈఈ మెయిన్ పరీక్షల సిలబస్, ప్రశ్నపత్రాల విధానంలో ఎలాంటి మార్పు లేదని సీబీఎస్ఈ స్పష్టం చేసింది. ఇటీవల కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ 11, 12 తరగతుల సిలబస్‌ను తగ్గిస్తామని ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థుల్లో గందరగోళం నెలకొంది. జేఈఈ సిలబస్, ప్రశ్నపత్రాల విధానం మార్పుపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ప్రశ్నపత్రాలు, సిలబస్‌లో ఎలాంటి మార్పు ఉండదని సీబీఎస్ఈ వెల్లడించింది. 2014, 2015, 2016, 2017 సంవత్సరాల్లో ఇచ్చినట్లే ఈసారీ ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు జేఈఈ మెయిన్ వెబ్‌సైట్‌లో నోటీసు అందుబాటులో ఉంచింది.





సాక్షి
శనివారం, మార్చి, 24

ఆచి తూచి అడుగేయాలి

దళిత వర్గాలను కులం పేరుతో కించపరిచినా, ఆ వర్గాల పట్ల వివక్ష చూపినా చర్యలు తీసుకోవడానికి ఆస్కారమిస్తున్న ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం వేధింపులకు ఆయుధంగా మారుతున్న ఉదంతాలు అనేకం ఉంటున్నాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించి, వాటిని నివారించేందుకు కీలక ఆదేశాలిచ్చింది. తాజా ఉత్తర్వుల ప్రకారం ఇకపై ఈ చట్టం కింద ఫిర్యాదులొస్తే తక్షణ అరెస్టుకు అవకాశం ఉండదు. ప్రభుత్వోద్యోగులపై ఫిర్యాదులొచ్చినప్పుడు వారి నియామక అధికారి నుంచి లిఖితపూర్వక అనుమతి పొందాలి. ప్రైవేటు ఉద్యోగుల విషయంలో అయితే సీనియర్ పోలీసు సూపరింటెండెంట్(ఎస్ఎస్‌పీ) అనుమతి తీసుకోవాలి. అంతే కాదు... ఎఫ్ఐఆర్ నమోదు చేసేముందు సంబంధిత కేసు ఈ చట్టం పరిధిలోకి వస్తుందా రాదా అని ప్రాథమిక విచారణ జరపాలి. అది సహేతుకమైనదని నిర్ధారించుకోవాలి. కేసుకు సంబంధించి ప్రాథమిక సాక్ష్యాధారాలు లేవనుకుంటే నిందితుడికి ముందస్తు బెయిల్ ఇవ్వొచ్చునని కూడా సుప్రీంకోర్టు సూచించింది. దాదాపు మూడు దశాబ్దాలనాడు వచ్చిన ఈ చట్టం అమలు విషయంలో మొదటినుంచీ రెండు రకాల అభిప్రాయాలుంటున్నాయి. అది సమర్థవంతంగా అమలు కావడం లేదని, కేసు నమోదులో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటున్నదని దళిత సంఘాలు ఆరోపిస్తుండగా...తమపై అన్యాయంగా కేసు పెట్టారని వాపోయేవారూ ఉంటున్నారు. కేవలం ఈ చట్టం విషయంలోనే కాదు... దాదాపు అన్ని చట్టాల అమలు విషయంలోనూ ఇలాంటి పరస్పర విరుద్ధమైన వాదనలు వినబడటం రివాజే.

మన దేశంలో శతాబ్దాలుగా అవిచ్ఛిన్నంగా సాగుతున్న కులవ్యవస్థ అసమానతలకూ, అఘాయిత్యాలకూ, అవమానాలకూ, వివక్షకూ తావిస్తోంది. దీన్ని సరిదిద్దేందుకు కొందరూ, నామమాత్రంగా చేయాలని మరికొందరూ ప్రయత్నిస్తున్నా కులతత్వం పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. 1905లో బాబా సాహెబ్ అంబేడ్కర్ ఎదుర్కొన్నలాంటి స్థితిగతులే కాస్త హెచ్చుతగ్గులతో ఇప్పటికీ రాజ్యమేలుతున్నాయి. అప్పటికీ, ఇప్పటికీ తేడా ఏమంటే... ఆయన నేతృత్వంలో రూపొందిన రాజ్యాంగంవల్ల, అది కల్పించిన హక్కుల వల్ల ఆ వర్గాల్లో విద్యాధికులు పెరిగారు. చైతన్యం హెచ్చింది. ప్రశ్నించే తత్వం విస్తరిస్తోంది. అంతమాత్రాన సమాజంలో వివక్ష అంతరించిందా? అవమానాలూ, అఘాయిత్యాలూ సమసిపోయాయా? దళితులకూ, ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు, రిజర్వేషన్ల సదుపాయం లభించి వచ్చే ఏడాదికి 70 ఏళ్లవుతుంది. ఇంతకాలమైనా దళిత వర్గాల్లోని అట్టడుగు కులాలకు అవి ఇంకా చేరనేలేదు. మరోపక్క 1958నాటి కీలవెన్మణి(తమిళనాడు) ఉదంతం మొదలుకొని నిన్నమొన్నటి ఉనా(గుజరాత్) ఘటన వరకూ దళితులపై ఆధిపత్య కులాల అఘాయిత్యాలు సాగుతూనే ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 1996లో దళిత యువకులకు శిరోముండనం చేసిన ఉదంతం జరిగి 22 ఏళ్లవుతున్నా ఈనాటికీ ఆ కేసు నత్తనడకన నడుస్తోంది. పైగా బాధితులు దళితులు కాదు.. బీసీలన్న వాదనలు బయల్దేరుతున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో యువ మేధావి రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్న ఉదంతంలో ఆరోపణలొచ్చిన ఎవరిపైనా ఇంకా దర్యాప్తు పూర్తికాలేదు. కేసులు నమోదు కాలేదు. ఆయన తల్లి దళిత మహిళ అయినా రోహిత్ వేముల బీసీ కులంకిందికొస్తారని తర్కిస్తున్నారు. విశాఖ ఏజెన్సీలో వాకపల్లి ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసులు అత్యాచారాలకు పాల్పడ్డారన్న ఉదంతం విచారణలోనూ ఏళ్ల తరబడి అనిశ్చితే అలుముకొంది. సుప్రీంకోర్టు జోక్యం తర్వాత ఈమధ్యే దానికి కదలిక వచ్చింది.

ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం1989లో వచ్చింది. అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ చట్టాన్ని దుర్వినియోగం చేసిన ఉదంతాలు లేనేలేవని ఎవరూ అనరు. ఏ చట్టాన్నయినా దుర్వినియోగం చేసేవారు ఎప్పుడూ ఉంటారు. ఇప్పుడు సుప్రీంకోర్టు ముందుకొచ్చిన నిర్దిష్టమైన కేసు కూడా ఆ కోవలోదే కావొచ్చు. కానీ ఒక చట్టం దుర్వినియోగం అవుతున్నదా లేదా అనేది ఆ చట్టంకింద పడే శిక్షల శాతాన్నిబట్టి నిర్ణయించడం సబబుకాదు. కేసు వీగిపోవడానికి పోలీసు దర్యాప్తు సక్రమంగా లేకపోవడం మొదలుకొని సాక్షులు గట్టిగా నిలబడకపోవడం వరకూ సవాలక్ష కారణాలుంటాయి. ఆధిపత్యకులాల అజమాయిషీ బాగా నడిచేచోట తమకు జరిగిన అన్యాయంపై కేసులు పెట్టేందుకే దళితులు జంకుతారు. వారు ధైర్యం చేసి కేసులు పెట్టినా ఆ కేసుల్ని రిజిస్టర్ చేయడంలో పోలీసులు తాత్సారం చేస్తారు. భయపెట్టి, డబ్బు ఆశచూపి లోబర్చుకునే ప్రయత్నాలూ సాగుతాయి. 'కేసు నిజమైనదే అయినా తగిన సాక్ష్యాలు లేవ'ని, 'తప్పుడు కేసు'ని, 'పొరబడి పెట్టిన కేసు'ని పేరుపెట్టి బుట్టదాఖలా చేయడం చాలా ఉదంతాల్లో కనబడుతుంది. నిజానికి ఈ చట్టంకింద పోలీసులు పెట్టే కేసుల్లో 50 శాతం న్యాయస్థానాల వరకూ పోవడంలేదని ఆమధ్య ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ అధ్యయనంలో తేలింది. 2015లో ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం ఆచరణలో బాధితులకు సక్రమంగా వినియోగపడటం లేదని భావించి దానికి సవరణలు తీసుకొచ్చింది. అయినప్పటికీ నిరుడు కేంద్ర హోంశాఖ వార్షిక నివేదికను బట్టి చూస్తే చట్టం అమల్లో ఉన్నా దళితులు, ఆదివాసీలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చింది.

చట్టం కారణంగా అమాయక పౌరులకు వేధింపులుండరాదని, కులవిద్వేషాలు ఏర్పడకూడదని సుప్రీంకోర్టు వెలిబుచ్చిన ఆత్రుత అర్థం చేసుకోదగిందే. ఆ చట్టం కింద అందిన ఫిర్యాదులపై చిత్తశుద్ధితో సత్వర దర్యాప్తు చేపట్టేలా చర్యలు తీసుకున్నప్పుడే అది సాధ్యమవుతుంది. సుప్రీంకోర్టు ప్రస్తుతం ఇచ్చిన ఆదేశాలతో నిమిత్తం లేకుండానే చాలా సందర్భాల్లో కేసుల నమోదులో, నిందితుల అరెస్టులో అంతులేని జాప్యం చోటుచేసుకుంటున్నదని గణాంకాలు చెబుతున్నాయి. ఇకపై అది మరింత పెరిగే ప్రమాదం లేదా? అన్ని కోణాల్లోనూ తాజా తీర్పును పరిశీలించి అణగారిన వర్గాల హక్కులకు భంగం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం అవసరం.



బాధితుల వేదన నుంచి సమస్యను పరిశీలించడమే వారికి న్యాయం కలిగించడంలో సరైన పద్ధతి.

– జోసెఫ్ ఎడిసన్
ఇంగ్లిష్ కవి, రచయిత

గ్రహం అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్ర మాసం, తిథి శు.సప్తమి ఉ.9.57 వరకు, తదుపరి అష్టమి
నక్షత్రం మృగశిర ప.3.36 వరకు, తదుపరి ఆరుద్ర, వర్జ్యం రా.11.25 నుంచి 12.55 వరకు, దుర్ముహూర్తం ఉ.6.04 నుంచి 7.40 వరకు
అమృతఘడియలు ఉ.7.20 నుంచి 8.43 వరకు.

సూర్యోదయం	: 6.05	10.30 వరకు	
సూర్యాస్తమయం	: 6.07	యమగండం:	
రాహుకాలం:		ప.1.30 నుంచి	
ఉ.9.00 నుంచి		3.00 వరకు	

నమాజ్ వేళలు

ఫజర్	5.05	మగ్రీబ్	6.28
జొహర్	12.22	ఇషా	7.40
అసర్	4.45		

పశ్చాత్తాపంలోని పరమార్థం



శేఖర్ గుప్తా

2014 తరువాత రాజకీయాలు మైనారిటీ ఓటు పరిమితులను బహిర్గతం చేశాయి. అలాగే దీనినే సెక్యులర్ ఓటుకు పర్యాయపదంగా పరిగణించే తెలివిమాలిన తనం కూడా మొదలైంది. ముస్లిం ఓట్లే తమకు విజయాన్ని చేకూర్చి పెట్టలేవన్న వాస్తవం నిన్నటి కాంగ్రెస్ నేతలకు తెలుసు. అందుకే వారు విస్తృత స్థాయిలో ప్రధానమైన కులాలతో, సామాజిక సమూహాలతో సంబంధాలు నెరపేవారు. ఇప్పుడు ఈ సంకీర్ణాలు బద్దలయ్యాయి. మధ్య, పశ్చిమ భారత రాష్ట్రాలలో ఉన్న అగ్రకులాలను బీజేపీ తన పరం చేసుకుంది.

జాతిహితం



ఈ మధ్య జరిగిన 'ఇండియా టుడే' పత్రిక సమావేశంలో సోనియా గాంధీ ఒక మాట అన్నారు. ముస్లిం పార్టీగా ముద్ర పడడం వల్ల కాంగ్రెస్ మూల్యం చెల్లించవలసి వచ్చిందని ఆమె అన్నారు. దీనితో భారతీయ ముస్లింలు, వారి సంస్కృతి, రాజకీయాలు, వీటి పట్ల సాధారణ ప్రజల స్పందన ఎలా ఉన్నది అనే అంశాల గురించి చర్చకు తెర లేచింది. మేధావులు ఈ అంశాన్ని ఇంకొంచెం ముందుకు తీసుకువెళ్లారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో హర్ష్ మందిర్, రామచంద్ర గుహ వంటి వారి స్పందనలు వెలుగు చూడడం ఇందులో భాగమే. మనం ఈ వ్యాఖ్య వెనుక రాజకీయ అర్థాన్ని శోధించవలసి ఉంది.

నిజానికి ఈ వాదనను సంస్కృతి, జీవనశైలి, మత చిహ్నాలు– ఒక్క మాటలో చెప్పాలంటే 'ముస్లింతనం' అనే అంశానికి కనుక పరిమితం చేస్తే అది అసంపూర్ణంగా ఉంటుంది. ముస్లింలు కావచ్చు, లేదా ఇతర మత విశ్వాసాలు కలిగిన వారు ఎవరైనా కావచ్చు, వారు కోరుకున్న మేరకు చిహ్నాలను ఎంచుకోవచ్చు. అయితే ఈ చిహ్నాలే వారికి రాజకీయ సాధికారతను కల్పిస్తాయా? ఇదొక ప్రశ్న. తన పార్టీ చర్యలు, ముస్లింల బుజ్జగింపు గురించి అధిక సంఖ్యాకులైన హిందువులలో భయాలు పెంచడానికీ, హిందువులకు సాధికారత లేకుండా చేయడం గురించీ బీజేపీ ప్రచారం తోడ్పడడం, ఉగ్రవాదం ఇలాంటివన్నీ సోనియా గాంధీ పశ్చాత్తాపంలో కనిపిస్తాయి. తప్పో ఒప్పో – 2014 నాటికి ఆ దృశ్యం ఒక వాస్తవమే.

తాము తీసుకున్న గోతిలో తామే...

విస్తృతంగా ఉన్న మెజారిటీ హిందువులు మైనారిటీల పట్ల ఆందోళన పడడమనే అసంబద్ధ వైఖరి 1989 మండల్–మందిర్ దశ నుంచి భారతదేశంలో కనిపిస్తుంది. ఇదంతా బీజేపీ, ఆరెస్సెస్ రాజేసినదేనని మరోసారి నిరసన ప్రకటించవచ్చు. మరొకవైపున మీకూ నిరసన సెగ తగులుతుంది. ఇదంతా రాజకీయం. ఒకవైపున మైనారిటీల అభద్రతా భావాన్ని వాడుకుంటూ ఉంటే, మరొకవైపు అదే నిజమని భావించేటట్టు మెజారిటీని నమ్మిస్తారు. 1985లో షాబానో తప్పిదం బద్దలయ్యేవరకు కాంగ్రెస్ ఒక వైపున నిలబడి ఈ క్రీడను చాలా తెలివిగా సాగించింది. అంతదాకా కాంగ్రెస్‌కు వెన్ను దన్నుగా ఉన్న విశాల హిందూ మెజారిటీ ఓటర్ల దగ్గరకు వెళ్లడానికి ఇదే పరిణామం బీజేపీ/ఆరెస్సెస్‌లకు మార్గం చూపించింది. దీని ఫలితం ఏమిటంటే, అప్పటి నుంచి మళ్లీ కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీని సాధించలేకపోయింది. ఇంకా ముఖ్యమైన అంశం ఏమిటంటే, ముస్లిం ఓట్లు చెప్పుకోదగిన సంఖ్యలో (పదిశాతానికి మించి) ఉన్న రాష్ట్రాలలో అయినా మళ్లీ అధికారంలోకి రావడానికి, పూర్వ వైభవం సాధించడానికి కూడా కాంగ్రెస్ పార్టీ తంటాలు పడుతూనే ఉంది. తాను మాట్లాడుతున్న విషయం ఏమిటో సోనియాగాంధీకి తెలుసు. క్రూరమైన మైనారిటీ వాదాన్ని పట్టుకున్నందువల్ల ఆమె పార్టీ దారుణమైన మూల్యం చెల్లించింది. అయితే ఇందులో చేదు నిజం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వాదం వల్ల ముస్లింలకు ఒనగూడిన ప్రయోజనం ఏమీ కనిపించదు. దీనిని వారు కపటత్వం అద్దాల నుంచి చూశారు.

కలకాలం మోసగించలేరు కదా!

ఈ పరిణామాన్ని ఒక ముస్లింగా గమనించండి! ఒక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌ను జరిపిస్తుంది. ఈ ఎన్‌కౌంటర్‌ను నిర్వహించిన అధికారికి మరణానంతర పురస్కారంగా అశోక చక్ర కూడా ఇప్పిస్తుంది. ఆ తరువాత పెద్ద గొంతు ఉన్న ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ ఎన్‌కౌంటర్ నకిలీదని ఆక్రోశిస్తాడు. అంతేకాదు, ఈ పరిణామం సోనియాను కంటతడి పెట్టించిందని చెబుతారు. యూపీఏ–1 ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అది పోటా (ప్రివెన్షన్ ఆఫ్ టెర్రరిజం యాక్ట్)ను రద్దు చేస్తుంది. ఎందుకంటే ఆ చట్టం ముస్లింలను బలి పశువులను చేస్తున్నదని చెబుతారు. తరువాత ఆ చట్టానికే కొన్ని మార్పులు చేస్తారు. అది పాత చట్టం రద్దును మాయం చేస్తుంది. ఆ ప్రభుత్వమే సచార్ కమిటీని నియమిస్తుంది. కానీ ఆ కమిటీ చేసిన సిఫారసులను అమలు చేయడంలో విఫలమవుతుంది. వీటన్నిటినీ తలదన్నేది మన్మోహన్ సింగ్ ప్రకటన. అదేమిటంటే, జాతీయ వనరుల మీద తొలి హక్కు మైనారిటీలదేనని ఆయన అంటారు. ఇది పైకి ఆదర్శవంతంగా కనిపించవచ్చు. కానీ రాజకీయంగా తప్పిదం. ఉద్యమకారుల మాదిరిగా మాట్లాడడం లేదా, వ్యవహరించడం రాజకీయవేత్తలకు సాధ్యం కాదు. ఇలాంటి ప్రకటన కూడా యథాప్రకారం అమలుకు నోచుకోదు. కాబట్టి ఇదంతా బూటకమని ముస్లింలు భావించక తప్పదు.

తప్పుడు రాజకీయాల ఫలితం

అలాగే హిందువుగా కూడా ఈ పరిణామాన్ని గమనించండి! ఇదంతా ఎంత ప్రమాదకర మైనారిటీ బుజ్జగింపు ముఠా? ఉగ్రవాదులను వాళ్లే హత మారుస్తారు. వారు బలైపోతున్నారని అదే నోటితో మళ్లీ అంటారు. ఇదంతా ఓట్ల కోసమే. ఈ భాగోతం ఇంక చాలు అనిపిస్తుంది. దీనితో కాంగ్రెస్ రెంటికీ చెడిన రేవడి అయింది. ముస్లింలందరూ బలంగా ఉన్న స్థానిక నాయకుల వెనుక చేరిపోయారు. సోనియా గాంధీ చెప్పినట్టు కాంగ్రెస్‌ను హిందువులు ముస్లిం పార్టీగా పరిగణించారు. కాంగ్రెస్ దారుణ వైఫల్యానికి తోడు ఈ తప్పుడు రాజకీయంతో వచ్చిన మరొక వాదన కూడా ఉంది. ముస్లింలను రాజకీయ హక్కుకు దూరంగా నెట్టివేయడమన్న వాదన అది. భారత రాజకీయ చరిత్రలో ఇలాంటి సందర్భం ఏదీ ఇంతకు ముందు లేదు: లోక్‌సభలో మెజారిటీ పార్టీ తరఫున ఒక్క సభ్యుడు కూడా లేరు. కేంద్రంలో ఎలాంటి కీలక మంత్రిత్వ శాఖలోను (కేంద్ర మంత్రిమండలిలో ఉన్న ఏకైక ముస్లిం–మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ఒక్కరే) వారు లేరు. ఏ కీలక మంత్రిత్వ శాఖలోను కార్యదర్శి స్థాయి అధికారిగా కూడా వారు కనిపించరు. రక్షణ, నిఘా వ్యవస్థలలోని ఏ రకమైన ఉన్నత స్థానంలోను వారికి స్థానం లేదు. అలాగే జమ్మూకశ్మీర్‌లోని మాయా సంకీర్ణ ప్రభుత్వానికి తప్ప, దేశంలో ఎక్కడా ముస్లిం ముఖ్యమంత్రి లేరు. ఉత్తర ప్రదేశ్ జనాభాలో 20 శాతం ముస్లింలు ఉన్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో ఒక్క ముస్లిం అభ్యర్థిని కూడా బరిలోకి దించకుండా బీజేపీ 80 శాతం సీట్లను సొంతం చేసుకుంది.

నిన్నటి తరం కాంగ్రెస్ నేతల దృష్టిలో...

ఇదంతా ముస్లింలకు ఆమోదయోగ్యం కాదు. ముస్లింలలో నెలకొన్న భయం ముస్లిం నాయకులు అసదుద్దీన్ ఒవైసీ, బద్రుద్దీన్ అజ్మల్ వంటివారి విన్నపాలలో బయటపడుతూ ఉంటుంది. అయితే భారత్–పాక్ విభజన నుంచి కనిపిస్తున్న ధోరణికి ప్రస్తుత వాతావరణం చాలా భిన్నమైనది. ఇంతకు ముందు రాసిన జాతిహితం శీర్షికలో (2015, నవంబర్, 13) దానిని పేర్కొన్నాను. జిన్నా భారతదేశాన్ని వీడి వెళ్లిపోయిన తరువాత, భారత ముస్లింలు ఎవరూ కూడా తమ నాయకునిగా పొరుగు ముస్లింను నమ్మడం లేదు. అంతకంటే ఒక హిందువును విశ్వసిస్తున్నారు. 2014 తరువాత రాజకీయాలు మైనారిటీ ఓటు పరిమితులను బహిర్గతం చేశాయి. అలాగే దీనినే సెక్యులర్ ఓటుకు పర్యాయపదంగా పరిగణించే తెలివిమాలినతనం కూడా మొదలైంది. కేవలం ముస్లిం ఓట్లే తమకు విజయాన్ని చేకూర్చి పెట్టలేవన్న వాస్తవం నిన్నటి తరం కాంగ్రెస్ నేతలకు బాగా తెలుసు. అందుకే వారు విస్తృత స్థాయిలో ప్రధానమైన కులాలతో, సామాజిక సమూహాలతో సంబంధాలు నెరపేవారు. ఇప్పుడు ఈ సంకీర్ణాలు బద్దలయ్యాయి. మధ్య భారతదేశంలోను, పశ్చిమ రాష్ట్రాలలో ఉన్న అగ్రకులాలను బీజేపీ తన పరం చేసుకుంది. బీజేపీని కూడా నిలువరించడానికి చాలినన్ని కులపు ఓట్లు ఉన్న ఓబీసీ నేతల వెనుక ముస్లింలు చేరిపోయారు. ముస్లింలు గంపగుత్తగా ఓట్లు వేస్తారని, అందుకే వారు ప్రభుత్వం ద్వారా దేశాన్ని ఏలుతున్నారని గతంలో బీజేపీ తీవ్రంగా ఆరోపించేది. అయితే అదే పార్టీకి చెందిన మోదీ–షా ద్వయం దీనిని తారుమారు చేసింది. అంటే చాలినంత మంది హిందువులను వెనుక ఉంచుకోగలిగితే ముస్లింలను పట్టించుకోనక్కరలేదు. సెక్యులరిజం, మైనారిటీ ఓటు తమ రాజకీయాలను మళ్లీ దారిలో పెడతాయని చెప్పుకునే వారు ఉన్నంతవరకు ఇది మారదు. మెజారిటీల దన్ను సాధించేవరకు వారికి ఎలాంటి అవకాశం ఉండదు.

అందరి అండతోనే గెలుపు సాధ్యం

కాబట్టి ఇప్పటి చర్చ బురఖా, హిజాబ్, ముస్లింల టోపీ, గెడ్డాలు, తలాక్ లేదా హజ్ రాయితీ గురించి కూడా కాదు. దీనివల్ల పెద్ద ప్రయోజనం కూడా లేదు. ఇది ముస్లింలలోని పీడన భావాన్ని పెంచవచ్చు. ఇంకా సెక్యులర్ పార్టీలలోని గందరగోళాన్ని, తమను చూసి తాము జాలి పడే పరిస్థితిని పెంచవచ్చు. ఇలాంటి వారంతా తమ రాజకీయ విధానం నుంచి వారికి వారే బయటపడకపోతే అదే గతి తప్పదు కూడా. వారు బతికి బట్టకట్టడం కష్టం. ఉదారవాద భావాలున్న కొన్ని ప్రాంగణాలు, గోష్ఠుల బృందాలు, అభిప్రాయ తయారీ కేంద్రాలు దీనిని నిరోధించవచ్చు కానీ, జాతీయ రాజకీయాల విషయం వరకు మోదీ, షా ద్వయం సెక్యులరిజాన్ని పునర్ నిర్వచించిందన్న మాట నిజం. ఏదైనా ఒక పార్టీ, అంటే కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండాలంటే అది యూపీఏ హయాంలో వామపక్షాలు తీసుకువెళ్లిన కేంద్రబిందువు దగ్గరకు కాదు, అసలైన సెక్యులర్ కేంద్రబిందువు దగ్గరకు చేరడం అవసరం. ఇష్టం ఉన్నా లేకున్నా రాహుల్‌గాంధీ ఆలయాల సందర్శన ఇచ్చే సందేశం ఇదే. కాంగ్రెస్‌ను ప్రజలు ముస్లిం పార్టీగా చూశారంటూ సోనియా వ్యక్తం చేసిన భావంలోని సందేశం కూడా అదే.

వ్యాసకర్త దప్రింట్ చైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

'హోదా' నినాదం కాదు.. జన ఘోష

ఆంధ్రప్రదేశ్ ప్రజలు నేడు ప్రత్యేక హోదాను అతిపెద్ద సమస్యగా ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మీరు ఉపరాష్ట్రపతి హోదాలో ప్రత్యేక హోదా సాధన విషయంలో యావన్మంది తెలుగు ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను.

సందర్భం



ఇమామ్

గౌరవనీయులైన వెంకయ్యనాయుడు గారికి అనంతపురం నుంచి కదలిక సంపాదకుడు ఇమామ్ నమస్కరించి రాసిన లేఖ. మీరు, నేను కలిసి అత్యవసర పరిస్థితుల్లో సహచర రాజకీయ డిటెన్యూలుగా గడిపిన సహచర్యంతో చొరవ తీసుకుని ఈ లేఖ మీకు రాస్తున్నా. కొన్ని కార్యక్రమాల్లో కలుసుకున్నప్పుడు మీరు గౌరవప్రదమైన అనుబంధాన్నే నా పట్ల చూపించారు. అందుకోసం చొరవ తీసుకుని ఈ ఉత్తరం రాస్తున్నా.

నేడు ఏపీ చాలా శోచనీయమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. పార్లమెంటరీ ప్రజాస్వామిక విలువలను గతంలో రాష్ట్ర విభజన సందర్భంగా తుంగలో తొక్కారు. పార్లమెంట్‌లో లైట్లు ఆఫ్‌చేసి తలుపులు బిగించి రాష్ట్రాన్ని విభజించారు. ఆ పరిస్థితుల్లో సైతం విభజన హామీలు, ప్రత్యేక హోదా వాగ్దానాలు పార్లమెంట్‌లో చేశారు. అంతేకాకుండా ఎన్నికల్లో మీరూ, మోదీ, పవన్, చంద్రబాబు కలిసి తిరుపతి వేంకటేశ్వరస్వామి పాదాల చెంత నిలబడి ఏపీకి ప్రత్యేక హోదాను 15 ఏళ్లు ఇవ్వగలమని ఎన్నికల వాగ్దానాన్ని చేశారు. నేడు జరుగుతున్నది ఏమిటి? విభజన హామీలు అమలు కాలేదు. పైగా ప్రత్యేక హోదాను అటకెక్కించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

నేడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా నినాదం ఒక సెంటిమెంట్‌గా, ప్రాణవాయువుగా, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు వరప్రసాదినిగా భావించి ప్రజలు ఉద్యమిస్తున్నారు. మీరు రాష్ట్రానికి పెద్ద దిక్కుగా, ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే చొరవ చూపించి చంద్రబాబు, ప్రత్యేకించి తెలుగుదేశం ప్రభుత్వానికి ఆపదల్లో ఆదుకుంటూనే ఉన్నారు. పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీకి చెందిన ఆరుగురు పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక హోదా గురించి అవిశ్వాస తీర్మానం పెట్టడానికి ఏడు రోజులుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చించడానికి అవసరమైన సభ్యుల సంఖ్యను లెక్కించడానికి అవసరమైన పరిస్థితులు లోక్‌సభలో ఏర్పడకుండా టీఆర్ఎస్, అన్నాడీఎంకే, టీడీపీ ఎంపీలు గందరగోళం సృష్టించి సభను సజావుగా జరగకుండా ఆటంకం కల్పిస్తున్నారు.

ఈ పరిస్థితుల నుండి సభను సజావుగా జరిపి తగిన చర్యలు తీసుకుని వైఎస్సార్‌సీపీ యొక్క అవిశ్వాస తీర్మానం అమలు జరిగేటట్లు పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత స్పీకర్‌ది. ఈ సందర్భంగా ఏపీ ఎంపీలు లోక్‌సభలో పార్లమెంట్ వెలుపల తమ సమరశీలమైన వాణిని వినిపిస్తూనే ఉన్నారు. అలుపెరగకుండా ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం నినాదాలు ఇస్తూ తమ వాణిని దేశంలో అన్ని రాజకీయ పార్టీలకు వినిపించేటట్లు జరుపుతున్న కృషి



ఎంతో అభినందించదగ్గది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా కోసం వారు జరుపుతున్న పోరాటం మాత్రమే కాకుండా వారు అన్ని రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీని కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు చేసిన ప్రయత్నాలు అభినందించదగ్గవి. ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష పార్టీలు మద్దతు వైఎస్సార్‌సీపీకి ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. కానీ, సాంకేతిక కారణాలు చూసి అవిశ్వాస తీర్మాణం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం స్పీకర్‌ను అడ్డుపెట్టుకుని లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగకుండా దాటవేస్తోంది. ఇది తెలుగు ప్రజలకు కలవరపరిచే సంఘటన. సమైక్య రాష్ట్రం ప్రత్యేక తెలంగాణపై చర్చ జరిపినప్పుడు కూడా ఇలాంటి పద్ధతులతోనే రాష్ట్రాన్ని ఏకపక్షంగా చీల్చేశారు.

మీరు ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి రాష్ట్రంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం కూడా కలసి మిమ్మల్ని బలపరిచారు. మీరు టీడీపీ ప్రభుత్వానికి ప్రత్యేకించి చంద్రబాబుకి మీ వంతు కర్తవ్యంగా ఉపరాష్ట్రపతిగా ఉన్నప్పటికీ తగువిధంగా సహాయసహకారాలు అందిస్తున్నారు. నేడు మీకున్న పరపతిని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకించి మోదీతో చర్చలు జరిపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావడానికి కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. నేడు రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగాలన్నా, సేద్యపునీటి పథకాలు పూర్తి కావాలన్నా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలన్నా ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా శ్రీరామరక్షగా ఉంటుంది. అభివృద్ధికి ప్రత్యేక హోదా ఒక రాజ్యాంగబద్ధతతో కూడిన హక్కుగా ఉంటుంది. ప్రత్యేక ప్యాకేజీలు, నిధులు అధికారంలోని రాజకీయ వ్యవస్థల చేతిలో అవినీతి అక్రమాల ద్వారా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. విభజన హామీలు అమలుకాని పరిస్థితి కూడా ఏపీ ప్రజలు ఒక పెద్ద సమస్యగా ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో మీరు తెలుగు ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను.

(ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు గారికి బహిరంగ లేఖ)
వ్యాసకర్త కదలిక సంపాదకులు । మొబైల్ : 99899 04389

వారు వేరు–వీరు వేరు

ఇంత నిరాశ నిస్పృహల్లోనూ అనిపిస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటు భూచక్రంలా పని చేస్తుందనీ, భూమిని క్షాళన చేస్తుందనీ. తప్పక చేస్తుంది.



శ్రీరమణ

ఇప్పుడు చంద్రబాబు స్టెప్ ఏమిటి? కేసీఆర్‌కి జాతీయ నాయకత్వంమీద మోజు పుట్టిందా? ఈసారి నరేంద్ర మోదీ గెలిచేనా? – ఇవన్నీ ఒక అంతస్తులో వినిపించే మాటలు. ఇంకో అంతస్తులో ఈ గొడవలు వినరావు. అక్కడి వారికి పట్టనూ పట్టదు.

మనది అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల చేత ప్రజల వలన ప్రజల కొరకు ఏర్పడిన రాజ్యం. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మనమంతా గమనిస్తూనే ఉన్నాం. బాగా పెద్ద తరం వాళ్లు, మాకేం తేడా పడలేదు. తెల్లదొరలైనా నల్ల దొరలైనా అనే వాళ్లు. ''ఎప్పుడైనా మన కష్టం మనకి కూడు పెడుతుంది గాని ప్రభుత్వాలు పెట్టవు'' అనే మాట సామెతలా ప్రచారంలో ఉంది.

మనం సూక్ష్మంగా పరిశీలిస్తే, ప్రభుత్వాలు జనంతో వ్యాపారం చేసుకుంటున్నాయ్. ''రోడ్డు వేసుకోండి– టోల్ వసూలు చేసుకోండి'' అన్నారు. ఇందులో దమ్మిడీ సేవ లేదు. ''24 గంటలూ కరెంటు వాడుకోండి'' అంటున్నారు. నేడు గృహస్తులు దివాలా తీస్తోంది కరెంటు బిల్లులతోనే. ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన సేవలేవీ అందడం లేదు.

విద్య, వైద్యం లక్షల కోట్ల వ్యాపార దినుసు అయింది. అవన్నీ ప్రైవేట్. ఇక్కడ ప్రభుత్వం లేదు. మన గ్రామీణ వ్యవస్థలో ఎక్కడా ప్రభుత్వం కనిపించదు. రోడ్లు, వంతెనలు లాంటి ప్రాథమిక అవసరాలు కూడా ఉండవు. కొన్ని వందల సంవత్సరాలుగా గ్రామాలు అట్లాగే ఉన్నాయి. మనం ఇట్లా ఎక్కడికక్కడ విశ్లేషించుకుంటూ వెళితే, ఈ ప్రభుత్వాలు రాజకీయాలు ఇవన్నీ కేవలం ఒక లేయర్‌కే పరిమితమని అర్థం అవుతుంది.

అక్షర తూణీరం



ఇటీవల కాలంలో ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా వచ్చాక ఫోర్త్ ఎస్టేట్ ధాష్టీకం బాగా పెరిగింది. మన డెమోక్రసీలో అత్యంత ఆవశ్యకమైన ఎస్టేట్‌గా స్థిరపడింది. ఇవేవీ సామాన్య ప్రజకు పట్టవు. పట్టినా అర్థం కావు. ప్రత్యేక హోదా ఏమిటో, స్పెషల్ ప్యాకేజీ ఏమిటో పల్లెల్లో కూలీనాలీ చేసుకునే వారికి తెలియదు. అన్ని పార్టీలు, అందరు నాయకులు ప్రజా సేవకే కంకణాలు కట్టుకున్నారు. అయినా అస్తమానం ఒకరిమీద ఒకరు బురద ఎందుకు చల్లుకుంటారో తెలియదు. ఉవ్వెత్తున ఎగిసిపడ్డ కెరటంలా వచ్చిన మోదీ పాలన కూడా నిరాశాజనకంగానే సాగుతోంది.

నాలుగేళ్లు అయిపోయింది. ఇది ఎన్నికల సంవత్సరం. ఇక సీట్లు కాపాడుకోవడం మీదే శక్తియుక్తుల్ని వినియోగిస్తారు. పార్లమెంటు ఉభయ సభలు ఆరు రోజులు ఏ పనీ చేయకుండా వాయిదాలు పడ్డాయంటే ఎంత బాధేస్తుంది. నిమిషానికి కొన్ని వేల రూపాయలు ఖర్చు అవుతుందని అందరికీ తెలుసు. అందరికీ అంటే పేపర్లు చదివి మాట్లాడుకొనే వాళ్లకి. ఇంత నిరాశ నిస్పృహల్లోనూ అప్పుడప్పుడూ అనిపిస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటు భూచక్రంలా పని చేస్తుందనీ, భూమిని క్షాళన చేస్తుందనీ. తప్పక చేస్తుంది.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)

రేపటికి ముందడుగు

పదేళ్ల కిందట పురుడు పోసుకున్న పత్రిక
సకల జనుల అభిమాన మానస పుత్రిక..
జనవాణిగా ప్రారంభమైన ప్రయాణం
ప్రతి పేజీ ప్రత్యేకంగా ఒక రంగుల తోరణం..
పత్రికా రంగాన సృష్టించెను కలకలం
పాతక దేవుళ్ల ఆదరణ కొనసాగాలి కలకాలం..
విభిన్న ఫీచర్లతో అలరారుతున్న ప్రతీ సంచిక
అన్ని వర్గాలవారికీ అండగా నిలిచే ఏకైక వేదిక..
సత్యమేవ జయతే నినాదంతో దూసుకెళ్లు
పరిగెత్తించు అవినీతి పాలకుల గుండెల్లో రైళ్లు..
అందమైన రేపటికి ముందడుగు 'సాక్షి'
దీనికి మీరూ..నేనూ...జగతంతా సాక్షి..!

– శర్మ సీహెచ్., విజయవాడ

జనం గుండె చప్పుడు సాక్షి

ఇన్ బాక్స్

తెలుగు జర్నలిజం చరిత్రను వర్ణరంజితం చేస్తూ తెలుగు సమాజంలో సమాచార గుత్తాధిపత్యాన్ని బద్దలు చేసిన తొలి పత్రిక సాక్షి. సరిగ్గా దశాబ్దం కింద మధ్యందిన మార్తాండుడిలా రంగం మీదికొచ్చిన సాక్షి, నిజాలను నిలువునా పాతరేస్తున్న పచ్చమీడియా ఏకస్వామ్యాన్ని చెల్లాచెదురు చేసి జనహితం కోరే గొంతుకలకు స్థానమిచ్చింది. ఎవరి ప్రభుత్వం ఉన్నా దిక్కులేనివారికి, దగాపడ్డ వారికి, నిరాదరణ పొందిన వారికి కొండంత అండగా నిలిచింది సాక్షి. సమాచార వ్యవస్థను చెరబట్టి అనుకూల వార్తలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చి మీడియా ఏకపక్షంగా రాజ్యమేలుతున్న క్షణంలో నాణెంలోని రెండో పార్శ్వాన్ని ఆవిష్కరించింది సాక్షి. దివంగత నేత వైఎస్సార్ ఆశయాల పునాదులపై మొదలైన సాక్షి సౌధం 19 నగరాల్లో ప్రింటింగ్, 23 ఎడిషన్లతో ప్రారంభమే గొప్ప ప్రయోగంగా తెలుగు నాట సంచలనం రేపింది. తెలుగు నాట జర్నలిజానికి ఎన్నడూలేని గౌరవం తీసుకురావడమే కాదు జర్నలిస్టుల గౌరవాన్ని, జీతభత్యాల్ని, అవకాశాల్ని ఒక్కపెట్టున పెంచిన ఘనత సాక్షికే దక్కింది. జనం గుండె చప్పుడును పదేళ్లుగా వినిపిస్తూనే ఉంది. ప్రతిపక్షవాణిని తెలుగు సమాజంలో సమర్థంగా నిర్వహిస్తున్న సాక్షి మరింత ఎదగాలని ఆకాంక్ష.

– ప్రత్యూష, బంజారాహిల్స్, హైదరాబాద్

మీడియా పాయింట్‌లో పురుగుల సాంబారు!



అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన అల్పాహారం సాంబార్‌లో కనిపించిన పురుగులు

సాక్షి, అమరావతి: అసెంబ్లీ సమావేశాల వార్తల కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులకు మీడియా పాయింట్‌లో పెట్టే టిఫిన్, భోజనంలో నాణ్యత లోపించింది. అంతేకాదు.. శుక్రవారం ఉదయం పెట్టిన టిఫిన్‌లో ఇచ్చిన సాంబారులో పురుగులొచ్చాయి. పలువురు విలేకరులు టిఫిన్ చేస్తూ.. వాళ్ల ప్లేట్లలోని సాంబారును పరీక్షగా చూడగా కదులుతున్న పురుగులు కనిపించాయి. దీనిపై కలకలం రేగింది. తీవ్ర ఆందోళనకు గురైన వారంతా ఈ విషయాన్ని నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లారు. ఇతర మీడియా మిత్రులకూ పురుగుల సాంబారును చూపించారు. దీంతో చాలా మంది టిఫిన్ చేయడానికి భయపడ్డారు. మీడియా పాయింట్‌లో అరకొర సౌకర్యాలతో ఇప్పటికే తీవ్ర అవస్థలు పడుతున్న జర్నలిస్టులు ఆహారం విషయంలో కనీస నాణ్యత లోపించడం పట్ల ఆందోళన చెందుతున్నారు.

'నాలా' వసూళ్లు తగ్గెనిలా..

- రూ.320 కోట్లకు వచ్చింది రూ.వంద కోట్లే
- ఇందులోనూ రూ.15 కోట్లు రీఫండ్
- పరిశ్రమలు రాలేదనడానికి ఇదే నిదర్శనం
- ఫీజు కోతతో ఇంకా తగ్గనున్న రాబడి

సాక్షి, అమరావతి: వ్యవసాయ భూ వినియోగ మార్పిడి (నాలా) రుసుము వసూళ్లు బాగా పడిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 'నాలా' వసూలు లక్ష్యం రూ. 320 కోట్లు కాగా ఫిబ్రవరి నెలాఖరు వరకూ 11 నెలల వ్యవధిలో రూ.100.59 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ఇందులో కూడా రూ.15 కోట్లు దాకా వెనక్కు ఇవ్వాల్సి వస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. గతంలోనే భూ వినియోగ మార్పిడి రుసుము చెల్లించి అర్జీలు పెండింగ్‌లో ఉన్నవారికి కూడా 'నాలా' రుసుము తగ్గింపు వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. 'నాలా' రుసుము విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 5 నుంచి 2 శాతానికి మిగిలిన చోట్ల 9 నుంచి 3 శాతానికి తగ్గిస్తూ గతనెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం తెలిసిందే. తగ్గింపు పాత దరఖాస్తులకు కూడా వర్తిస్తుందని పేర్కొంది. 'నాలా' రుసుము తగ్గినందున వచ్చే ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు.



మొహం చాటేసిన పరిశ్రమలు

'నాలా' రుసుము తగ్గించక ముందు లక్ష్యంలో 31 శాతం మాత్రమే రాబడి వచ్చింది. రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో పరిశ్రమలు రావటం లేదనేందుకు 'నాలా' వసూళ్లు తక్కువగా ఉండటమే నిదర్శనమని చెబుతున్నారు. 'భారీగా పరిశ్రమలు ఏర్పాటై లక్షలాది మందికి ఉపాధి కల్పించినట్లు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. భాగస్వామ్య సదస్సులు, విదేశీ సంస్థలను ఆహ్వానించేందుకంటూ విదేశీ పర్యటనలకు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తోంది. వీటివల్ల ఫలితం లేదనడానికి 'నాలా' వసూళ్లు తగ్గడమే ప్రత్యక్ష నిదర్శనం. ఇంతకంటే వేరే చెప్పాల్సిన అవసరమే లేదు' అని ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి విశ్లేషించారు. 'నాలా' వసూలు గణాంకాలు దీనికి బలం చేకూరుస్తున్నాయి.

రాజధానిలోనూ అదే పరిస్థితి

రాజధాని ప్రాంతమైన కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ 'నాలా' వసూళ్లు తక్కువగా ఉండటం గమనార్హం. ఇక్కడ పరిశ్రమల కోసం భారీగా భూములు తీసుకున్న వారు ఇంకా ఏర్పాటు చేయలేదనేందుకు భూ వినియోగ మార్పిడి రుసుము వసూళ్లు లక్ష్యానికి ఆమడ దూరంలో ఉండటమే అందుకు నిదర్శనం.

- గుంటూరు జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.35 కోట్ల నాలా రుసుము వసూలు లక్ష్యం కాగా ఫిబ్రవరి నెలాఖరు వరకూ రూ. 9.58 కోట్లు (లక్ష్యంలో 27.37 శాతం) మాత్రమే వసూలైంది.
- కృష్ణా జిల్లాలో రూ.25 కోట్ల వసూలు లక్ష్యం కాగా గత నెలాఖరు వరకూ రూ.8.99 కోట్లు (35.94 శాతం) మాత్రమే వసూలయ్యాయి.
- విజయనగరం జిల్లాలో రూ.4 కోట్ల లక్ష్యానికిగాను రూ.6.85 కోట్లు (171.36 శాతం) వసూలయ్యాయి. 'నాలా' వసూళ్ల లక్ష్య సాధనలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉండటం గమనార్హం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎక్కువ మొత్తంలో వ్యవసాయ భూమిని బదలాయించడమే దీనికి కారణం.



సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటున్న తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్

సత్యసాయి సన్నిధిలో గవర్నర్ నరసింహన్


పుట్టపర్తి అర్బన్: తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ శుక్రవారం అనంతపురం జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు. ప్రత్యేక విమానంలో బెంగళూరు చేరుకున్న ఆయన రోడ్డు మార్గంలో మధ్యాహ్నం 12.10 గంటలకు పుట్టపర్తి చేరుకున్నారు. ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ వద్ద కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్, ట్రస్ట్ సభ్యులు ఆర్‌జే రత్నాకర్, ప్రసాదరావు, చక్రవర్తి గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి తన సమీప బంధువు ప్రహ్లాదరావు ఇంటికి వెళ్లారు. అరగంట పాటు వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్న ఆయన తిరిగి శాంతి భవన్ చేరుకున్నారు. అక్కడ జిల్లా అధికారులు, ట్రస్ట్ సభ్యులతో పలు విషయాలపై చర్చించారు. 2.10 గంటలకు రోడ్డు మార్గాన బెంగళూరు విమానాశ్రయానికి వెళ్లారు.

ఏఎన్‌యూ దూరవిద్య పరీక్ష ఫీజు షెడ్యూలు విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం మే నెలలో నిర్వహించనున్న పీజీ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లించేందుకు షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు పరీక్షల విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్ జి.జాన్సన్ తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఏప్రిల్ 6వ తేదీని గడువుగా నిర్ణయించారు. 100 రూపాయల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 13వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. తత్కాల్ విధానంలో 500 రూపాయల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 17వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

కోదండరాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

- టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్
- ఒంటిమిట్ట ఆలయ సందర్శన.. ఏర్పాట్లపై సమీక్ష



ఒంటిమిట్ట: ఏకశిలానగరిలో వెలసిన శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలోని సీతారామలక్ష్మణులను ఆయన శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షణ అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రంగమండపంలో విశ్రమించి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. తర్వాత టీటీడీ జేఈవో పోలా భాస్కర్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కలెక్టర్ బాబురావు నాయుడు సమక్షంలో కల్యాణవేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపటికంటే ఈ బ్రహ్మోత్సవాలను ఇంకా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. గతేడాది 9రోజులపాటు జరిగిన బ్రహ్మోత్సవాల్లో 40 వేలమందికి అన్నప్రసాదం పంపిణీ చేశామని, ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు జరిగే 9రోజులు ఉదయం 5 వేలమందికి, సాయంత్రం 5 వేలమందికి అన్నప్రసాదం పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కల్యాణోత్సవ ప్రత్యక్ష ప్రసారంకోసం 15 ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి సీఎం పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారని ఈవో చెప్పారు. భక్తులకు ఏ ఇబ్బందీ కలగకుండా 2 వేలమంది పోలీసుల్ని ఏర్పాటు చేసినట్టు ఎస్పీ వివరించారు.

రాజకీయ ప్రయోజనాలకోసం
ప్లేటు ఫిరాయించారు
సీఎం చంద్రబాబుపై బీజేపీ ధ్వజం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా గురించి మాట్లాడితే జైలే అని హెచ్చరించిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడు తన రాజకీయ ప్రయోజనాలకోసం ప్లేటు ఫిరాయించారని భారతీయ జనతా పార్టీ ధ్వజమెత్తింది. శుక్రవారమిక్కడ పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి సుధీష్ రాంబొట్ల, పార్టీ నాయకురాలు, సినీ నటి కవిత విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాలకోసం టీడీపీ.. బీజేపీపై అసత్య ప్రచారాలు చేస్తూ బురద జల్లుతోందని సుధీష్ రాంబొట్ల మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఇష్టారాజ్యంగా వాడినందున.. విచారణ ఎదుర్కోవాల్సి వస్తోందన్న భయంతో చంద్రబాబు అభద్రతా భావంలో ఉన్నట్టు కనిపిస్తోందని కవిత అన్నారు.

ఆపరేషన్ గరుడ కుట్ర కారకులెవరో తేలాలి

ఆపరేషన్ గరుడ పేరుతో రాష్ట్రాన్ని రాజకీయంగా అస్థిరపరిచేందుకు కుట్రలు చేసేవారెవరో బయట పెట్టాల్సి ఉందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంత పెద్ద కుట్రలు జరుగుతుంటే సమాచారం తెలిసిన వారిని విచారించి, కుట్రలను ఛేదించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉండదా? అని ప్రశ్నించారు.

ప్యాకేజీ చాలనడం వల్లే ఈ దుస్థితి

- సీఎం చంద్రబాబుపై సీపీఐ నేత నారాయణ ధ్వజం
- దేశాన్ని కాంగ్రెస్ రిటైల్‌గా, బీజేపీ హోల్‌సేల్‌గా మోసం చేశాయని విమర్శ



సూళ్లూరుపేట: ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ, టీడీపీలు డ్రామాలాడుతున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు బీజేపీతో మిత్రపక్షంగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా వద్దని, ప్యాకేజీ చాలని డ్రామాలాడడం వల్లే ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ మొండి వైఖరి విడనాడాలన్నారు. ఏపీ ఎంపీలందరూ విడివిడిగా తమ నిరసనలు తెలుపుతూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే పరిస్థితిని అన్నాడీఎంకే, టీఆర్ఎస్ ఎంపీలు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈరోజున ఏపీకి పట్టిన గతి రేపు వీరికి పట్టదని గ్యారంటీ లేదన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఇక్కడ స్నేహాన్ని ప్రదర్శిస్తూనే పార్లమెంటులో శిఖండి పాత్ర పోషిస్తున్నారని దుయ్యబట్టారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ రిటైల్‌గా, బీజేపీ హోల్‌సేల్‌గా మోసం చేశాయని నారాయణ విమర్శించారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో బడాబాబులు రూ.2లక్షల కోట్ల మేరకు రుణాలు తీసుకుని బ్యాంకింగ్ వ్యవస్థను దెబ్బతీయగా.. నాలుగేళ్ల బీజేపీ పాలనలో రూ.5 లక్షల కోట్ల రుణాలుగా తీసుకుని బ్యాంకింగ్ వ్యవస్థను చావుదెబ్బ తీశారని అన్నారు. నీరవ్‌మోదీ లాంటి మోసగాళ్లతో ప్రధాని నరేంద్రమోదీ దావోస్‌లో ఫొటోలు దిగడమేంటన్నారు. ప్రధానమంత్రి విదేశీ టూర్లకు రిలయన్స్ అధినేతలను వెంటేసుకుని వెళుతుండడం నిజం కాదా? అని ప్రశ్నించారు. భార్యకు రోడ్డు ప్రమాదం జరిగితే కనీసం పరామర్శించని ఈ ప్రధానమంత్రి దేశంలో మహిళలను ఏం కాపాడుతారని ఆయన విమర్శించారు.

గ్రామీణ వైద్యం, నీటిపారుదలకు రూ.190 కోట్ల రుణం

నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సురేశ్‌కుమార్

సాక్షి, అమరావతి: గ్రామీణ వైద్య సౌకర్యం, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.190 కోట్లు రుణం మంజూరు చేసినట్టు నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ కె.సురేశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలంలోని వంశధార ప్రాజెక్టులోని ఎడమ కాలువ మీద నిర్మించనున్న మదన గోపాలసాగరం ఎత్తిపోతల పథకం, గుంటూరు జిల్లా దుర్గి మండలంలోని బుగ్గవాగు బాలెన్సింగ్ రిజర్వాయరు మీద ధర్మవరం ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.58.63 కోట్లు, అలాగే 20 ఎత్తిపోతల ప్రాజెక్టులకు గాను రూ.100.84 కోట్ల రుణం మంజూరు చేసినట్టు వెల్లడించారు. వీటితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న వైద్య సేవా సౌకర్యాల కోసం ఆరు ప్రాథమిక వైద్య కేంద్రాల నిర్మాణానికి రూ.38.28 కోట్ల మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.

'మా' ఏపీ చిహ్నం విడుదల చేసిన సీఎం

తెనాలిటౌన్: ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) లోగోను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం సచివాలయంలో విడుదల చేసినట్టు మా ఏపీ గౌరవాధ్యక్షుడు దిలీప్‌రాజా తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. మా ఏపీ యూనియన్‌కు గుర్తింపు ఇచ్చినందున గౌరవప్రదంగా ముఖ్యమంత్రిని కలిసినట్టు చెప్పారు.

అత్యాచార నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

చిన్నారి మనీషా మృతదేహాన్ని సందర్శించిన నన్నపనేని



మనీషా తల్లి గంగమ్మను ఓదారుస్తున్న నన్నపనేని రాజకుమారి

విజయపురి సౌత్(మాచర్ల): నాలుగేళ్ల చిన్నారిపై దారుణానికి ఒడిగట్టిన మానవ మృగాన్ని నడిరోడ్డుపై ఎన్‌కౌంటర్ చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. గుంటూరు జిల్లా మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో గురువారం నాలుగేళ్ల పాప మనీషాను అత్యంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. నన్నపనేని రాజకుమారి శుక్రవారం బాలిక మృతదేహాన్ని సందర్శించి, తల్లిదండ్రులు గంగమ్మ, అంజయ్యలను ఓదార్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పసిపిల్లపై ఇంతటి క్రూరత్వానికి పాల్పడిన వానికి ఏ శిక్ష విధించినా తక్కువేనన్నారు. నిందితుడిని 24 గంటల్లోపు అరెస్ట్ చేయాలని గురజాల డీఎస్పీ ప్రసాద్‌ను ఆదేశించారు.

టెలిమెడిసిన్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ఆవిష్కరణ



ఏపీ చాప్టర్‌ను ప్రారంభిస్తున్న అశోక్ సంగల్

లబ్బీపేట (విజయవాడతూర్పు): టెలీ మెడిసిన్ సొసైటీ ఆఫ్ ఇండియా (టీఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌ను శుక్రవారం లాఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో టీఎస్ఐ జాతీయ అధ్యక్షులు అశోక్ సంగల్ జ్యోతి ప్రజ్వలన చేసి నూతన చాప్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. దేశంలో ఇప్పటికీ 70 శాతం మంది ప్రజలకు వైద్య సౌకర్యాలు అందకపోవడం, సరైన చికిత్సలు లభించకపోవడం దారుణమన్నారు. టెలీ మెడిసిన్ సేవలు దేశానికి, ముఖ్యంగా నూతన ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. టీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. రమేష్‌బాబు మాట్లాడుతూ.. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రమేష్ హాస్పిటల్స్ ద్వారా 15 టెలీ మెడిసిన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ సీవీ రావు, గుడ్ గవర్నెన్స్ ముఖ్యఅధికారి ఎ బాబులతో పాటు, పలువురు టెలిమెడిసిన్ సొసైటీ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

ముసుగులో గుద్దులాట ఎందుకు?

- జైట్లీతో సుజనా రహస్య మంతనాలేమిటి?
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మండిపాటు
- సుజనాతో మంతనాలు చేయిస్తున్నది చంద్రబాబే: రామకృష్ణ
- శివాజీ 'ఆపరేషన్ గరుడ' వ్యాఖ్యలు హోదా సాధన సమితికి సంబంధంలేదు: చలసాని శ్రీనివాస్



విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్, చిత్రంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, తదితరులు

సాక్షి, అమరావతి: నాలుగేళ్లుగా మంతనాలతోనే కాలయాపన చేశారని, ఇంకా ముసుగులో గుద్దులాట ఎందుకని చంద్రబాబుపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మండిపడ్డారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణలతో కలిసి మధు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. బీజేపీతో తానే పోరాడుతున్నట్లు ఒకవైపు అసెంబ్లీలో చంద్రబాబు గట్టిగా మాట్లాడుతున్నారన్నారు. మరోవైపు కేంద్ర మంత్రి జైట్లీతో సుజనాచౌదరి మంతనాలు సాగిస్తున్నారని మధు తప్పుబట్టారు. ఇప్పటికైనా అఖిలపక్షంతో కలిసి టీడీపీ బలమైన పోరాటం చేయాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి హోదా వద్దని చెప్పి, ప్యాకేజీకి ఒప్పుకున్నది చంద్రబాబేనని మండిపడ్డారు. సుజనాతో ముఖ్యమంత్రి చంద్రబాబే మంతనాలు జరిపిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో అవిశ్వాసంపై చర్చకు రాకుండా నిరవధిక వాయిదా వేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు.

27న రాజ్యాంగ పరిరక్షణ దినం..

చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంత వరకు ఏ ఒక్క సమస్యపైనా అఖిలపక్షం వేయని టీడీపీ ప్రభుత్వం పార్లమెంటులో అఖిలపక్షం కోసం డిమాండ్ చేస్తోందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం అఖిలపక్షం వేయాలన్న చిత్తశుద్ధి టీడీపీకి లేకపోవడం బాధాకరమన్నారు. సినీనటుడు శివాజీ చేసిన 'ఆపరేషన్‌గరుడ' వ్యాఖ్యలకు సాధన సమితికి సంబంధంలేదన్నారు. కేంద్రం హామీలు నెరవేర్చనందుకు 27న రాజ్యాంగ పరిరక్షణ దినం పాటిస్తామన్నారు. అంబేడ్కర్ విగ్రహాల వద్ద గంటపాటు నిరసన తెలుపుతామన్నారు. 28న విజయవాడలో విద్యార్థులు, యూవతను సమావేశపరిచి హోదా ఉద్యమ జేఏసీని ఖరారు చేస్తామన్నారు. సమావేశంలో ఆప్ నేత ఫణిరాజు, సీపీఎం రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వరరావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్‌లు పాల్గొన్నారు.

ఈశాన్య రాష్ట్రాలపై అంత ప్రేమెందుకు?

కేంద్రానికి ఆర్థిక మంత్రి యనమల ప్రశ్న

సాక్షి, అమరావతి: కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల్లో కోత విధిస్తూ ఈశాన్య రాష్ట్రాలకు రూ.3 వేల కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించడం దారుణమని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలపై ఎనలేని ప్రేమ ఎందుకని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఏపీపై చిన్నచూపు చూడడం దారుణమన్నారు. ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధులు ఇచ్చి.. పీఎంవో అనుమతి లేదంటూ రూ.350 కోట్లు వెనక్కి తీసుకోవడం, అలాగే పోలవరానికి కేటాయించిన రూ.1,400 కోట్లలో రూ.300 కోట్లు కోత విధించడం అన్యాయమని యనమల పేర్కొన్నారు.

నా శాఖకు నిధుల కేటాయింపు పెద్ద గారడీ!

- రోడ్లు, భవనాలకు నిధులు 16% పెరగలేదు.. ఆ మేరకు తగ్గాయి: మంత్రి అయ్యన్న
- స్మార్ట్ సిటీ అంటే నగరమంతా అభివృద్ధి చెందదు: నారాయణ

సాక్షి, అమరావతి: రోడ్లు, భవనాల శాఖకు నిధులు కేటాయింపులో 16 శాతం పెరిగిందని చెబుతున్నారని, వాస్తవానికి 16 శాతం తగ్గిందని ఆ శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. పంచాయతీరాజ్ రోడ్లను రోడ్లు భవనాల శాఖ పరిధిలోకి తీసుకుని ఉన్నతీకరించడంపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అయ్యన్న చెబుతూ.. నా శాఖకు కేటాయించిన నిధులు పెద్ద గారడీ అని, కనికట్టు చేశారని తెలిపారు. కేంద్రం నుంచి నిధులొస్తే గానీ ఈ రోడ్లను అభివృద్ధి చేసే పరిస్థితి లేదన్నారు. తన శాఖకు నిధుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.

సిటీ మొత్తం 'స్మార్ట్' కాదు

స్మార్ట్ సిటీ అంటే మొత్తం నగరంలో 'స్మార్ట్' పనులు జరగవని, ఆ నగరంలో కొంతభాగం మాత్రమే అభివృద్ధి చేస్తారని మంత్రి నారాయణ తెలిపారు. దాని తరహాలో మిగతా ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రానికి నాలుగు స్మార్ట్ సిటీలను కేంద్రం ప్రకటించిందని, వాటిలో అమరావతి, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి ఉన్నాయని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో స్మార్ట్ సిటీలపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు పురపాలకశాఖ మంత్రి నారాయణ సమాధామిచ్చారు.

21 రోజుల్లో ఐటీ కంపెనీలు తీసుకురాగలరా?

'21 రోజుల్లో మన రాష్ట్రానికి ఐటీ కంపెనీలు ఎవరైనా తీసుకురాగలరా? ఛాలెంజ్ చేస్తున్నా..'అని పంచాయతీరాజ్ శాఖమంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో టెంపుల్‌టన్ ఫ్రాంక్లిన్‌తో పాటు మరో సంస్థకు భూముల కేటాయింపుపై సభ్యులు వేసిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. నేను అవినీతికి పాల్పడినట్టు సాక్షిలో కథనాలు రాశారు, బీజేపీ వాళ్లు కూడా అంటున్నారు, నాకు చాలా బాధ కలుగుతోందన్నారు. నేను, మా నాన్న ఐటీ కంపెనీల రాక కోసం విదేశాల్లో నిద్ర లేకుండా పనిచేశామని చెప్పారు. 'దారిద్ర్య రేఖన దిగువన కేవలం 9.2 శాతమే ఉన్నారని మంత్రి యనమల చెబుతున్నారు, కానీ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సర్వేలో 22 శాతం మంది ఉన్నారని తేలింది. స్వయానా ముఖ్యమంత్రే 21 శాతం మంది దారిద్ర్యరేఖ దిగువన ఉన్నారని వెల్లడించారు. వీటిలో ఏది నిజమ'ని ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు.

మాది నేర ప్రవృత్తి కాదు

సెక్స్ వర్కర్ల ఆవేదన

- నేరాలు చేసేవారిని వదిలి మమ్మల్ని శిక్షిస్తున్నారు
- మాకూ కుటుంబాలు ఉన్నాయి
- గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాం
- ప్రత్యామ్నాయం చూపితే వృత్తిని వదిలేస్తాం
- తిరుపతిలో ముగిసిన జాతీయ సెక్స్‌వర్కర్ల సమావేశం



సెక్స్ వర్కర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న డీఎస్పీ కాటమరాజు

సాక్షి, తిరుపతి: 'సెక్స్‌వర్క్ వేరు హ్యూమన్ ట్రాఫికింగ్ వేరు. కానీ పోలీసులు రెండింటినీ ఒక్కటిగా చూస్తున్నారు. మేము విధిలేని పరిస్థితుల్లో, బతుకుదెరువు కోసమే ఈ వృత్తిలో ఉన్నాం. బలవంతంగా ఎవ్వరినీ ఈ వృత్తిలోకి తీసుకురాం. ఈ వృత్తిలోకి రావాలంటే కట్టుబాట్లు అనుసరించాలి. మాకూ పిల్లలు.. కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వాలు బతుకు దెరువు చూపిస్తే ఈ వృత్తి మానేస్తాము. మేమూ సమాజంలో గౌరంగా ఉండాలని కోరుకుంటున్నాము' అని సెక్స్ వర్కర్లు పేర్కొన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో రెండురోజుల పాటు జరిగిన జాతీయ సెక్స్‌వర్కర్ల సంఘం సమావేశం శుక్రవారం ముగిసింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల నుంచి సెక్స్ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తాము సంపాదించిన సొమ్ములో కొందరు పోలీసులు, లాయర్లు బలవంతంగా మామూళ్లు వసూలు చేస్తారని, వారు చేసేది న్యాయం, మేము చేసేది అన్యాయమా? అనిప్రశ్నించారు. రౌడీలు, గూండాలు తమపై దౌర్జన్యం చేసి అఘాయిత్యాలకు పాల్పడుతుంటే కాపాడేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటివారిని శిక్షించడం మానేసి తమపై ప్రతాపం ఎందుకని ప్రశ్నించారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తిరిగి తమపైనే కక్షసాధింపునకు పాల్పడుతున్నారనే బాధను వ్యక్తం చేశారు. కర్నాటకలోని బళ్లారి డీసీ నగర్‌లో పోలీసుల అరాచకం అధికంగా వుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమలాంటి వారికి పుట్టిన పిల్లల కోసం పుణేలో ఓ వసతి గృహాన్ని నడుపుతున్నట్టు తెలిపారు.

ఆ జీవో వల్ల ఉపయోగమే లేదు

సెక్స్ వర్కర్లు పునరావాసం కోసం ప్రభుత్వం 2003లో జీవో ఇచ్చిందని, అయితే ఆ జీవో వల్ల ఎవరికీ మేలు జరగలేదని సంఘం సభ్యులు చెప్పారు. ఆ జీవో తమలాంటి వారికి పక్కా ఇళ్లు, ఆదాయ మార్గాలు కల్పించాలని, భృతి చెల్లించాలని చెబుతోందన్నారు. వీటి కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తాము సెక్స్ వర్కర్లమని చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పక్కాగృహం, రేషన్‌కార్డు కావాలంటే జన్మభూమి కమిటీల అనుమతి తీసుకోవాలని అధికారులే చెబుతున్నారని వివరించారు. ఆ కమిటీల చుట్టూ నెలల పాటు తిరగాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ కాటమరాజు హాజరుకాగా విగ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఆర్.మీరాతో పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సెక్స్‌వర్కర్ల సంఘ సభ్యులు నిషాగూళూరు (కర్ణాటక), సంగీత మనోజ్ (మహారాష్ట్ర), అలివేలు (ఏపీ), కోకిల (తమిళనాడు), లలితకుమారి (జార్ఖండ్) తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

పేదలకు కాదు.. పెద్దలకే ఇళ్లు ఇస్తున్నారు

గృహనిర్మాణ పథకం అమలుపై మండలిలో ఎమ్మెల్సీల ఫైర్

సాక్షి, అమరావతి: గృహనిర్మాణ పథకంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్లు నిరుపేదలకు కాకుండా పెద్దలకే ఇస్తున్నారంటూ శాసన మండలిలో పలువురు ఎమ్మెల్సీలు విమర్శించారు. రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకం అమలు తీరుపై శాసన మండలిలో శుక్రవారం చర్చ జరిగింది. పీడీఎఫ్ సభ్యుడు రాము సూర్యారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాలు అర్హులకు చేరట్లేదని, స్థానికంగా పలుకుబడి ఉన్నవారే వాటిని దక్కించుకుంటున్నారని చెప్పారు. పథకంలో లబ్ధిదారులకిచ్చే ఆర్థిక సాయాన్ని గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర నుంచి రూ.ఐదు లక్షలకు పెంచాలని.. పట్టణ ప్రాంతాల్లో రూ.ఐదు లక్షల నుంచి రూ.9 లక్షలకు పెంచాలని ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. పలువురు టీడీపీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. ఇళ్ల మంజూరు పథకం అమలు తీరును అభినందించారు. చర్చకు మంత్రి కాల్వ శ్రీనివాసులు సమాధానమిస్తూ.. నాలుగేళ్ల నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 4,20,541 ఇళ్ల నిర్మాణం చేపట్టి రూ.4,592 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధులతో పథకాన్ని అమలు చేస్తుండగా.. పట్టణ ప్రాంతాలకు కేంద్రం ఇళ్లు మంజూరు చేసినప్పటికీ, నిధులు విడుదల చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.



రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల అరెస్టులు

పోలీసులతో బలప్రయోగం

అక్రమకేసులు, దాడులు, హెచ్చరికలు

ఇప్పుడేమో నాదే పోరాట పటిమ అంటూ చంద్రబాబు బిల్డప్

హోదాపై ఉక్కుపాదం

విశాఖకు చెందిన తుల్లి చంద్రశేఖర్ యాదవ్ ఆంధ్రా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తూ గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. 2014 నుంచి ప్రత్యేక హోదా కోసం నిర్వహించిన వివిధ ఆందోళనల్లో, ఉద్యమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ కేసుల విచారణ నిమిత్తం ఇప్పటికీ ఆయన కోర్టులకు హాజరవుతున్నారు. దీంతో ఆయన పరిశోధన కుంటుపడుతోంది.

వైఎస్సార్ జిల్లాకు చెందిన ఫయాజూర్ రహిమాన్ ప్రత్యేక హోదా కోసం ఉద్యమించడంతో అరెస్టు చేసి జైలుకు తరలించారు. తర్వాత విడుదలైనప్పటికీ ఇప్పటివరకు కేసు విచారణ నిమిత్తం 90 సార్లకుపైగా కోర్టుకు హాజరయ్యారు. గుండె ఆపరేషన్ కోసం హైదరాబాద్ వెళ్తే అక్కడికి కూడా కోర్టు నుంచి వారెంట్ పంపారు.

అనంతపురం జిల్లా సీపీఐ కార్యదర్శి జగదీశ్ ఇతర కమ్యూనిస్టు పార్టీ నాయకులతో కలిసి హోదా కోసం ఉద్యమించడంతో ఆయన్ను అరెస్ట్ చేసి సబ్ జైలుకు తరలించారు. ఆయన కూడా ఇప్పటికీ వాయిదాల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

సాక్షి, అమరావతి/నెట్‌వర్క్

రాష్ట్రంలో ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఎంతోమంది ప్రత్యేక హోదా ఉద్యమంలో పాల్గొన్నారని రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపి జైలుపాలు చేసింది. కొంత మందిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు కూడా నమోదు చేశారు. వీరంతా ఇప్పటికీ కేసుల వాయిదాలకు కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వైఎస్సార్‌సీపీ, తదితర పార్టీలు, ప్రజా సంఘాలు హోదా ఇవ్వాలని మొదటి నుంచీ కోరుతున్నా పట్టించుకోకుండా వారిని చంద్రబాబు సర్కార్ అణచివేసింది. తాను చేయాల్సిన పనిని వైఎస్సార్‌సీపీ భుజానికెత్తుకోవడంతో ప్రజల్లో ఆ పార్టీకి క్రేజ్ వస్తుందని ఐదుకోట్ల మంది ప్రజలపై పోలీస్ బలగాలను ప్రయోగించింది. సాక్షాత్తూ.. ప్రతిపక్ష నేత, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని విశాఖ విమానాశ్రయంలో నిర్బంధించారు.

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ నాలుగేళ్లుగా హోదా కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి హోదా కోసం 25 మంది ఎంపీలు ఏకతాటిపైకి వచ్చి రాజీనామాలు చేస్తే కేంద్రం దిగొస్తోందని జగన్ ఇప్పటికే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించారు. దీంతో 5 కోట్ల మంది ప్రజల్లో చైతన్యం కలిగి వీధుల్లో హోదా కోసం పోరాడుతున్నారు. హోదా క్రెడిట్ అంతా జగన్‌కు దక్కుతుందనే ఉద్దేశంతో తప్పనిసరి పరిస్థితుల్లో చంద్రబాబు అనేక యూటర్న్‌లు తీసుకున్నారు. సాధారణ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో మాట మార్చి.. తామే ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్నట్టు బిల్డప్ ఇస్తున్నారు. తగినంత సంఖ్యా బలం ఉంటే వైఎస్సార్‌సీపీ అవిశ్వాసానికి మద్దతిస్తామని సీఎం ఇటీవలే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఆ మర్నాడే మాట మార్చారు. అవిశ్వాస తీర్మానాన్ని పెట్టి తనకే అన్ని పక్షాల మద్దతు ఉందని ప్రకటించారు. ఇలా.. తనే అవిశ్వాసం పెట్టానని, తనే హోదా కోసం మొదట్నుంచీ పోరాడుతున్నానని బిల్డప్ ఇవ్వడంపై మేధావులు ఆశ్చర్యపోతున్నారు. ఈ నేపథ్యంలో గత నాలుగేళ్లలో జిల్లాల్లో చంద్రబాబు సర్కార్ సాగించిన నిర్బంధకాండ తీరూతెన్నూ చూస్తే..

ఎయిర్‌పోర్టులోనే జగన్ నిర్బంధం



ప్రత్యేక హోదా నినాదంతో గత ఏడాది జనవరి 26న విశాఖ ఆర్కే బీచ్‌లో చేపట్టిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం ప్రకటించేందుకు వెళ్లిన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అప్పట్లో పెనుదుమారానికి దారితీసింది. ప్రతిపక్ష నేతలకు సీఆర్‌పీసీ 143 సెక్షన్ ప్రకారం పోలీసులు నోటీసు ఇవ్వడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని విమానాశ్రయం ఆవరణలో సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ ఆంక్షలను బేఖాతరు చేస్తూ ఏపీ పోలీసులు మఫ్టీలో వెళ్లడం వివాదాస్పదమైంది. అదే సమయంలో హోదా ఉద్యమంలో పాల్గొంటున్న సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, కె.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి, తదితర నేతలను సైతం ప్రభుత్వం అరెస్టులు, నిర్బంధాలతో ఇబ్బందులకు గురిచేసింది.

శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 328 మందిపై కేసులు నమోదు కాగా వారిలో ప్రధానంగా 15 మంది ముఖ్య నేతలు ఉన్నారు. వీరితో పాటు జిల్లాలోని రాజాం, ఎచ్చెర్ల, పాలకొండ, టెక్కలి, ఇచ్ఛాపురం, ఆముదాలవలస, పలాస నియోజకవర్గాల్లో ఈ తరహా కేసులను ప్రభుత్వం కొనసాగిస్తోంది. అలాగే 80ఏళ్ల సీపీఎం సీనియర్ నేత చౌదరి తేజేశ్వరరావు ను ఎనిమిదిసార్లకు పైగా అరెస్ట్ చేశారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 2015లో జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నగరంలో బంద్ నిర్వహిస్తుండగా, పోలీసులు రాజాతో పాటు పలువురు నేతలను అరెస్టుచేసి బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. జక్కంపూడి రాజాతోపాటు మరో నలుగురిపై నాన్ బెయిల్‌బుల్ కేసులు పెట్టారు. ఇప్పటికీ ఆ కేసు నడుస్తోంది.

విజయనగరం జిల్లాలో 23 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అలాగే, విజయనగరంలో కొవ్వొత్తుల ప్రదర్శనను అడ్డుకుని 25మంది వైఎస్సార్‌సీపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. సాలూరులో ఎమ్మెల్యే రాజన్నదొరతో పాటు 28 మందిని అరెస్టు చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్‌లో ఏడాది క్రితం పలు ప్రజాసంఘాల నేతలు, వైఎస్సార్ కాంగ్రెస్‌కు చెందిన 13మందిపై కేసులు బనాయించారు. అప్పటి నుంచి వీరంతా కోర్టు వాయిదాలకు తిరుగుతూనే ఉన్నారు.

వైఎస్సార్ జిల్లాలో గత నాలుగేళ్లలో మొత్తం 62 మందిపై కేసులు నమోదయ్యాయి. రాయచోటిలో 11 మందిపై, కడపలో 51 మందిపైన కేసులు నమోదు చేశారు.

నెల్లూరు జిల్లాలో 151 సీఆర్‌పీసీ కింద బైండోవర్ కేసులు నమోదయ్యాయి. జిల్లావ్యాప్తంగా నాలుగేళ్లలో సుమారు 625 మందిని ముందస్తు బైండోవర్ చేసుకుని పోలీసులు వదిలిపెట్టారు.

అనంతపురం జిల్లాలో ప్రత్యేక హోదా ఉద్యమం సమయంలో మొత్తం 147 కేసులు నమోదయ్యాయి. విపక్ష పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులపై కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించారు. వీరంతా కొన్నేళ్ళ పాటు వాయిదాలపై కోర్టుల చుట్టూ తిరిగారు. జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, సీపీఎం నేతలపై అత్యధికంగా కేసులు నమోదు చేశారు.

చిత్తూరు జిల్లాలో 2015 ఆగస్టు 29న తిరుపతిలో వైఎస్సార్‌సీపీ పెద్దఎత్తున బంద్ నిర్వహించింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలు బంద్‌కు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆ రోజు బంద్‌లో పాల్గొన్న 28 మంది ప్రధాన నాయకులను అరెస్టు చేశారు. వీరిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలతోపాటు మరో ఏడుగురు నేతలు ఇప్పటికీ కోర్టు చుట్టూ వాయిదాలకు తిరుగుతున్నారు.

విజయవాడ కేంద్రంగా సాగిన రాష్ట్రస్థాయి ఉద్యమాలను అణచివేసేందుకు ప్రభుత్వం వేలాది మంది పోలీసులను ప్రయోగించిన నిరసనకారులను అనేక ఇబ్బందులు పెట్టింది. వైఎస్సార్ కాంగ్రెస్, వామపక్షాలతోపాటు పలు పార్టీలు, సంఘాలు ఇచ్చిన పిలుపుతో పలుమార్లు విజయవాడలో పెద్దఎత్తున చేపట్టిన హోదా ఉద్యమాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేయని ప్రయత్నంలేదు. ఈ క్రమంలో పోలీసులు ఉద్యమకారులను ఇష్టానుసారం ఈడ్చేసి, వ్యానుల్లోకి విసిరేసి వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించిన సందర్భాలు కోకొల్లలు.

ప్రకాశం జిల్లాలో ప్రత్యేక హోదాకు సంబంధించి అన్ని పార్టీలకు చెందిన 48 మందిపై ఇప్పటి వరకు కేసులు నమోదు చేశారు. వీరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు 20 మంది, సీపీఎం నేతలు 15 మంది, సీపీఐకు చెందిన వారు 10 మంది, ఇతరులు మరో ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

గుంటూరు జిల్లాలోని వినుకొండ నియోజకవర్గంలో 31 మందిపై కేసులు నమోదయ్యాయి. సత్తెనపల్లి నియోజకవర్గంలో 22 మందిపై, తెనాలి నియోజకవర్గంలో 10 మంది కాంగ్రెస్ పార్టీ నేతలపై, నరసరావుపేట నియోజకవర్గంలో 13 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసులు నమోదు చేశారు. వీరిలో కొందరు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

విశాఖ జిల్లాలో 2016 జనవరి 26న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విమానాశ్రయంలో నిర్బంధించడాన్ని నిరసిస్తూ హోదా ఉద్యమకారులు ఆందోళనలకు పాల్పడగా పోలీసులు అరెస్ట్‌లు చేశారు. ఉద్యమంలో భాగంగా జిల్లాలో మొత్తం 400మందిని అదుపులోకి తీసుకున్నారు.

కర్నూలు జిల్లాలోనూ ఇప్పటివరకు మొత్తం 220 మందిపై కేసులు బనాయించారు. ఇందులో వైఎస్సార్‌సీపీ, సీపీఎం, సీపీఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ తదితర ప్రజాసంఘాల నేతలున్నారు.

అక్రమ కేసులు బనాయించారు




2015 మార్చి 11న జిల్లా కేంద్రంలో ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన తమపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది. ఈ ఘటనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి జగదీష్, తదితరులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. రిమాండ్‌లో భాగంగా సబ్‌జైల్‌కు తరలించారు. ఇప్పటికీ వాయిదాల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. **– జగదీష్, సీపీఐ జిల్లా కార్యదర్శి, అనంతపురం**

కేసులతో కెరీర్ దెబ్బతింటోంది



ఉద్యమ కాలంలో సాటి విద్యార్థులతో కలిసి పోరాటంలో పాల్గొన్నాం. కానీ, కేసుల కారణంగా మా కెరీర్ దెబ్బతింటోంది. నేను ఆంధ్రా యూనివర్సిటీ జియో ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధకునిగా ఉన్నాను. నేను 2014 నుంచి ప్రత్యేక హోదా కోసం జరిగిన పలు ఉద్యమాలలో పాల్గొన్నాను. పోలీసులు నాపై పలు కేసులు నమోదు చేశారు. కోర్టుల చుట్టూ తిరగడంతో సమయం వృథా అవుతోంది. **– తుల్లి చంద్రశేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి, విశాఖపట్నం**

కేసుల మీద కేసులు పెడుతున్నారు



2016లో ప్రత్యేక హోదా కోసం నిర్వహించిన బంద్ సందర్భంగా నాపై కేసు పెట్టారు. ప్రతినెలా రెండు రోజులు వాయిదాలకు వెళ్లడంవల్ల ఏయూలో పీహెచ్‌డీ చేస్తున్న నాకు చాలా ఇబ్బంది అవుతోంది. మళ్లీ 2017లో మరోసారి హోదా కోసం దీక్ష చేస్తుండగా సుజనా చౌదరి దిష్టిబొమ్మ దగ్ధం చేశానన్న అభియోగంపై నాపై కేసు పెట్టారు. ఇలా ఒక కేసు తరువాత ఒకటి బుక్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారు. మేం నెలకు నాలుగు రోజులు కోర్టుల వద్దే గడపాల్సి వస్తోంది. **– బి.కాంతారావు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి**

90 సార్లు కోర్టు చుట్టూ తిరిగాను



పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాం. మాపై ప్రభుత్వం కేసులు పెట్టించి జైళ్లకు పంపింది. కోర్టుల చుట్టూ తిరగడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఒకసారి నాకు గుండె ఆపరేషన్ కోసం హైదరాబాద్‌కు వెళ్తే నాకు కోర్టు నుంచి వారెంట్ పంపారు. ఇలా 90 సార్లు కోర్టు మెట్లు ఎక్కాను. హోదా వస్తే చాలు. ఎందరో యువకులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశ. **– ఫయాజూర్ రహిమాన్, వైఎస్సార్ జిల్లా, కడప**



విజయనగరంలో హోదా ఉద్యమంపై పోలీసుల ఉక్కుపాదం



విశాఖలో హోదా కోసం పోరాటం చేస్తున్న విద్యార్థిని అరెస్టు చేసిన పోలీసులు



బీచ్‌రోడ్డులో విద్యార్థులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు



విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద భారీగా మోహరించిన పోలీసులు

తప్పు చేశావు కాబట్టే భయపడుతున్నావ్

నిజాయితీపరుడివైతే విచారణ జరిపించుకో.. సీఎంకు వైఎస్సార్‌సీపీ ఎంపీల సవాల్

సాక్షి, న్యూఢిల్లీ: సీఎం చంద్రబాబు రాష్ట్రంలో భారీగా అవినీతికి పాల్పడి తప్పు చేశారు కాబట్టే భయపడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి పట్టిసీమ ఎత్తిపోతల వరకూ రూ. వందల కోట్ల అవినీతికి పాల్పడినట్టు బీజేపీ నేతలు సైతం చెబుతుండడంతో కేంద్రం నుంచి ప్రమాదం పొంచి ఉందని మళ్లీ ఎన్డీయేకు దగ్గరయ్యేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్లు వస్తుండడంతో ఆయనలో భయం పట్టుకుందని, ఇది ఆయన హావభావాలను చూస్తే స్పష్టంగా అర్థమవుతోందన్నారు. విచారణ భయంతోనే కేంద్ర మంత్రి జైట్లీతో టీడీపీ ఎంపీ సుజనా చౌదరి మంతనాలు జరిపారని చెప్పారు. శుక్రవారం లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఎంపీలు మేకపాటి, విజయసాయిరెడ్డి, వరప్రసాదరావు మీడియాతో మాట్లాడారు.

విచారణకు సిద్ధపడొచ్చు కదా?: రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, గొప్పలు చెప్పుకోవడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని మేకపాటి ఎద్దేవా చేశారు. చంద్రబాబు తప్పు చేయకపోతే విచారణకు సిద్ధపడొచ్చు కదా? అని అన్నారు. కేంద్రంపై తాము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అవిశ్వాసంపై చర్చ జరపకుండా ప్రజాస్వామ్య విలువలను కాలరాసేలా కేంద్రం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఎంపీ వరప్రసాదరావు చెప్పారు.

బీజేపీతో మళ్లీ పెళ్లికి సిద్ధమైన బాబు: చంద్రబాబు అవినీతి తారస్థాయికి చేరుకోవడంతో కేంద్రం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోనన్న భయంతో ఆయన మళ్లీ బీజేపీతో పెళ్లికి సిద్ధమయ్యారని ఎంపీ విజయసాయిరెడ్డి దుయ్యబట్టారు. సీబీఐ విచారణ భయంతో టీడీపీ ఎంపీ సుజనాచౌదరిని పంపి కేంద్ర ఆర్థిక మంత్రితో మంతనాలు జరిపించారని చెప్పారు. చంద్రబాబు యూటర్న్ అంకుల్ అని నిరూపించుకున్నారన్నారు.

సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు: ఒక రాజ్యసభ సభ్యుడిగా తాను ప్రధానిని కలవడంపై చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని విజయసాయిరెడ్డి తప్పుపట్టారు. దీనిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇవ్వనున్నట్టు తెలిపారు.

లాలూచీతో ప్యాకేజీ మాట

టీడీపీపై వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ధ్వజం

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్డీయే నుంచి బయటకు వచ్చామని చెబుతూనే మళ్లీ లాలూచీ పడి కలిసి కాపురం చేస్తున్నారని టీడీపీపై వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. పోలవరం కోసం వెళ్లామని సాకులు చెబుతూ మళ్లీ ప్యాకేజీ ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. తాము రాజీనామాలు చేసే లోపు కేంద్రం ఏపీకి చేస్తున్న అన్యాయాన్ని బహిర్గతం చేస్తామన్నారు. ప్యాకేజీతో రాజీపడి రాష్ట్రానికి అన్యాయం చేసిన టీడీపీ తీరును దేశానికి తెలియజేస్తామన్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద వైఎస్సార్‌సీపీ ఎంపీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. ''టీడీపీ ఎంపీ సుజనా చౌదరి ఆర్థిక మంత్రి జైట్లీని ఎందుకు కలిశారు? ప్యాకేజీ కావాలని ఎందుకు అడిగారు? ప్రజలకు సమాధానం చెప్పాలి. పట్టిసీమలో అవినీతి జరిగిందని 'కాగ్' తేల్చింది. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.'' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఆరో 'సారీ'

పార్లమెంట్‌లో అవిశ్వాసానికి అనుమతి నిరాకరణ

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో చర్చకు రావాలని యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా కోరుకుంటున్నా సభ సజావుగా సాగడం లేదన్న కారణంతో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వడం లేదు. వరుసగా 6వ రోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. అవిశ్వాస తీర్మానాన్ని సభా కార్యక్రమాల జాబితాలో చేర్చాలని వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, టీడీపీ ఎంపీ తోట నరసింహం గురువారం మధ్యాహ్నమే నోటీసులు ఇవ్వటం తెలిసిందే.

వెల్‌లో కొనసాగిన ఆందోళన: శుక్రవారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే సభాపతి ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే కావేరి బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ఏఐఏడీఎంకే సభ్యులు, రిజర్వేషన్ల కోటా పెంపు అధికారం రాష్ట్రాలకే కట్టబెట్టాలని కోరుతూ టీఆర్ఎస్ సభ్యులు వెల్‌లోకి వెళ్లి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. మరోవైపు బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ జన్ అధికార్ పార్టీ నేత పప్పూయాదవ్ ఆందోళన నిర్వహించటంతో కొద్ది సేపటికే సభ వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభం కాగానే 12.05 గంటలకు సభాపతి అవిశ్వాస తీర్మానాల ప్రస్తావన తెచ్చారు. కేంద్ర మంత్రి మండలిపై అవిశ్వాసం తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు వైవీ సుబ్బారెడ్డి, తోట నరసింహం నుంచి నోటీసులు అందినట్లు ప్రకటించారు. తీర్మానం ప్రవేశపెట్టేందుకు అవసరమైన 50 మంది సభ్యులు నిలుచుంటే లెక్కించేందుకు వీలుగా సభ సజావుగా నడవాలన్నారు. అప్పుడు మాత్రమే తీర్మానం ప్రవేశపెట్టటంపై నిర్ణయం తీసుకోగలనని, సభ్యులంతా కూర్చోవాలని సూచించారు. 'కుడివైపు (అధికారపక్షం వైపు) ఉన్న సభ్యులు చర్చకు సిద్ధంగా ఉన్నారు. మీరంతా అంగీకరిస్తేనే దీన్ని చేపట్టగలను. ఇలా ఉంటే తీర్మానం అనుమతించడం సాధ్యం కాదు..' అని పేర్కొన్నారు.

మద్దతు పలికిన విపక్షాలు: అవిశ్వాస తీర్మానం ప్రస్తావనకు రాగానే విపక్షాలకు చెందిన సభ్యులంతా మద్దతుగా నిలుచున్నారు. వైఎస్సార్ సీపీ, టీడీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, సమాజ్‌వాదీ, ఆర్జేడీ, ఎన్సీపీ, జేఎంఎం, ఎంఐఎం, ఆమ్ ఆద్మీ, తదితర విపక్షాలన్నీ అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపాయి. అయితే ఏఐఏడీఎంకే, టీఆర్ఎస్ సభ్యులు వెల్‌లోనే ఉండడంతో సభ సజావుగా లేనందున అవిశ్వాస తీర్మానాలను సభ ముందుకు తీసుకురాలేకపోతున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు.

పార్లమెంట్ వద్ద విపక్షాల ధర్నా

ఉదయం 10.30 గంటలకు వైఎస్సార్ సీపీ ఎంపీలు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వి.విజయసాయిరెడ్డి, వెలగపల్లి వరప్రసాదరావు, వై.ఎస్. అవినాష్‌రెడ్డి, పి.వి.మిథున్‌రెడ్డి ఇందులో పాల్గొన్నారు. టీడీపీ ఎంపీలు గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు గాంధీ విగ్రహం వద్ద ధర్నాలో పాల్గొన్నారు.

కావాలనే వాయిదా వేస్తున్నారు



సాక్షి, రాజమహేంద్రవరం: లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం కావాలనే సభను వాయిదా వేయిస్తోందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ''ఏపీ పునర్విభజన చట్టం చేసే సమయంలో ప్రస్తుతం కన్నా దారుణమైన పరిస్థితి ఉంది. నాటి సభలో 352 మంది ఉంటే 241 మంది అనుకూలంగా ఉన్నారని స్పీకర్ లెక్కించారు. అంటే 111 మంది వెల్‌లో ఉన్నా విభజన చట్టాన్ని ఆమోదించారు. అప్పుడు సాధ్యమైనప్పుడు.. ఇప్పుడు 55 మందిని ఎందుకు లెక్కించలేకపోతున్నారు? వెల్‌లో సభ్యులను చూపి అవిశ్వాసం తీర్మానం స్వీకరించకపోవడం హాస్యాస్పదం'' అని అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.

టీడీపీ, కాంగ్రెస్ ఎంపీల్లో పలువురు గైర్హాజరు: అవిశ్వాస తీర్మానం ప్రస్తావనకు వచ్చిన సమయంలో సభలో విపక్షాల హాజరు పలుచగా కనిపించింది. సభకు హాజరైన కాంగ్రెస్ సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. టీడీపీ సభ్యుల్లో ఒకరిద్దరు హాజరుకాలేదు.

రాజ్యసభలో హోదాపై చర్చకు చైర్మన్ నిరాకరణ: ప్రత్యేక హోదా అంశాన్ని ప్రస్తావిస్తూ రాజ్యసభలో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి కోరగా చైర్మన్ ఎం.వెంకయ్యనాయుడు అనుమతి ఇవ్వలేదు. వివిధ పార్టీల సభ్యుల ఆందోళనతో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభను చైర్మన్ వాయిదా వేశారు.

ఏడోసారి అవిశ్వాసం నోటీసులు: కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, టీడీపీ ఎంపీ తోట నరసింహం శుక్రవారం మధ్యాహ్నం ఏడోసారి నోటీసులను లోక్‌సభ సెక్రటరీ జనరల్ స్నేహలతా శ్రీవాస్తవకు అందజేశారు.

సాక్షి
ఫ్యామిలీ
విజయవాడ
శనివారం, 24-3-2018



'సాక్షి' ఆవిర్భావ సభలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, సాక్షి వ్యవస్థాపక ఛైర్మన్ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి

> కొత్తగా ఆరంభమైన దినపత్రిక 'సాక్షి' ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తుకు సాక్షిలా నిలబడాలి.
>
> – డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి







గుడ్ మార్నింగ్ ఇదొక అందమైన మార్నింగ్

పదేళ్ల క్రితం..
దాదాపు పదివేలమంది కలిసి
నాటిన మొక్క ఇది!
పదివేలమంది కలం కత్తులతో
కవాతు చేసిన రోజు అది!
పదివేలమంది దశ దిశలా..
సత్యాన్ని పతాకంలా ఎగరేసిన రోజు అది!
పదివేలమంది యాభై ఆరు అక్షరాలతో
ఒక కొత్త విప్లవాన్ని అచ్చుగుద్దిన రోజు అది!
పదివేలమంది ఒక నాణేన్ని
రెండో వైపు తిప్పి చూపిన రోజు అది!
పదివేలమంది.. తెలుగు ఇళ్లలో..
క్షేమం, ధైర్యం, ఆరోగ్యం, ఆనందం, చైతన్యం
పంచిన రోజు అది!
పదివేలమంది అక్షర సేద్యానికి స్వరూపం
ఈ 'సాక్షి' వృక్షం!!
ఆ.. సత్యవృక్షానికి ఇవిగో..
కొన్ని ఫ్యామిలీ, కొన్ని ఫన్‌డే ఫలాలు.
ఇదొక అందమైన మార్నింగ్!



పదేళ్ల పదాలు.. పదివేల పథాలు.. దీనికి మీరే సాక్షి.

పదేళ్లు... పదివేల ఆనందాలు

ఈ పదేళ్లలో సాక్షి ఫ్యామిలీలో వచ్చిన ఫీచర్స్ అన్నీ పాఠకుల మనసులను, బుద్ధిని ఊరించేలా చేసినవే. ఒకటి కాదు... రెండు చాలదు.. మూడు నిలవదు... అన్నట్టుగా పదులు వందల సంఖ్యలో విశేష వ్యాసాలు, శీర్షికలు ఈ పదేళ్లలో 'సాక్షి ఫ్యామిలీ' పాఠకులకు అందించింది. అప్పటి వరకూ ఇతర దినపత్రికల్లో ఫీచర్ పేజీలకు విడివిడిగా పేర్లు ఉండే సంప్రదాయాన్ని కాదని సాక్షి మొత్తం ఫీచర్ పేజీలకు 'ఫ్యామిలీ' అనే పేరు ఇవ్వడం మొదటి ఆకర్షణగా నిలిచింది. అవును. ఫీచర్ పేజీలో కుటుంబంలోని ప్రతి ఒక్కరినీ అలరించాలనే ఉద్దేశంతో ఈ పేజీల రూపకల్పన జరిగింది. స్త్రీ సాధికారత, ఉపాధి, జీవన సంఘర్షణ, అనుబంధాల ఘర్షణ, వివాహం, పిల్లల పెంపకం... వీటన్నింటినీ సాక్షి విస్తృతంగా చర్చించింది. అంతేకాదు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటున్న స్త్రీలను పాఠకుల దృష్టికి తెచ్చి వారికి ఆర్థిక సహాయం అందడానికి ఒక వాహికగా నిలిచింది. సాక్షి పాఠకులు అందించిన ఆర్థిక సహాయంతో ఎందరో అసామాన్య మహిళలు లబ్ధి పొందగలిగారు. కళాకారిణులు, సంఘ సేవికలు, భర్తను కోల్పోయినవారు, భర్త లేదా సంతానం అనారోగ్యంతో పోరాడుతుంటే ఇంటిని నిలబెట్టుకోవడానికి తాపత్రయపడే స్త్రీలు... వీరందరి కథనాలు సాక్షిలో వచ్చి వారికి సాయం అందడం మరువలేని, సంతృప్తినిచ్చే సంగతి.

> స్త్రీ సాధికారత, ఉపాధి, జీవన సంఘర్షణ, అనుబంధాల ఘర్షణ, వివాహం, పిల్లల పెంపకం... వీటన్నింటినీ సాక్షి విస్తృతంగా చర్చించింది. అంతేకాదు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటున్న స్త్రీలను పాఠకుల దృష్టికి తెచ్చి వారికి ఆర్థిక సహాయం అందడానికి ఒక వాహికగా నిలిచింది.

భాషా వికాసం కోసం ఇచ్చిన ఇంగ్లిష్ పాఠాలు ముఖ్యమైనవి. స్త్రీ ఆరోగ్యం కోసం ఇచ్చిన ప్రత్యేకమైన హెల్త్ ఫీచర్స్ పొందిన ప్రతిస్పందనను ఎలా మర్చిపోతాం? 'పింక్ చెడ్డీ' ఉద్యమం నుంచి మొన్నటి 'మీటూ' ఉద్యమం వరకు స్త్రీల ప్రగతిశీల భావధారలో భాగం అవుతూ సాక్షి తన వంతుగా ఒక నెలరోజుల పాటు ఇటీవల స్వీకరించిన 'నేను శక్తి' ఉద్యమం, ఆ ఉద్యమానికి ఫ్యామిలీ పేజీలు ప్రదర్శించిన అంకితభావం పాఠకుల మన్ననలు పొందటం ఆనందకరం. అయితే స్త్రీ అంటే సౌందర్యం కూడా. ఆ సౌందర్యాభిలాషను తీర్చేలా ఫ్యామిలీలో ఇచ్చిన 'ఫ్యాషన్' పేజీలు, 'బ్యూటీ', 'ఫిట్‌నెస్', 'యోగా' పేజీలు పెద్ద సక్సెస్ సాధించాయి. ఆధ్యాత్మికం కోసం 'సన్నిధి', భ్రమణకాంక్షను తీర్చే 'ఫ్లెమింగో', వంటింటి రుచుల కోసం 'వంటలు', వ్యక్తులలోకి 'నేను'గా అంతర్యానం... అంతర్ బాహిర్ ఆసక్తులను నెరవేర్చాయి.

కుటుంబం మూఢ విశ్వాసాల బారిన పడకుండా నిర్వహించిన 'చేతనబడి' ఒక ముఖ్యమైన శీర్షిక. క్రైమ్ బారిన పిల్లలు పడకుండా చేతన కలిగించే 'క్రైమ్ అండ్ పేరెంటింగ్' మరో ముఖ్యమైన శీర్షిక.

ఇక ప్రతి తెలుగు కుటుంబాలకు సాక్షి ఫ్యామిలీ పేజీలు కౌన్సెలింగ్ శీర్షికలతో చేసిన సేవ కూడా సామాన్యమైనది కాదు. డైలీ హెల్త్ కౌన్సెలింగ్‌లు ప్రముఖంగా ఇవ్వడమే కాదు లీగల్ కౌన్సెలింగ్, ట్రావెల్ కౌన్సెలింగ్, లైంగిక విషయాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ముఖ్యమైన కంట్రిబ్యూషన్.

సాహిత్యాన్ని పట్టించుకున్న ఘనత కూడా తెలుగు దినపత్రికల్లో సాక్షి ఫ్యామిలీకే దక్కింది. అనువాద కథలు డైలీ పేజీలలో ప్రచురించడం సాక్షి ఫ్యామిలీయే మొదలెట్టింది. తెలుగు కథకు నూరేళ్లు నిండిన సందర్భంగా ప్రతిరోజూ ఒక కథను 'రీటోల్డ్' చేయడం ఒక పెద్ద ఘనత. అలాగే మెట్రో జీవనాన్ని ప్రతిబింబిస్తూ వచ్చిన 'మెట్రో కథలు', ప్రధాన నగరాల జీవన వైవిధ్యతకు అద్దం పట్టిన 'గ్రేట్ సిటీస్' పాఠకాదరణ పొందాయి. ఇటీవల రోజుకొక స్త్రీల కథలు ప్రచురించడం కూడా పాఠకులలో సాక్షి పట్ల గౌరవం పెంచింది.

సినిమా పేజీలు ఎప్పుడూ సాక్షి ఫ్యామిలీ స్కోరింగే. డైలీ అప్‌డేట్స్, ఆన్ లొకేషన్ మాత్రమే కాదు 'పసిడి తెర', 'బాలీవుడ్ క్లాసిక్స్', 'మల్టీప్లెక్స్' వంటి శీర్షికలతో సినీ అభిమానులను ఆకట్టుకుంది.

పదేళ్ల ఫన్

అన్ని పేపర్లూ ఒక ఆదివారం సంచిక ఇస్తున్నాయి కాబట్టి, అది ఇచ్చితీరాల్సింది అయిపోయింది. కానీ ఏం ఇవ్వాలి? దానికి ఏం పేరు పెట్టాలి? కేవలం 'సాక్షి ఆదివారం' అంటే సరిపోదు. దానికో బ్రాండింగ్ ఇవ్వాలి. దానికో ఫిలాసఫీ ఉండాలి. ఫన్ ఉండాలి, లైట్ రీడింగ్ కావాలి, ఎమోషన్ ఇవ్వాలి... ఈ ఆలోచనల ఆలంబనగా 'ఫన్‌డే' పురుడు పోసుకుంది. 2008 మార్చి 30న ఫన్‌డే తొలిసంచిక వచ్చింది.

25.36 సెంటీమీటర్లు ఎత్తు, 19.23 సెంటీమీటర్లు వెడల్పు, 44 పేజీలు, గ్లేజ్డ్ కవర్ మీద హీరోయిన్ ముఖచిత్రం, మూడు సీరియళ్లు, కిసుక్కులు, కార్టూన్లు, కాలమ్స్‌తో మార్కెట్లోని వీక్లీలను తలదన్నేలా ముస్తాబై వచ్చింది. 'హావ్ ఫన్' అంటూ ఫీచర్స్ ఎడిటర్ రేపటికి ముందడుగు వేశారు. 'హోమ్ థియేటర్'లో పిడుగులు తెగ అల్లరి చేశారు. 'ముచ్చటైన ఆశ' అంటూ భార్యాభర్తలు ఒకరినొకరు ఈ 'అనుబంధం' వేదికగా తమ అనుబంధాల్ని చాటుకున్నారు. 'చిన్నారి కళ' అంటూ పిల్లలు వారి బొమ్మలతో వాళ్ల వాళ్ల స్కూళ్లలో సెలబ్రిటీలు అయిపోయారు. 'మా ఊరి ముచ్చట' అంటూ ఎంతోమంది తమ ఊరిమూలాల్ని తడుముకున్నారు. 'జనపదం' అంటూ వారి ప్రాంతానికే ప్రత్యేకమైన మాటలను రాసిపంపారు. తెరమరుగైన నటులు ఇప్పుడేం చేస్తున్నారో 'అజ్ఞాతవాసం' గుర్తుచేసింది. సులభమైన అర్థ వివరణతో 'వేమన్న వెలుగులు' మరింత చేరువయ్యాయి. 'అన్నమయ్య అన్నమాట' ఆయన భావాల్ని మరింత సుకరం చేసింది. 'యుద్ధక్షేత్రం' సైనికుల జీవితాల్లోని గొప్ప అనుభవాలను అందించింది. పోలీస్ అధికారుల వృత్తిజీవితంలో ఛేదించిన 'బెస్ట్ కేస్' ఏమిటో తెలిసేలా చేసింది. పురాణాల్లోని చక్కటి నీతి కథలను 'పురానీతి'గా అందిస్తోంది. అలనాటి మేటి కథకులతోపాటు నేటి 'కొత్త కథలోళ్ల'కు కూడా పెద్దపీట వేస్తోంది.

ఈ పదేళ్లలో ఇంకా ఎన్నో కాలమ్స్ ఫన్‌డేను పాఠకులు తమ గుండెలకు హత్తుకునేలా చేశాయి. నా మొదటి సినిమా, ప్రకృతి వైద్యం, నామవాచకం, నో ప్రాబ్లమ్, బేతాళ ప్రశ్నలు, పదశోధన, రాలిన మొగ్గలు, పదాలు పెదాలు, ఆజన్మం, రియాలిటీ చెక్, గ్రేట్ లవ్‌స్టోరీస్, మెడికల్ మెమరీస్, మీరే పారిశ్రామికవేత్త, నిజాలు దేవుడికెరుక, సినిమా వెనుక కథ, సత్వం, శ్రీకారాలు శ్రీమిరియాలు, రిలేషణం, సీన్ మాది టైటిల్ మీది, తెలుగు జాతీయాలు, సినిమా వెనుక కథ, లేడీస్ టైలర్, ఫన్‌టైమ్, ఉత్తమ విలన్, కిర్‌ర్‌ర్, కొత్త పదం...

> రొటీన్ ఆదివారం అనుబంధాలకు భిన్నంగా, కాలానుగుణంగా పాఠకుల అభిరుచికి అద్దం పడుతూ, రూపాన్ని మార్చుకున్నప్పటికీ సారంలో ఏ ఆలోచనతో మొదలైందో అదే 'ఫన్'థాలో ఈ పదేళ్లుగా సాగుతోంది ఫన్‌డే!

పదేళ్లలో ఎన్నో ప్రత్యేక ఫన్‌డే సంచికలు వచ్చాయి. వాలెంటైన్స్ డే స్పెషల్, న్యూ ఇయర్ స్పెషల్, సరళీకరణ 20 ఏళ్ల స్పెషల్, పచ్చళ్ల స్పెషల్, అనుబంధాల మీద సినిమా పాటల స్పెషల్, యోగా స్పెషల్, ముగ్గు ముచ్చట్ల మీద స్పెషల్. తిరుమల బ్రహ్మోత్సవాల సంచిక ప్రతి సంవత్సరం వేస్తూనే ఉన్నాం. 100వ సంచిక సందర్భంగా 'తప్పక చూడాల్సిన 100 సినిమాలు, వినాల్సిన 100 పాటలు, చదవాల్సిన 100 పుస్తకాలు' ఒక గ్రాండ్ సక్సెస్. లైబ్రరీ ఎడిషన్ లాంటి ఈ కాపీలు దొరక్క జిరాక్సులు చేసిపెట్టుకున్నవాళ్లున్నారు.

ఫన్‌డే వేదికగా వచ్చిన టార్గెట్ 8, తాడంకి, ది థర్డ్, డేగ రెక్కల చప్పుడు, లోయ నుంచి శిఖరానికి, మహాత్మా జ్యోతిరావు పూలే, ఆకుపచ్చ సూర్యోదయం, రామానుజ మార్గం సీరియల్స్ ప్రత్యేక ఆదరణను చూరగొన్నాయి.

మిగతా ఆదివారం అనుబంధాలకు భిన్నంగా, కాలానుగుణంగా పాఠకుల అభిరుచికి అద్దం పడుతూ, రూపాన్ని మార్చుకున్నప్పటికీ సారంలో ఏ ఆలోచనతో మొదలైందో అదే 'ఫన్'థాలో ఈ పదేళ్లుగా సాగుతోంది ఫన్‌డే!

సాక్షి ఫ్యామిలీ

విజయవాడ
శనివారం
24-3-2018

ఈ పాటకు ట్యూన్ తెలుసా? - శ్రీరామనవమి స్పెషల్



చిత్రం: లవకుశ
రచన: సముద్రాల
సంగీతం: ఘంటసాల
గానం: పి.లీల, పి. సుశీల

శ్రీరాముని చరితమును తెలిపెదమమ్మా
ఘన శీలవతి సీత కథ వినుడోయమ్మా (2)
చెలువమీర పంచవటి సీమలో... తన కొలువు సేయ సౌమిత్రి ప్రేమతో
తను కొలువుతీరె రాఘవుడు భామతో... ॥ శ్రీరాముని ॥

రాము గని ప్రేమగొనె రావణు చెల్లి
ముకుచెవులు కోసె సౌమిత్రి రోసిల్లి
రావణుడామాట విని పంతము పూని
మైథిలినే కొనిపోయే మాయలు పన్ని ॥ శ్రీరాముని ॥

రఘుపతిని రవి సుతుని కలిపెను హనుమ
నృపు చేసెను సుగ్రీవుని రామవచన మహిమ
ప్రతి ఉపకృతి చేయమని పలికెను సఖుల
హనుమంతుడు లంక చేరి వెదకెను నలుదెసల ॥ శ్రీరాముని ॥

ఆ... నాథా... రఘునాథా... పాహి... పాహి...
పాహియని అశోకవనిని శోకించే సీత (2)
దరికి జని ముద్రికనిడి తెలిపె విభుని వార్త
ఆ జనని శిరోమణి అందుకొనె పావని (2)
లంక కాల్చి రాముని కడకేగెను రివ్వురివ్వుమని ॥శ్రీరాముని॥

దశరథ సూనుడు లంకను దాటి దశకంఠు తలలు కోసి (2)
ఆతని తమ్ముని రాజును చేసి సీతను తెమ్మని పనిచె
చేరవచ్చు ఇల్లాలిని చూసి శీలపరీక్షను కోరె రఘుపతి
అయోనిజపైనే అనుమానమా
ధర్మమూర్తి రామచంద్రుని ఇల్లాలికా ఈ పరీక్ష

పతియానతి తలదాలిచి అగ్ని దూకె సీత (2)
హుతవాహుడు చల్లబడి శ్లాఘించెను మాత (2)
సురలు పొగడ ధరణిజతో పురికి తరలె రఘునేత ॥శ్రీరాముని॥
॥ ఘన శీలవతి ॥
వినుడోయమ్మా... వినుడోయమ్మా...వినుడోయమ్మా...

కాయుటో సుడోకు

				3	4		8	2
9	5	2			8			
4	3			7		9		
	6			9	3			8
		4				1		
8			2	5			4	
		1		4			5	6
			7			8	2	4
5	4		8	2				

నిబంధనలు:
ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

రాశి ఫలాలు (సౌరమానం)



జన్మనక్షత్రం తెలియదా?
నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా?
మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (మార్చి 24 నుంచి 30 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

డబుల్ ధమాకా

'సాక్షి ఫ్యామిలీ' ఒక ధమాకా అయితే అందులో ప్రతిష్ఠాత్మకంగా మొదలైన ఆదివారం ఇంటర్వ్యూ ఫీచర్ 'డబుల్ ధమాకా'. ఒక సెలబ్రిటీని చూడటానికే కళ్లు చాలనప్పుడు ఇద్దరు సెలబ్రిటీలను కూచోబెడితే... వారి మనసులో మాటలను వెలికి తీస్తే... ఒకరిని ఒకరితో ఒకరు మాట్లాడుకోనిస్తే.... సాక్షి ఆవిర్భావంతో పాటు మొదలైన ఈ మెగా మేజిక్ ప్రతి ఆదివారం లక్షలాది మంది పాఠకులను ఆకట్టుకుంది. చిరంజీవి, రామ్‌చరణ్‌లతో మొదలైన 'డబుల్ ధమాకా' వంద సుదీర్ఘ వారాల తర్వాత మళ్లీ చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్‌ల ట్రిపుల్ ధమాకాతో ముగిసింది. వంద వారాలు... ఒక ఇంటర్వ్యూ బేస్డ్ ఫీచర్‌ను నడపడం అసామాన్యం. అవీ మామూలు కాంబినేషన్లా? వైఎస్ఆర్ – కెవిపి,



ఉండవల్లి – జయశంకర్, సురేశ్ రెడ్డి– కిరణ్‌కుమార్ రెడ్డి, పూరి జగన్నాథ్–రవితేజ, ఈనాడు సుమన్– ఈటీవీ ప్రభాకర్, ఇవివి సత్యనారాయణ– ఆర్.నారాయణమూర్తి, ఎన్టీఆర్–వినాయక్... ఇలా ఎన్నో. సంగీతం విషయంలో బాలకృష్ణ ప్రసాద్– శోభరాజ్‌ల కాంబినేషన్, కారుణ్య– హేమచంద్రల జంటతో భేటీ... ర్యాపిడ్ రౌండ్ క్వశ్చన్స్.... ఇవన్నీ ఈ ఆదివారం ఏ డబుల్ ధమాకా వస్తుందా అని పాఠకులతో పాటు ఇండస్ట్రీ కూడా ఎదురు చూసింది. ఈ ఫీచర్‌ను తోటి పత్రికలు ఇమిటేట్ చేయాలని చూడటం దీని సక్సెస్‌కు ఒక సూచి. సాక్షి ఫీచర్ కన్సల్టెంట్ ఇందిరా పరిమి ఈ ఇంటర్వ్యూలతో ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రతి ఇంటర్వ్యూ వెనుక రీసెర్చ్, హోం వర్క్ కనిపిస్తున్నదనే ప్రశంసలు పొందారు. సాక్షి తొలి పదేళ్ల జర్నీలో ముందు వరుసలో నిలిచే ఒక ప్రతిభావంతమైన ముద్ర– డబుల్ ధమాకా.

పదేళ్లు.. పదివేల ఆనందాలు

అదర్ సైడ్



సినిమా తారల వ్యక్తిగత జీవితాల్లో ఉండే మంచీ చెడూ తెలుసుకోవాలనే ఆసక్తి రీడర్స్‌కు ఉంటుంది. అయితే సినిమా విశేషాలు తప్ప పర్సనల్ విషయాలు షేర్ చేసుకోవడానికి సెలబ్రిటీలు ఇష్టపడరు. మరీ ముఖ్యంగా పర్సనల్ లైఫ్‌లో ఉండే కాంట్రవర్సీస్ గురించి అడిగితే 'నో కామెంట్' అంటారు. అలా 'నో కామెంట్' అనే విషయాలను సైతం ఆవిష్కరించిన ఫీచర్ 'అదర్ సైడ్'. జనరల్‌గా సినిమా సెలబ్రిటీలు ఇంటర్వ్యూలిచ్చేటప్పుడు 'ఫేక్' అనే ఫీలింగ్ కొంతమందికి ఉంటుంది. ఇండస్ట్రీ పట్ల పబ్లిక్‌కి ఉండే ఆ ఫీల్‌ని మార్చిన ఫీచర్ 'అదర్‌సైడ్'. కొంచెం చొరవ తీసుకుని, అడిగే విధానంలో అడిగితే సెలబ్రిటీలు అంతే క్లియర్‌గా ఉంటారని, ఇంటర్వ్యూ కోసం రంగు పులుముకోరని ప్రూవ్ చేసిన ఫీచర్. జస్ట్ సెన్సేషన్‌ని టార్గెట్ చేయడం కాకుండా సెలబ్రిటీల లైఫ్‌తో పాటు సొసైటీలో జరిగే ఇన్సిడెంట్స్ గురించి డిస్కస్ చేస్తూ, వీలు కుదిరినప్పుడల్లా నాలుగు మంచి మాటలు సమాజానికి చెప్పించాలన్న ప్రయత్నంతో చేసిన పలు ఇంటర్వ్యూస్ చాలామందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలిచాయి. ఆరేడేళ్లుగా 'అదర్ సైడ్', 'స్టారిస్ట్రీ', 'తారాంతరంగం', ఇప్పుడు 'ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ'.... ఇలా ఫీచర్ పేరు ఏదైనా ప్రతి వారం రేంజ్ తగ్గకుండా ఇవ్వడానికి చేస్తున్న కృషి విజయవంతంగా సాగుతోంది. కొన్ని స్పెషల్ ఇంటర్వ్యూస్ ఈ విధంగా...

- నటుడు శరత్‌బాబు తన మాజీ భార్య రమాప్రభ గురించి అప్పటివరకూ ఎక్కడా విపులంగా మాట్లాడలేదు. ఈ ఇద్దరి లైఫ్‌లో జరిగిన ఇన్సిడెంట్స్‌ని శరత్‌బాబుతో 'సాక్షి' చెప్పించగలిగింది.
- నటి విజయశాంతికి పెళ్లయిందా? లేదా? అనే విషయం నాలుగైదేళ్ల క్రితం వరకూ ఉన్న డౌట్. అయితే శ్రీనివాస్ ప్రసాద్‌తో పెళ్లి, పిల్లలు ఎందుకు ప్లాన్ చేసుకోలేదనే వ్యక్తిగత విషయాలను విజయశాంతి ఫస్ట్ టైమ్ షేర్ చేసుకున్న విషయాలు 'సాక్షి'కి స్పెషల్.
- బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ ఫస్ట్ మ్యారేజ్, సెకండ్ మ్యారేజ్ గురించి, రెండు పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఓ సెలబ్రిటీగా సమాజానికి అతను ఇచ్చే సందేశం ఏంటి? అనే యాంగిల్ నుంచి చేసిన ఇంటర్వ్యూ ఓ హైలైట్.
- మమతా మోహన్‌దాస్ కేన్సర్ బారిన పడటం, రిలాప్స్ అయ్యాక పంచుకున్న విశేషాలు మనకు స్పెషల్. కేన్సర్ బారినపడ్డవారికి ఆత్మస్థైర్యం ముఖ్యం అనే యాంగిల్‌లో సాగిన ఈ ఇంటర్వ్యూ ఓ ఇన్‌స్పిరేషన్.
- 'మిస్ ఆంధ్రప్రదేశ్' అనిపించుకుని సుమలత సోసోగా ఉన్న నటుడు అంబరీష్‌తో ప్రేమలో పడటానికి కారణం, పెళ్లి.. తదితర విషయాల్లో సుమలతతో ఓపెన్ టాక్. వివాహ బంధం పటిష్టంగా ఉండటానికి కారణం అందం కాదు.. మనసు, మంచితనం, జీవిత భాగస్వామిని అర్థం చేసుకోవడం అంటూ సుమలత చెప్పిన విషయాలు 'బ్యూటీ'కి ప్రాధాన్యం ఇచ్చి, జీవితాలు పాడు చేసుకుంటున్నవారికి ఓ మెసేజ్.
- సౌత్ బ్యూటీ విద్యాబాలన్ హిందీ ఇండస్ట్రీకి వెళ్లి, అక్కడ కూడా సౌతిండియన్‌లాగానే డ్రెస్ చేసుకోవడంతో ఆ కట్టుబొట్టుని బాలీవుడ్‌లో విమర్శించారు. 'మీరు మీలా ఉండండి. ఎవరి కోసమూ మారొద్దు. ఒకప్పుడు విమర్శించిన నోళ్లే ఇప్పుడు నన్ను ప్రశంసిస్తున్నాయి' అంటూ విద్యాబాలన్ ఇచ్చిన ఇంటర్వ్యూ.. 'ఇన్‌ఫీరియార్టీ కాంప్లెక్స్'కి గురయ్యేవారికి ఓ మంచి సందేశం.
- 'జస్ట్ లైక్ దట్' అని కాకుండా ఇలా 'థాట్ ప్రొవోకింగ్'గా సాగిన ఇంటర్వ్యూస్ రీడర్స్‌కి 'సండే స్పెషల్'.

సాక్షి సినిమా

లవ్ డాక్టర్



అల్లోపతికి, హోమియోపతికి, ఆయుర్వేదానికి అన్నింటికీ డాక్టర్లు ఉన్నారు. కాని యువతరాన్ని తరచూ సిక్ చేసి సతమతం చేసే లవ్‌కు డాక్టర్లు లేరు. తెలుగునాట 'లవ్ డాక్టర్' లేని లోటును సాక్షి ఫ్యామిలీ తీర్చింది. అమ్మాయిల డైలమాలు, అబ్బాయిల అయోమయాలు, బయటకు చెప్పుకోలేని ప్రేమ, బయటకు సరిగ్గా చెప్పని ప్రేమ, బయటకు చెప్పాక తిరస్కరణకు లోనైన ప్రేమ, కొన్నాళ్లు అంగీకారం పొంది ఆ తర్వాత దారి మార్చుకున్న ప్రేమ, అబ్బాయి ఉలకని పలకని ప్రేమ, అమ్మాయి మనసులో ఏముందో ఎప్పటికీ అర్థం కాని ప్రేమ... ఇవన్నీ ప్రశ్నల రూపంలో సాక్షికి వచ్చిపడుతుంటే బెదిరించి భయపెట్టే రీతిలో కాకుండా ఒక సరదా మిత్రుని సున్నితమైన సూచనగా సమాధానాలు నడిచే తీరు పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇలాంటి ఫీచర్ అదీ డైలీ ఫీచర్‌గా నడవడం తెలుగు దినపత్రికల్లో ఇదే ప్రథమం. ఈ సమాధానాలతో తెరిపిన పడినవాళ్లు, ఆత్మహత్యల ఆలోచనలు మార్చుకున్నవాళ్లు, ఆ సమాధానాలు తల్లిదండ్రులకు చూపి ప్రేమను ఒప్పించుకున్నవారు ఎందరో తిరిగి సాక్షికి ఆ సంగతి తెలిపి ఆశ్చర్యపరిచారు. అసలు సమస్యే వినకుండా కోప్పడే తల్లిదండ్రులు, తేలిగ్గా తీసుకునే స్నేహితులు ఉన్న అమ్మాయిలు, అబ్బాయిలు లవ్ డాక్టర్‌ను తమ ఆప్తుడిగా మార్చుకున్నారు. ఒక అన్నయ్యకు తమ సమస్యలు చెప్పుకున్నట్టు చెప్పుకున్నారు. తెలుగు ప్రేమావరణంలో లవ్ డాక్టర్ నిర్వర్తించిన బాధ్యత బాధ్యతాయుతమైనది. ఎంతో కీలకమైనది. ఈ శీర్షిక ఎవర్‌గ్రీన్‌గా గ్రీన్‌కలర్ స్ట్రిప్‌లో నేటికీ ప్రచురితమవుతూ పాఠకాదరణ పొందుతూనే ఉంది.

చెట్టు కథలు

'చెట్టు'– ఈ మాట వినగానే ప్రాణం లేచి వస్తుంది. జ్ఞాపకాలు ఊడలు పట్టుకుని ఊగుతాయి. చెట్టుతో జీవితం గడవని మనిషంటూ ఉంటాడా? అందుకే సాక్షి ఫ్యామిలీ 'చెట్టు కతలు' ఫీచర్‌ని పెట్టింది. చెట్టుతో పాఠకులకు ఉన్న అనుబంధాన్ని రాసి పంపమని చెప్పింది. ఇక చూసుకోండి. తాటి చెట్టు గెలలు పేజీల్లోకి వచ్చిపడ్డాయి. జామచెట్టు కాసిన ఫలాల మధుర రుచులు అక్షరాల రూపం దాల్చాయి. అరటి చెట్టు జ్ఞాపకం గురించి ఒకరు రాస్తే, రావిచెట్టుకు నమస్కారం పెడుతూ రోజెలా మొదలెట్టేవారో మరొకరు రాశారు. పెరట్లో మామిడిచెట్టు కాసిన పూతపూతా ఒకరికి జ్ఞాపకమొస్తే సపోటా చెట్టు చిమ్మిన పాలు మునివేళ్లకు వదలకుండా పట్టుకున్న అనుభవం మరొకరు పంచుకున్నారు. చెట్టు... పచ్చటి చెట్టు... మనకు నీడనిచ్చి, పండునిచ్చి, కలపనిచ్చి, ప్రాణవాయువునిచ్చిన చెట్టు చుట్టూ ఎన్ని జ్ఞాపకాలని? నిద్ర గన్నేరు చెట్టు, జీడిమామిడి చెట్టు, వేప, మర్రి... ఆఖరుకు తుమ్మచెట్టుతో ఉన్న అనుబంధం కూడా సాక్షి ఫ్యామిలీ పట్టుకోగలిగింది. 'చెట్టు కథలు' ఫీచర్



పెద్ద హిట్. అందరూ ముచ్చటపడి పోటీలు పడి మరీ రాశారు. పర్యావరణం మీద ప్రేమ ఆ విధంగా సాక్షి ఫ్యామిలీ కలిగించింది. విధ్వంసంపై ఏవగింపును కూడా పుట్టించగలిగింది. నాస్టాల్జియా ఎప్పుడూ మధురంగా ఉంటుంది. ఈ ఫీచర్ నాస్టాల్జియాను రికార్డు చేసింది కనుక ఒక కాలపు తెలుగువారి జీవితం కూడా ఈ చెట్టు కథల్లో ఇమిడిపోయింది. పచ్చటి ఫీచర్ ఇది. ఆకుపచ్చటి ఫీచర్.

టీ పాయ్




ఇద్దరు కలిస్తే సంభాషణ. నలుగురు కలిస్తే కబుర్లు. మరి ముగ్గురు కలిస్తే? ఆలోచన. తెలుగు దినపత్రికల్లో 'టీపాయ్' అనేది ఒక సరికొత్త ఆలోచన. ముగ్గురు సభ్యులు ప్రతివారం కలిసి కూర్చొని ఒక అంశం మీద పిచ్చాపాటి మాట్లాడే ఫీచర్ అది. కాని అవి పిచ్చాపాటి కబుర్లు కావు. ఆలోచన రేకెత్తించే భావధారలు. 'దేశంలో క్యూ సిస్టమ్', 'అద్దె ఇళ్లకు పెట్టే షరతులు', 'వంట పని ఎవరిది?', 'ఎంచుకునే స్వేచ్ఛ అబ్బాయికేనా?', 'ట్రాఫిక్'... ఇలా అనేక సమస్యలు, సంస్కారాలపై టీ పాయ్‌లో చర్చ జరిగింది. ముందే ప్రిపేర్ అయిన సంభాషణ కాదు కనుక వీటిలో ఒక స్వేచ్ఛ, నిరభ్యంతరమైన అభిప్రాయం కనిపించింది. ఇలా కూడా ఫీచర్ ఉంటుందా అని ఆశ్చర్యపరిచిన ఫీచర్ ఇది.

సాక్షి ఫ్యామిలీ

ఈ పాటకు ట్యూన్ తెలుసా?

'సాక్షి ఫ్యామిలీ' ఓయ్ అని పలికితే ఓయ్ అని పాఠకులు బదులిచ్చేలా చేసిన ఫీచర్ ఇది. రోజూ పాత, కొత్త సినిమాల పాటల్లోని ఒక పాట టెక్స్ట్ మొత్తం ఇస్తే దానిని చూసి, దాచుకుని, హమ్ చేసి, నలుగురు కూడినప్పుడు పాడుకోవడానికి డైరీలా చేసుకున్న పాఠకులు ఎంతమందో. దీనిని రాసింది ఫలానా వారా, పాడింది ఫలానా గాయకులా అని తెలుసుకొని ఒక పరిశోధన అంశంగా ఈ ఫీచర్‌ను పరిశీలించిన పాఠకులు ఎందరో. గాయనీ



గాయకుల, సంగీత దర్శకుల, గీత రచయితల పుట్టిన రోజు సందర్భాలలో ఇచ్చిన పాటలు ఆ సంగీతకారులను సంతోషపెట్టాయి. దివంగతులను స్మరించుకునేలా చేశాయి. 'తేటతేట తెలుగులా'... వంటి ఆత్రేయ పాటలను దాచుకున్న పాఠకులే 'నీ నవ్వుల తెల్లదనాన్ని నాగమల్లి అప్పడిగింది' వంటి చంద్రబోస్ పాటలను కూడా దాచుకున్నారు. రెహమాన్ 'మెంటల్ మదిలో', మిక్కీ జె.మేయర్ 'కళాశాలలో' వంటి పాటలు యువ పాఠకులను ఈ ఫీచర్ అంటిపెట్టుకునేలా చేశాయి. 'ఆరనీకుమా ఈ దీపం', 'నీ ఉండేదా కొండపై', 'దారి చూపిన దేవత'... వంటి పాటలు ఏ గృహిణి మాత్రం పాడుకోదు. సిరివెన్నెల, రామజోగయ్య, కందికొండ, గద్దర్, అనంత శ్రీరామ్, భాస్కరభట్ల... అందరి పాటలూ ఈ ఫీచర్‌లో వచ్చాయి. 'వై దిస్ కొలవరి' ఈ ఫీచర్‌లో వెరీ వెరీ ఫేవరేట్‌గా నిలిచింది. కీరవాణి 'అన్నమయ్య' చేసినా, దేవిశ్రీ 'మన్మథుడు' చేసినా ఆ పాటలు ఈ ఫీచర్‌లోనే దొరికాయి. రోజూ ఒక పాట... రోజూ ఒక కూనిరాగం... ఇది సాక్షి ఫ్యామిలీ మాత్రం తెచ్చిన సరాగం. ఈ పదేళ్లలో దాదాపు 3000 పాటలను అందించిన ఘనత సాక్షిది. వెల కట్టలేని బ్యాంక్. పాఠకులు పోగేసుకున్న విలువైన ఆస్తి.

రీఛార్జ్

'సున్నా'ను బండి చక్రంలా మార్చుకుని తిరిగి ప్రయాణం సాగించవచ్చని స్ఫూర్తి నింపేలా ప్రముఖుల అనుభవాలతో 'సాక్షి' ప్రవేశపెట్టిన ఈ ఫీచర్ ఒక పర్సనాలిటీ డెవలప్‌మెంట్ లెసన్‌గా మారి ఆదరణ పొందింది. చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన ఇళయరాజా, కలకత్తాలో ఉద్యోగం చేసుకుంటూ ఇలా ఉంటే చాలనుకునే అమితాబ్ బచ్చన్, యాక్టింగ్ రాని అందాల బొమ్మ మాత్రమే అని విమర్శలు ఎదుర్కొన్న ఐశ్వర్యారాయ్, ప్రాణాలు తీయగలిగే ప్రమాదాల అంచుకు వెళ్లిన అజిత్, తీవ్ర అనారోగ్యం వేధించిన విక్రమ్, పోలీసు కేసులను ఎదుర్కొని జైలులో క్షోభ అనుభవించిన సుమన్, ఒక దశలో సొంత ఇంటిని కూడా అమ్మాల్సి వచ్చే స్థితికి వెళ్లిన జగపతిబాబు... ఇలా ఎందరో 'జీరో' స్థితి ఎదురైనప్పుడు తిరిగి ఎలా రీఛార్జ్ అయ్యారో, జీవితం ముందుకు సాగిపోవడానికే తప్ప ఆగిపోవడానికి కాదు అని ఎలా నిరూపించారో ఈ ఫీచర్ చెప్పింది. అయినవాళ్లు ద్రోహం చేసినప్పుడు దాదాపు 30 కోట్ల అప్పుకు వెళ్లిన పూరి జగన్నాథ్ తాను తిరిగి గోడకు కొట్టిన బంతిలా ఎలా నిలబడ్డారో చెప్పిన రీఛార్జ్ కథనం వాడవాడలా ఎంతో చర్చకు దారి తీసింది. దాసరి నారాయణరావు, కైకాల సత్యనారాయణ, జయసుధ, రమాప్రభ, జేడీ చక్రవర్తి, కృష్ణవంశీ... ఇలా ఎందరో ఈ శీర్షికలో తమ అనుభవాలను పంచుకున్నారు. జీవితం ఆటుపోట్ల మయం. మన అనుభవాల నుంచే కాక ఎదుటివారి అనుభవాల నుంచి కూడా పాఠాలు నేర్చుకోవాలి. పదే పదే ఛార్జ్ కావాలి. ఆ స్ఫూర్తిని సజీవంగా ఉంచిన ఫీచర్, సాక్షి ఫ్యామిలీని రీఛార్జ్ చేసిన ఫీచర్ 'రీఛార్జ్'.



జెంటిల్‌మన్



మగవాడు మగవాడే. ఆకాశంలో స్త్రీకి మొత్తం వాటా ఇచ్చేశాడు. ఇక వేదికలన్నీ ఆమెవే, గొంతంతా ఆమెదే. మరి మగవాడికి లేవా ఫీలింగ్స్? వాడికి లేవా ఎమోషన్స్?

అదిగో, సరిగ్గా అలాంటి సమయంలో మగవాడికి కూడా ఒక స్పేస్ ఇచ్చింది 'సాక్షి–ఫ్యామిలీ'. మగవాడి అంతరంగాన్ని ప్రతి బుధవారం 'జెంటిల్‌మన్'గా పరిచింది. పురుషుల సమస్యలను నవ్విస్తూనే లోకం దృష్టికి తెచ్చింది.


'సంపాదించేది నేను – కాణీ లేదు', 'ఒకటో తారీఖు చక్రవర్తి', 'బ్యాచిలర్ ఓ మంచిమొగుడు', 'భార్యను మాయ చేయడం ఎలా?', 'ఏడ్చే మగవాడిని నమ్మొచ్చు'. 'లాగుకునేవాడే మగవాడు', 'గుర్రంలా నిద్రపోతున్న మగాడు', 'నిండు చంద్రుడికి జుట్టుంటుందా?', 'మనకేం తక్కువ? మనకెవడు ఎక్కువ?'... ఇలా పురుషుడి ఆలోచనా ప్రవాహాన్ని పేజీ మీదకు మళ్లించింది. మగవాడి ఆత్మవిశ్వాసాన్నీ, న్యూనతనూ, భయాల్నీ, బాధలనూ సున్నితంగా ఆవిష్కరించింది. 'మీరు మా ఇంట్లో ఉండి ఇవన్నీ గమనిస్తున్నారా?' అని 25 వారాల పాటు ప్రపంచంలోని తెలుగు మగవాళ్లు అనుకునేట్టు చేయగలిగింది.

అయితే, ఈ జెంటిల్‌మన్ మీసం మెలేస్తాడు, సింహాన్ని అనుకుంటాడు. అయినా దురుసైనవాడు కాదు, మర్యాద తెలీనివాడు కాదు, ప్రత్యేకించి స్త్రీ మీద ప్రతికూల భావన ఉన్నవాడు కాదు. అయినా స్త్రీని నిందిస్తాడు, ఉడికిస్తాడు, కవ్విస్తాడు, తన అన్ని సమస్యలకూ ఆమే మూలం అన్నట్టుగా కనబడతాడు. ఇది శ్రీరామదాసు శ్రీరాముణ్ని తిట్టినట్టుగా సాగిన ఫీచర్. స్త్రీని పురుషుడికీ, పురుషుడిని స్త్రీకీ మరింత అర్థం చేయించడానికి సాగిన కాలమ్. తెలుగు ఫీచర్ జర్నలిజంలో ఒక ట్రెండ్ సెట్టర్!

హోమ్ థియేటర్

పిల్లలు తడబడుతూ అడుగులు వేయడం కూడా ఎంతో ముచ్చటగా ఉంటుంది. అలాంటిది వారి ముద్దుమాటలు ఇంకెంత వినసొంపుగా ఉంటాయి! అలాగే, వారి అమాయక ప్రశ్నలు ఒక్కోసారి ఐన్‌స్టీన్‌ను మరిపిస్తాయి. అందుకే పిల్లల అచ్చిబుచ్చి మాటలనూ, అల్లరిగా కనబడే ప్రశ్నలనూ 'హోమ్ థియేటర్'గా సెలబ్రేట్ చేసింది 'సాక్షి–ఫన్‌డే'.

'బంగారు తొండ' అంటుందో పాప. 'పైనాపిల్ కిందాపిల్' అంటాడో బాబు. 'న్యాయమూర్తి=జడ్జే' అని చెబుతుందో బుజ్జి. 'నేటి బుచ్చినా దివక్కా?' అని అడుగుతుందో బుచ్చి. 'చందమామను కొరికి తిన్నదెవరు?' అని ఒక సందేహం. 'సూర్యుడు రాత్రి ఎక్కడికెళ్తాడు?' అని మరో అనుమానం. 'పెళ్లి ఫొటోలో ఎందుకు లేను?' అని ఒకరు. 'అమ్మ కడుపులోకి తమ్ముడు ఎలా దూరాడు?' అని మరొకరు. 'క్వీన్ అంటే రాణీ ఆంటీ' అని ఒక గడుగ్గాయి. 'పోస్ట్‌మ్యాన్‌లకు మన అడ్రసులన్నీ ఎలా తెలుస్తాయి?' అని ఇంకో వంకాయి. 'మా చిన్నదానికి జలుబు చేసింది', అని ఒక హింట్ ఇస్తూ ఎలా రాయాలో పెట్టిందే తడవు పాఠకుల నుంచి అనూహ్యమైన వెల్లువలా వారి బుడ్డోళ్ల కబుర్లు వచ్చి పడ్డాయి.



పిల్లల అరివీర కృత్యాలు ప్రతి ఆదివారం పేజీకి చక్కిలిగింతలు పెట్టాయి. కొత్త తల్లిదండ్రులైతే వారి పిల్లలను ఈ మాటల్లో చూసుకున్నారు. పాత అమ్మానాన్నలయితే ఒకప్పటి వారి పిల్లల బాల్యాన్ని తలుచుకున్నారు. అంతెందుకు, వారి బాల్యాన్ని సైతం అద్దంలోలా చూసుకున్నారు.

సుమారు మూడేళ్లపాటు ఈ ఇంటింటి బాలరామాయణానికి వేదికైంది ఫన్‌డే. దీనికి వాసు బొమ్మలు అదనపు అందాన్నిచ్చాయి.

సాక్షి ఫన్‌డే

రియాలిటీ చెక్

నిజంగా నిజం ఏమై వుంటుంది? దాన్ని పట్టుకోవడం సాధ్యమేనా?

హిజ్రాలతో మాట కలిపితే ఏమంటారు? సెక్స్ వర్కర్లను కదిలిస్తే ఏం చెబుతారు? ఒక కల్లు కాంపౌండ్లో జనం ఏం మాట్లాడుకుంటారు? ఒక ఎఫ్ఎం స్టేషన్లో జాకీలు ఎలా డ్యూటీ చేస్తారు? గాంధీ ఎమర్జెన్సీ వార్డులో డాక్టర్ల హడావుడి ఎలా ఉంటుంది? ఉస్మానియా మార్చురీలో జొబ్బుమనే ఈగలు ఏం అర్థం చేయిస్తాయి?



ఒక ఇరానీ హోటల్లో కూర్చుని, రైల్వే స్టేషన్లో తిరిగి, శ్మశానాన్ని చూసి, బిచ్చగాళ్లను విని, గుడిలో ఆహ్లాదపడి, బడిలో ఆలోచన చేసి, రాయాలన్న ఆలోచనే 'రియాలిటీ చెక్'. పీపుల్ అండ్ ప్లేసెస్. 'ఫన్‌డే'లో యాభై వారాలకు పైగా సాగిన కాలమ్. తర్వాతి వారం ఎక్కడికి వెళ్తున్నారని పాఠకులు కుశలంతో పాటు కుతూహలాన్ని కూడా ప్రదర్శించేలా ఆదరణ పొందిన ఫీచర్.

పార్కు, కోర్టు, జూ, చార్మినార్, గోల్కొండ కోట, చేపల మార్కెట్, పోలీస్ స్టేషన్, రాష్ట్రపతి నిలయం... ఇలా ప్రదేశాల్లో ఉన్న మనుషుల, మనుషులు ఉండే ప్రదేశాల వాస్తవ జీవితాన్ని, సాహిత్య విలువలు జోడించి, అంతర్గతంగా ఉన్న తత్వాన్ని విడమరిచి రెండు పేజీల్లో, వెయ్యి పదాల్లో చెప్పడం ఇందులోని హైలైట్.

పెసరే రామరసం



శ్రీరామనవమి వస్తే చలువ పందిళ్లు చల్లటి నీడనిస్తాయి.
మల్లెలు రాముని పాదాల చెంతకు చేరటానికి వికసిస్తాయి.
జగతి ఆ దివ్య జంట కల్యాణం కోసం సిద్ధమవుతుంది.
శుభ ఘడియలలో శుచితో నిండిన రుచికరమైన పదార్థాలు పండగ శోభను తెస్తాయి...
పెసర ప్రసాదం... పెసర చలువ చేసే పదార్థం...
రాముడి కోసం రామభక్తుల కోసం ఇవిగో నైవేద్యాలు...

పెసర పాయసం



కావలసినవి: పెసర పప్పు – అర కప్పు; **నీళ్లు** – ఒక కప్పు + ఒకటిన్నర కప్పులు; **పల్చటి కొబ్బరి పాలు** – అర కప్పు; **బెల్లం పొడి** – ముప్పావు కప్పు; **కొబ్బరి నూనె** – 2 టేబుల్ స్పూన్లు; **ఏలకుల పొడి** – అర టీ స్పూను; **జీడిపప్పు** – 25 గ్రా; **కిస్‌మిస్** – ఒక టేబుల్ స్పూను

తయారీ: కుకర్‌లో ఒకటిన్నర కప్పుల నీళ్లు పోయాలి ● ఒక గిన్నెలో పెసరపప్పు పోసి శుభ్రంగా కడిగి, ఒక కప్పు నీళ్లు జత చేసి ఉడికించి దింపేసి, చల్లారాక కొద్దిగా మెత్తగా అయ్యేలా మెదపాలి ● ముప్పావు కప్పు బెల్లం పొడి జత చేసి స్టౌ మీద ఉంచి బాగా కలపాలి ● అర కప్పు కొబ్బరి పాలు జత చేసి మరో మారు బాగా కలపాలి ● చిన్న బాణలిలో కొబ్బరి నూనె వేసి కాగాక జీడిపప్పులు వేయించి తీసేయాలి ● అదే బాణలిలో కిస్‌మిస్ వేసి వేయించి తీసేయాలి ● ఉడికిన పెసరపప్పు పాయసంలో వేయించిన జీడిపప్పులు, కిస్‌మిస్, ఏలకుల పొడి వేసి బాగా కలిపి అందించాలి.

పెసర ఢోక్లా



కావలసినవి: పెసర పప్పు – ఒక కప్పు; **అల్లం + పచ్చి మిర్చి ముద్ద** – టేబుల్ స్పూను; **నీళ్లు** – అర కప్పు; **కొత్తిమీర** – టేబుల్ స్పూను; **నూనె** – ఒక టేబుల్ స్పూను; **నిమ్మరసం** – ఒక టేబుల్ స్పూను; **ఉప్పు** – తగినంత; **నిమ్మ ఉప్పు** – టీ స్పూను. **పోపు కోసం.. నూనె** – 2 టేబుల్ స్పూన్లు; **ఆవాలు** – అర టీ స్పూను; **జీలకర్ర** – అర టీ స్పూను; **ఇంగువ** – చిటికెడు; **వేయించిన నువ్వులు** – టీ స్పూను; **కరివేపాకు** – రెండు రెమ్మలు **గార్నిషింగ్ కోసం... కొత్తిమీర తరుగు** – పావు కప్పు; **పచ్చి కొబ్బరి తురుము** – పావు కప్పు

తయారీ: ● పెసరపప్పుకి తగినన్ని నీళ్లు జత చేసి రెండుమూడు సార్లు బాగా కడిగి, నాలుగు గంటల పాటు నానబెట్టి, నీళ్లు ఒంపేయాలి ● కొత్తిమీర, అర కప్పు నీళ్లు జత చేసి, మిక్సీలో వేసి కొద్దిగా పలుకులా ఉండేలా మిక్సీ పట్టాలి. (మరీ ముద్దలా అవ్వకూడదు. మరీ పల్చగానూ, మరీ గట్టిగానూ కూడా ఉండకూడదు) ● ఒక పాత్రలో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, మరిగించాలి ● ఒక వెడల్పాటి పళ్లానికి కొద్దిగా నూనె పూసి పక్కన ఉంచాలి ● ఒక పాత్రలో అల్లం + పచ్చిమిర్చి ముద్ద, నూనె, నిమ్మరసం, ఉప్పు వేసి బాగా కలిపి, తయారుచేసి ఉంచుకున్న పెసరపిండి మిశ్రమాన్ని జత చేయాలి ● చివరగా నిమ్మ ఉప్పు జత చేసి బాగా కలిపి, నూనె రాసి ఉంచుకున్న పాత్రలో పోసి సమానంగా పరవాలి ● స్టౌ మీద మరుగుతున్న నీళ్ల పాత్రలో ఈ పళ్లెం ఉంచి, మూత పెట్టి, సుమారు పావుగంట అయ్యాక దింపేయాలి ● బాగా చల్లారాక బయటకు తీయాలి ● చిన్న బాణలిలో నూనె వేసి కాగాక ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి ● నువ్వులు జత చేసి మరోమారు కలియబెట్టాలి ● ఇంగువ, కరివేపాకు వేసి వేయించి బాగా కలపాలి ● రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు జత చేసి పోపు మిశ్రమాన్ని బాగా కలపాలి. ● ఈ మిశ్రమాన్ని తయారుచేసి ఉంచుకున్న ఢోక్లా మీద వేయాలి ● కొత్తిమీర, కొబ్బరి తురుములతో అలంకరించి అందించాలి.


పెసరపప్పు తడ్‌కా



కావలసినవి: పెసర పప్పు – ముప్పావు కప్పు; **ఉల్లి తరుగు** – పావు కప్పు; **టొమాటో తరుగు** – పావు కప్పు; **అల్లం తురుము** – అర టీ స్పూను; **మిరప కారం** – పావు టీ స్పూను; **పసుపు** – పావు టీ స్పూను; **నీళ్లు** – మూడు కప్పులు; **ఉప్పు** – తగినంత; **జీలకర్ర** – ఒక టీ స్పూను; **వెల్లుల్లి రెబ్బలు** – 5; **గరం మసాలా** – అర టీ స్పూను; **పచ్చి మిర్చి** – 2 (నిలువుగా మధ్యకు చీల్చాలి); **ఇంగువ** – చిటికెడు; **కొత్తిమీర** – కొద్దిగా; **నెయ్యి** – 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ● ఒక పాత్రలో పెసర పప్పు, ఉల్లి తరుగు, టొమాటో తరుగు, మూడు కప్పుల నీళ్లు పోసి కుకర్‌లో ఉంచి మూడు విజిల్స్ వచ్చాక దింపేయాలి ● విజిల్ తీసి, మిశ్రమం మరీ గట్టిగా ఉంటే, కొద్దిగా నీళ్లు, ఉప్పు జత చేసి పక్కన ఉంచాలి ● చిన్న బాణలిలో నెయ్యి వేసి స్టౌ మీద ఉంచి, కరిగాక జీలకర్ర వేసి వేయించాలి ● వెల్లుల్లి రెబ్బలు, పచ్చి మిర్చి, అల్లం తురుము, పసుపు జత చేసి, కొద్దిగా వేయించాలి ● గరం మసాలా పొడి, మిరప కారం, ఇంగువ జత చేసి కలిపి వెంటనే పెసరపప్పు తడ్కాలో వేసి కలపాలి ● కొత్తిమీరతో అలంకరించి అందించాలి.

పెసర బూరెలు



కావలసినవి: పెసర పప్పు – ఒక కప్పు; **బెల్లం పొడి** – ఒక కప్పు; **బియ్యం** – అర కప్పు; **మినప్పప్పు** – ఒక కప్పు; **నెయ్యి** – 2 టీ స్పూన్లు; **ఏలకుల పొడి** – ఒక టీ స్పూను; **ఉప్పు** – చిటికెడు; **ఎండు కొబ్బరి తురుము** – అర కప్పు; **నూనె** – డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ: ● ముందుగా ఒక పాత్రలో మినప్పప్పు, బియ్యం, వేసి సుమారు నాలుగు గంటలు నానబెట్టి, నీరు ఒంపేసి, మిక్సీలో వేసి, ఉప్పు జతచేసి మెత్తగా దోసెల పిండి మాదిరిగా రుబ్బి పక్కన ఉంచాలి ● పెసరపప్పుకి తగినన్ని నీళ్లు జత చేసి సుమారు గంటసేపు నానబెట్టి, నీళ్లు ఒంపేయాలి ● బాణలిలో తగినన్ని నీళ్లు పోసి మరిగించాక, పెసరపప్పు జత చేసి ఉడికించాక రంధ్రాలున్న గిన్నెలో పోసి నీళ్లు పోయేవరకు సుమారు ఐదు నిమిషాలు పక్కన ఉంచి, చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా చేసి పక్కన ఉంచాలి ● స్టౌ మీద బాణలి ఉంచి వేడయ్యాక, బెల్లం పొడి, పావు కప్పు నీళ్లు పోసి తీగ పాకం వచ్చేవరకు కలుపుతుండాలి ● కొద్దిగా నెయ్యి వేసి బాగా కలిపి, ఉడికించి ఉంచుకున్న పెసర పప్పు ముద్ద, యాలకుల పొడి, కొబ్బరి తురుము వేసి కలిపి, గడ్డ కట్టిన తరవాత దింపేయాలి ● కొద్దిగా చల్లారాక ఉండలుగా చేసి పక్కన ఉంచాలి ● బాణలిలో నూనె కాగాక, తయారుచేసి ఉంచుకున్న పెసర పూర్ణాలను మినప్పప్పు మిశ్రమంలో ముంచి బూరెల మాదిరిగా నూనెలో వేసి వేయించాలి ● దోరగా వేగిన తరవాత పేపర్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి ● కొద్దిగా చల్లారాక మధ్యకు కట్ చేసి, కాచిన నెయ్యి వేసి అందించాలి.

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

వెనకటికి ఓ రాజు గారు ఓ భటుణ్ణి పిలిచి –'నీకు గుర్రాన్ని బహూకరిస్తున్నాను నీ సేవకి మెచ్చి'– అన్నాట్ట. గుర్రం మీద ఇంటికి ఉత్సాహంగా వెళ్లి భార్యని పిలవగానే ఆమె –'వెర్రివాడా! ఇప్పటి వరకు కాలిమీద నడకతో ఊళ్లో పనినే చేస్తూండేవాడివి. ఇప్పుడు గుర్రం...

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

మిథునం
(మే 21 - జూన్ 20)

దగ్గర్లో మామిడిచెట్టు ఎక్కడుందో గమనించుకోండి. మామిడి తోరణాన్ని కట్టవలసిన సందర్భం ఉంది. కొనుక్కున్న ఇంటిలోనికి ప్రవేశం కావచ్చు... ఎదురు చూస్తున్న వివాహం కావచ్చు– కొత్త ఇంటికి శంకుస్థాపన.. ఏదైనా సరే! మీ ధర్మబద్ధమైన ప్రవర్తన, ఒకప్పుడు మీరు పడ్డ శ్రమ, నూరుడు రాయి మీద కత్తికి సానబట్టిన తీరులో కాలం మిమ్మల్ని...

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

ఒక నది మీద నావలో ప్రయాణిస్తుంటే, నావకింద ఉన్న నదిలోతు ఎంతుందో ఎలా తెలియదో, అలా, మీరు గలగలా ఎవరితోనైనా మాట్లాడుతూ, మీ పనుల్ని చకచకా చేసేసుకుంటూ వెళ్లిపోతుంటే, ఏ ఒక్కరికీ మీలో ఎంత మానసిక ఆందోళన ఉందో అర్థం కానే కాదు– అసలు ఆ దిశగా ఆలోచించ(లే)రు కూడా. అలా...

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

చేతికి ఐదు వేళ్లను ఇచ్చి ఉండడానికి కారణం – ఏ ఒక్కవేలితోనూ ఏ పనీ కాదనీ, ఒక వేలికి మరొక వేలు సహాయ సహకారాలనందించిన పక్షంలోనే ప్రతి పనీ సక్రమంగానూ శీఘ్రంగానూ ముగుస్తుందని. ఈ పోలిక ప్రకారం మీకు అదృష్ట కాలం నడుస్తోంది కాబట్టి – శని పీడ...

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

పాలని ఎంత శ్రద్ధగా పితికి తెచ్చినా, వాటిని కాచాల్సిన గిన్నెని సరిగా తోమని పక్షంలో పాలు మొత్తం విరిగిపోతాయి. దాంతో పక్కింటివారిని ప్రార్థించవలసి వస్తుంది పాలకోసం. అలాగే మీరు మానసికంగా ఎంత దృఢంగానూ ధైర్యంతోనూ ఉన్నప్పటికీ మీరు శారీరకంగా అనారోగ్యంగా ఉన్న పక్షంలో...

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

గరుడుడు కనిపిస్తే చాలు ఎలా పాములన్నీ భయంతో పారిపోతూ కన్నాల్లోకి దూరిపోతాయో, గట్టి గాలి మరింత వేగంగా వీస్తే ఎలా దిమ్మరించి కురవబోయిన మేఘాలన్నీ దూరంగా పరుగుపెట్టేస్తాయో, అలా ఉగాది వచ్చింతర్వాత ప్రధాన అనుకూల గ్రహాలన్నీ మీకు రాబోయే ప్రతికూలతలని నివారిస్తూ...

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

సినిమా
విజయవాడ
శనివారం
24-3-2018
సాక్షి ఫ్యామిలీ

టెంపర్ బంపర్


● రాశీ ఖన్నా


● విశాల్

రాశీఖన్నా వెరీ కూల్ గర్ల్. అయితే తన టెంపర్ చూపించడానికి రెడీ అయ్యారని సమాచారమ్. ఎందుకలా అంటే? సినిమా కోసం. ఎన్టీఆర్, కాజల్ జంటగా నటించిన 'టెంపర్' తమిళ రీమేక్‌లో రాశీని కథానాయికగా తీసుకోవాలనుకుంటున్నారట. విశాల్ హీరోగా నటించనున్న ఈ సినిమాకి మురుగదాస్ వద్ద 'స్పైడర్' చిత్రానికి దర్శకత్వ శాఖలో వర్క్ చేసిన వెంకట్ మోహన్ దర్శకత్వం వహించనున్నారట. వరుస విజయాలతో రాశీ ఖన్నా తెలుగులో దూసుకెళుతున్నారు. ఆల్రెడీ తమిళంలో మూడు సినిమాలు సైన్ చేశారు. ఇప్పుడు 'టెంపర్' చాన్స్. ఇది కచ్చితంగా బంపర్ ఆఫరే. ఎందుకంటే 'టెంపర్'లో హీరోయిన్ క్యారెక్టర్‌కి ప్రాధాన్యత ఉంది. యాక్ట్ చేయడానికి మంచి స్కోప్ ఉంటుంది. సో.. రాశీ ఖన్నా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ప్రస్తుతం ఈ బ్యూటీ అమలాపురంలో ఉన్నారు. నితిన్ హీరోగా రాశీఖన్నా, నందితా శ్వేత హీరోయిన్లుగా రూపొందుతోన్న 'శ్రీనివాస కల్యాణం' షూటింగ్ జరుగుతోందక్కడ. 'శతమానం భవతి' ఫేమ్ సతీష్ వేగేశ్న దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై 'దిల్' రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

లెక్క చెప్పాల్సిందే!

కథానాయిక తమన్నా చేతి నిండా క్యాష్ ఉంది. కానీ ఆ క్యాష్ ఆమెది కాదు. ఓన్లీ కౌంట్ చేయడమే ఆమె పని. పైగా పైవాళ్లకు లెక్క చెప్పాలి. ఇదేం జిమ్మిక్కు అంటే.. అవును బ్యాంక్ ఉద్యోగి అంటే అంతేగా మరి. శీను రామస్వామి దర్శకత్వంలో ఉదయనిధి స్టాలిన్, తమన్నా జంటగా రూపొందిన తమిళ చిత్రం 'కన్నే కలైమానే'. షూటింగ్ పూర్తైంది. ఈ సినిమాలో తమన్నా బ్యాంక్ ఉద్యోగి పాత్ర చేశారని కోలీవుడ్ టాక్. ఫస్ట్ లుక్‌ను శుక్రవారం విడుదల చేశారు. హీరో ఉదయ్‌ను స్కూటర్‌పై ఎక్కడికో తీసుకెళ్తున్నారు తమన్నా. వీళ్ల ప్రయాణం ఎక్కడికి అనేది సిల్వర్ స్క్రీన్‌పై చూడాల్సిందే. ''శీను రామసామి దర్శకత్వంలో నటించినందుకు ఆనందంగా ఉంది. నాలోని యాక్టింగ్ స్కిల్స్‌ను ఎక్స్‌ప్లోర్ చేయగలిగే క్యారెక్టర్‌ను ఈ సినిమాలో చేశాను. ఉదయనిధి స్టాలిన్ చాలా సెన్సిటివ్ యాక్టర్. కెమెరామేన్ జలంధర సార్ ఫుల్ ఎనర్జిటిక్‌గా ఉంటారు. ఆయన తీసిన విజువల్స్ సినిమాకు హైలైట్'' అని ఈ సినిమా జర్నీ గురించి పేర్కొన్నారు తమన్నా.


● తమన్నా, ఉదయనిధి స్టాలిన్


● 'భరత్ అనే నేను' చిత్రంలో మహేశ్‌బాబు

వినోదాల రాజుగాడు


● రాజ్‌తరుణ్, అమైరా దస్తూర్

రాజ్ తరుణ్, అమైరా దస్తూర్ జంటగా రూపొందుతోన్న చిత్రం 'రాజుగాడు'. సంజనారెడ్డిని దర్శకురాలిగా పరిచయం చేస్తూ ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ సినిమా మే 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా రామబ్రహ్మం సుంకర మాట్లాడుతూ –''రాజ్ తరుణ్ మా బ్యానర్‌లో చేస్తున్న నాలుగో చిత్రమిది. హిలేరియస్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. హీరో క్యారెక్టరైజేషన్, రాజేంద్రప్రసాద్‌గారి కామెడీ ప్రత్యేక ఆకర్షణలు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కి విశేషమైన స్పందన రావడంతో పాటు సినిమా మీద మంచి హైప్ క్రియేట్ అయింది. ఈ చిత్రాన్ని వేసవి కానుకగా మే 11న రిలీజ్ చేస్తున్నాం. త్వరలోనే ఆడియో విడుదల చేస్తాం. మా బ్యానర్‌లో 'రాజుగాడు' మరో హిట్ సినిమాగా నిలుస్తుందనే నమ్మకం ఉంది'' అన్నారు. నాగినీడు, రావురమేష్, పృథ్వీ, కృష్ణ భగవాన్, సుబ్బరాజు, రాజా రవీంద్ర, సితార, మీనాకుమారి, ప్రమోదిని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: బి.రాజశేఖర్, సంగీతం: గోపీ సుందర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కృష్ణ కిషోర్ గరికపాటి, సహ నిర్మాత: అజయ్ సుంకర–డా.లక్ష్మారెడ్డి.

డి టు డి

స్టెతస్కోప్ పట్టుకున్న చేతులు ఇప్పుడు స్టీరింగ్ పట్టుకున్నాయి. డాక్టర్ నుంచి డ్రైవర్‌గా గేరు మార్చాడు విజయ్ దేవరకొండ. టాక్సీ తిప్పుతూ డ్రైవర్‌లాగా మారారు. నూతన దర్శకుడు రాహుల్ సంక్రిత్యన్ డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ, ప్రియాంకా జవల్కర్ హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'టాక్సీవాలా'. యువీ క్రియేషన్స్, జీఏ2 బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్ టీజర్ వీడియోను 'ఫస్ట్ గేర్' పేరుతో రిలీజ్ చేశారు. మే 18న విడుదల కానున్న ఈ సినిమాకు సంగీతం: జాక్స్ బీజోయ్, కెమెరా: సుజిత్ సరంగ్, స్క్రీన్ ప్లే–డైలాగ్స్: సాయికుమార్ రెడ్డి, ప్రొడ్యూసర్: ఎస్.కె.యన్.


● విజయ్ దేవరకొండ

గెస్ట్ ఘోస్ట్

సమంత లీడ్ రోల్‌లో కన్నడ సూపర్ హిట్ 'యూ–టర్న్' చిత్రాన్ని ఆ చిత్రదర్శకుడు పవన్ కుమార్ తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో సమంత జర్నలిస్ట్‌గా కనిపించనున్నారు. ఇందులో ఘోస్ట్ క్యారెక్టర్ కోసం చిత్రబృందం భూమికను సెలెక్ట్ చేసినట్టు సమాచారం. సెకెండ్ ఇన్నింగ్స్‌లో వదిన, అక్క క్యారెక్టర్స్ చేస్తున్న భూమిక ఇప్పుడు దెయ్యంగా కనిపించనున్నారు. గెస్ట్ రోల్‌లో కొన్ని నిమిషాల ఘోస్ట్‌గా అప్పియరెన్స్ ఇవ్వనున్నారట భూమిక. తన క్యారెక్టర్ ఒక మేజర్ యాక్సిడెంట్ వల్ల చనిపోవడంతో దెయ్యంగా మారతారు. ఈ యాక్సిడెంట్ చుట్టూనే సినిమా కథ అంతా తిరుగుతుంది. ఈ కేసును ఇన్వెస్టిగేట్ చేసే పాత్రలో సమంత కనిపిస్తారు. సమంత్ పక్కన రాహుల్ రవీంద్రన్, పోలీస్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించనున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.


● భూమిక

31 ఏళ్లు... మొక్కలు


● మొక్కలు నాటుతూ...


● కంగనా రనౌత్

బర్త్‌డే వస్తుందంటే చాలు! ఎప్పుడు? ఎక్కడ? ఎవరితో సెలబ్రేట్ చేసుకోవాలో ప్లాన్ చేసుకోవడం సహజం. కొంత మంది మాత్రం సమ్‌థింగ్ డిఫరెంట్‌గా ఆలోచిస్తారు. వాళ్లలో కంగనా రనౌత్ ఒకరు. ఈవిడగారి రూటే సెపరేటు. ఎందుకంటే బర్త్‌డే సందర్భంగా ఆమె స్వయంగా గోతులు తవ్వారు. దేవుడా... ఏంటిది అనుకుంటున్నారా? ఆమె గోతులు తవ్వింది మంచి పనికే. మొక్కలు నాటడానికి. శుక్రవారం (మార్చి 23) కంగనా బర్త్‌డే. 31వ వసంతంలోకి అడుగుపెట్టారామె. అందుకే మనాలీలో ఉన్న తన ఇంటి చుట్టుపక్కల వారం రోజుల నుంచి 31 మొక్కలను నాటారు కంగనా. అంటే.. సంవత్సరానికో మొక్క అన్నట్లు లెక్క. విశేషం ఏంటంటే ప్రపంచ వాతావారణ శాస్త్ర దినోత్సవం కూడా మార్చి 23నే. సీన్ భలే కనెక్టైంది కదూ! బర్త్‌డే సందర్భంగా కంగనా మాట్లాడుతూ– ''ఈ బర్త్‌డే సందర్భంగా కొత్త నిర్ణయాలు తీసుకున్నాను. పియానో నేర్చుకోవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. ప్రస్తుతానికి ట్రైనర్ దగ్గర పాఠాలు వింటున్నా. మా ఇంట్లో మా అమ్మ కూరగాయలు పెంచుతారు. అలా గార్డెనింగ్ పట్ల నాకు ఇంట్రెస్ట్ మొదలైంది. అందుకే ఈ ఏడాది మొక్కలు నాటాను. గొయ్యి తవ్వి ఒక్కో మొక్క నాటడానికి అరగంటకుపైగా టైమ్ పట్టింది. అఫ్‌కోర్స్ ఇదొక స్ట్రెస్‌బస్టర్‌లా కూడా అనిపించింది. నా బర్త్‌డే సందర్భంగా టెంపుల్‌కి వెళ్లాను. ఫ్యామిలీ అంతా కలిసి లంచ్ చేశాం'' అన్నారు. కంగనా టైటిల్ రోల్లో వీరనారి ఝాన్సీ లక్ష్మీభాయ్ జీవితం ఆధారంగా క్రిష్ దర్శకత్వంలో రూపొందిన 'మణికర్ణిక: ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ' షూటింగ్ కంప్లీటైందని సమాచారం. ఆగస్టులో ఈ చిత్రం రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రకాశ్ కొవెలమూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మెంటల్ హై క్యా' చిత్రంతో బిజీగా ఉన్నారు కంగనా రనౌత్.

ఒక సినిమా రిలీజ్ కాకముందే...

జనరల్‌గా ఓ సినిమా విడుదలయ్యాకే తర్వాతి సినిమాలకు అవకాశం వస్తుంటుంది. ఏ కొందరి కథానాయికలకో తొలి సినిమా విడుదలవక ముందే తర్వాతి చిత్రాల్లో నటించే చాన్స్ వస్తుంది. ఇలాంటి అవకాశమే మాళవిక శర్మని వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. ప్రస్తుతం కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో రవితేజ హీరోగా 'నేల టిక్కెట్టు' సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో రవితేజకి జోడీగా నటిస్తున్నారు మాళవిక. తెలుగులో ఆమెకి ఇదే తొలి చిత్రం. ఆ సినిమా చిత్రీకరణలో ఉండగానే రామ్ హీరోగా రూపొందనున్న సినిమాలో కథానాయికగా చాన్స్ దక్కించుకున్నారట ఈ బ్యూటీ. 'గరుడవేగ' వంటి హిట్ చిత్రం తర్వాత ప్రవీణ్ సత్తారు ఓ అడ్వెంచరస్ సినిమా చేయనున్నారు. ఇందులో రామ్ హీరో. భవ్య క్రియేషన్స్ పతాకంపై ఆనంద్ ప్రసాద్ ఈ సినిమా నిర్మించనున్నారు. ఈ చిత్రంలో తొలుత కాజల్ అగర్వాల్ నటించనున్నారనే వార్తలు హల్‌చల్ చేశాయి. తాజాగా మాళవిక శర్మ పేరు తెరపైకి వచ్చింది.


● మాళవిక శర్మ

మంచి వినోదం


● సుజన్, తనీష్క్

సుజన్, తనీష్క్ హీరో హీరోయిన్లుగా చలపతి పువ్వుల దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'అప్పుడు–ఇప్పుడు'. యు.కె.ఫిలింస్ పతాకంపై ఉషారాణి కునుమూరి, విజయ రామకృష్ణ రాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకొని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ''ఫీల్ గుడ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమాను సమ్మర్‌లో రిలీజ్ చేయనున్నాం'' అని నిర్మాతలు పేర్కొన్నారు. శివాజీ రాజా, మాధవి, శ్రీనివాస్ పేరుపురెడ్డి తదితరులు నటించిన ఈ సినిమాకు కెమెరా: కల్యాణ్ సమి, సంగీతం: పద్మానావ్ భరద్వాజ్.

నవరసాలతో ప్రశ్నిస్తా



● అక్షిత, మనీష్‌బాబు, బాబీ

'క్షేమంగా వెళ్ళి లాభంగా రండి, మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు మా ఇంటికొస్తే ఏం తెస్తారు, టామి' వంటి చిత్రాలతో ప్రేక్షకులకు నవ్వులు పంచిన దర్శకుడు రాజా వన్నెంరెడ్డి. మనీష్‌బాబుని హీరోగా పరిచయం చేస్తూ తాజాగా ఆయన తెరకెక్కిస్తోన్న చిత్రం 'ప్రశ్నిస్తా'. అక్షిత కథానాయిక. బి.శేషుబాబు సమర్పణలో జనం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పి.సత్యారెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత కిరణ్ కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు బాబీ (కె.ఎస్.రవీంద్ర) క్లాప్ ఇచ్చారు. తొలి సన్నివేశానికి దర్శకుడు బి.గోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు. సత్యారెడ్డి మాట్లాడుతూ– ''మా అబ్బాయిని హీరోగా పరిచయం చేయాలని ఇరవై ఏళ్ల కిందట నా స్నేహితుడు రాజా వన్నెంరెడ్డిని కోరా. అది నా బాధ్యత అని చెప్పిన ఆయన ఈరోజు హీరోగా పరిచయం చేస్తున్నారు'' అన్నారు. రాజా వన్నెంరెడ్డి మాట్లాడుతూ– ''ఇండస్ట్రీ ఎప్పుడూ సక్సెస్ వెనకాలే ఉంటుంది. నా 'క్షేమంగావెళ్ళి లాభంగారండి' సినిమా విడుదలైన తర్వాత ఉదయం ఆరుగంటలకే ఎందరి నుంచో ఫోన్లు వచ్చేవి. సక్సెస్ లేనప్పుడు పరిస్థితి ఏంటో అందరికీ తెలిసిందే. నవరసాలతో కూడిన చిత్రమిది. మా గురువు దాసరిగారితో ఓ సినిమా తీద్దామనుకున్నా. ఆయన దేవుని వద్దకు వెళ్లిపోయారు. ఆయన ఎక్కడున్నా నాకు ఆశీర్వాదాలు ఉంటాయి'' అన్నారు. మనీష్‌బాబు, అక్షిత, సంగీత దర్శకుడు ప్రేమ్, రచయిత రాజేంద్రకుమార్, బి.వి.రెడ్డి పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: యోగి రెడ్డి, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: సతీష్ రెడ్డి, సహ నిర్మాతలు: కె.నారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి.

భారతీయ టెకీలకు ఆస్ట్రేలియా షాక్

457 వీసా పథకం రద్దు

- కొత్తగా షార్ట్ టర్మ్, మీడియం-లాంగ్ టర్మ్ వీసాలు
- ఇకపై ఆస్ట్రేలియాలో శాశ్వత నివాసం కష్టమే..



457 వీసాపై పనిచేస్తున్నవారు 99,033 కాగా వారిలో

భారతీయులు	- 19,400 (21.6%)
బ్రిటన్ వాసులు	- 16,800 (18.7%)
అమెరికన్లు	- 5,100 (5.7%)

మెల్‌బోర్న్: వరుసగా ఒక్కో దేశం భారతీయ టెకీలకు షాక్ మీద షాకిస్తున్నాయి. హెచ్–1బీ వీసా నిబంధనల్ని కఠినతరం చేసిన ట్రంప్ సర్కారు ఇప్పటికే భారతీయులకు చుక్కలు చూపిస్తుంటే.. తాజాగా ఆస్ట్రేలియాలో టర్న్‌బుల్ ప్రభుత్వం విదేశీ నిపుణులకు జారీచేసే 457 వీసా పథకాన్ని రద్దు చేసింది. భారతీయులు ఎక్కువగా లబ్ధిపొందుతున్న ఈ వీసా స్థానంలో కఠిన నిబంధనలతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై ఆస్ట్రేలియా వీసా పొందాలంటే ఇంగ్లిష్‌లో మంచి ప్రావీణ్యం, ఉద్యోగ నైపుణ్యం తప్పనిసరి. అమెరికా తరహాలోనే ఆస్ట్రేలియా కూడా తమ పౌరులకే తొలి ప్రాధాన్యం ఇచ్చేలా 'ఆస్ట్రేలియా ఫస్ట్' విధానాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా 457 వీసా పథకాన్ని రద్దు చేస్తామని గతేడాదే ఆస్ట్రేలియా ప్రధాని మాల్కం టర్న్‌బుల్ ప్రకటించారు. ఆ క్రమంలో 457 వీసాని రద్దు చేస్తూ.. దాని స్థానంలో టెంపరరీ స్కిల్ షార్టేజ్ (టీఎస్ఎస్) అనే కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. మార్చి 18 నుంచి ఈ కొత్త వీసా విధానం అమల్లోకి వచ్చింది. విదేశీ ఉద్యోగుల వల్ల స్థానికులకు అవకాశాలు దక్కడం లేదని కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో తాజా వీసా పథకాన్ని తెరపైకి తెచ్చారు. ఈ పరిణామం భారత్ టెకీలపై ప్రభావం చూపనుంది. ఇకపై ఆస్ట్రేలియాలో శాశ్వత నివాసం(పీఆర్) ఏర్పాటు చేసుకోవడం కష్టంగా మారనుంది.

21 శాతం భారతీయులే

నిపుణులైన ఆస్ట్రేలియన్లు అందుబాటులో లేకపోతే విదేశీ నిపుణుల్ని నాలుగేళ్ల పాటు నియమించుకునేందుకు 457 వీసాను ప్రవేశపెట్టారు. దీంతో చాలా మంది భారతీయ నిపుణులు ఆస్ట్రేలియా బాట పట్టారు. 2017 చివరి నాటికి ఈ వీసా కింద ఆ దేశంలో 90,033 మంది ఉంటే వారిలో అత్యధికులు భారతీయులే.

కొత్తగా షార్ట్, మీడియం-లాంగ్ టర్మ్ వీసాలు

కొత్తగా తీసుకొచ్చిన టెంపరరీ స్కిల్ షార్టేజ్ (టీఎస్ఎస్) వీసా విధానం ద్వారా ఆస్ట్రేలియాలో శాశ్వత నివాసం అంత సులభం కాదు. అంతేకాదు ఉద్యోగం రావడమే గగనంగా మారవచ్చు. రెండేళ్ల పాటు ఉద్యోగ అనుభవం, ఇంగ్లిష్‌లో అనర్గళంగా మాట్లాడగలగడం, ఎలాంటి నేరచరిత్ర లేకపోవడం వంటి అనేక మార్గదర్శకాల్ని తాజా పథకంలో పొందుపర్చారు. ఈ వీసాలో షార్ట్ టర్మ్, మీడియం-లాంగ్ టర్మ్ అని రెండు రకాలు ఉన్నాయి. షార్ట్ టర్మ్‌లో రెండేళ్లకు మాత్రమే వీసా జారీ చేస్తారు. మీడియం-లాంగ్ టర్మ్ విధానంలో నాలుగేళ్ల వరకు వీసా ఇస్తారు. అయితే షార్ట్ టర్మ్ వీసాదారులు శాశ్వత నివాసానికి అనర్హులని ఆస్ట్రేలియా వీసా సొల్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాన్ ఏంజెల్స్ చెప్పారు. లాంగ్ టర్మ్ వీసాపై మూడేళ్లు అక్కడ ఉన్నాకే శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కంప్యూటర్ నెట్‌వర్క్, సిస్టమ్ ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మీడియం, లాంగ్ టర్మ్ వీసాల కేటగిరీలోకి, సాఫ్ట్‌వేర్ టెస్టర్లు, హార్డ్‌వేర్ టెక్నీషియన్లు 'షార్ట్ టర్మ్' జాబితాలోకి వస్తారు.

కంపెనీలపై అదనపు ఆర్థిక భారం

కొత్త వీసా విధానం మేరకు విదేశీయుల్ని తీసుకునే కంపెనీ యాజమాన్యాలు ఆస్ట్రేలియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్లింగ్ ఫండ్‌కు నిధులివ్వాల్సి ఉంటుంది. స్కిల్లింగ్ ఆస్ట్రేలియా ఫండ్ బిల్లుపై ఆ దేశ పార్లమెంటులో చర్చ జరుగుతోంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే కంపెనీలు ఒక్కో విదేశీ ఉద్యోగి నామినేషన్ కోసం సంవత్సరానికి 1200 డాలర్లు(దాదాపు రూ. 76 వేలు) ఫండ్‌కి ఇవ్వాలి. నాలుగేళ్ల పాటు విదేశీ ఉద్యోగి కోసం దాదాపు రూ. 3 లక్షలు కంపెనీలు చెల్లించాల్సి వస్తుంది. అంత ఆర్థిక భారాన్ని చెల్లించేందుకు కంపెనీలు ముందుకు వస్తాయా అన్నది సందేహమే..

457 వీసా దుర్వినియోగం?

457 వీసాని 1990లో అమల్లోకి తీసుకొచ్చారు. మొదట్లో ఒకట్రెండు రంగాలకు చెందిన నిపుణులకే ఈ వీసా మంజూరుచేసేవారు. తర్వాత అన్ని రంగాల ఉద్యోగాలకు వర్తింపచేశారు. ఈ వీసా దుర్వినియోగమవుతోందని, నైపుణ్యం లేని వారికి అవకాశాలు ఇస్తున్నారని ఆరోపణలు పెరగడంతో స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలంటూ ఆస్ట్రేలియా ఫస్ట్ అన్న నినాదాన్ని ప్రభుత్వం తెరపైకి తెచ్చింది.



చిలీలోని అటకామా ఎడారిలో లభ్యమైన అస్థిపంజరం ఇది. కేవలం 6 అంగుళాల పొడవున్న ఈ అస్థిపంజరంలో దంతాలు, ఎముకలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయనీ, దీని వయసు 6 సంవత్సరాలు ఉండొచ్చని శాస్త్రవేత్తలు చెప్పారు. దీని డీఎన్‌ఏలో 9% మనుషుల డీఎన్‌ఏకు భిన్నంగా ఉంది.

లోక్‌పాల్ కోసం అన్నా హజారే నిరశన




న్యూఢిల్లీ: కేంద్రంలో లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. అవినీతికి వ్యతిరేకంగా హజారే ఏడేళ్ల కింద ఉద్యమం చేపట్టి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి, అప్పటి యూపీఏ ప్రభుత్వాన్ని కుదిపేయడం తెల్సిందే. రామ్‌లీలా మైదానంలో శుక్రవారం ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారు. అయితే ఈసారి ఆయన టార్గెట్‌గా ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కనిపిస్తోంది. కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్తలు ఏర్పాటు చేయాలని చాలా కాలం నుంచే అన్నా హజారే డిమాండ్ చేస్తున్నారు. అలాగే వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభాన్ని తొలగించేందుకు స్వామినాథన్ కమిషన్ నివేదికను అమలు చేయాలని కూడా ఆయన కోరుతున్నారు.

కార్తీకి ఢిల్లీ హైకోర్టు బెయిల్

న్యూఢిల్లీ: 'ఐఎన్‌ఎక్స్ మీడియా' అవినీతి కేసులో అరెస్టయిన కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కుమారుడు కార్తీకి ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.10 లక్షల పూచీకత్తు చూపాలని, ఒకవేళ దేశం విడిచి వెళ్లాల్సి వస్తే సీబీఐ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేస్తూ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. బెయిల్‌పై బయట ఉన్న సమయంలో ఆధారాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించింది. ఐఎన్‌ఎక్స్ మీడియా సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు రూ.4.5 కోట్లు లంచం తీసుకున్నారన్న ఆరోపణలతో ఫిబ్రవరి 28న కార్తీని సీబీఐ అరెస్టు చేసింది. ఆ మేరకు కోర్టు విధించిన 12 రోజుల జ్యుడీషియల్ కస్టడీ శనివారంతో ముగియనుంది.

ఎన్‌ఎస్‌ఏ మెక్‌మస్టర్‌పై ట్రంప్ వేటు



వాషింగ్టన్: జాతీయ భద్రతా సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ హెచ్‌ఆర్ మెక్‌మస్టర్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వేటు వేశారు. ఆయన స్థానంలో మాజీ రాయబారి జాన్ బోల్టన్‌కు బాధ్యతలు అప్పగించారు. 69 ఏళ్ల బోల్టన్‌ను జాతీయ భద్రతా సలహాదారుగా నియమిస్తున్నట్టు ట్రంప్ శుక్రవారం ట్వీటర్‌లో ప్రకటించారు. మెక్‌మస్టర్ అద్భుతంగా విధులు నిర్వర్తించారని, ఆయన ఎప్పటికీ తనకు స్నేహితునిగా ఉంటారని పేర్కొన్నారు. కాగా, బోల్టన్ ఏప్రిల్ 9న బాధ్యతలు స్వీకరించనున్నారు. మెక్‌మస్టర్‌కు ముందు పని చేసిన మైఖేల్ ఫ్లిన్‌ను.. అమెరికాలో రష్యా రాయబారి విషయంలో ఉపాధ్యక్షుడిని తప్పుదోవ పట్టించారనే ఆరోపణలపై గత ఏడాది ట్రంప్ తొలగించారు.

పాక్ డే పరేడ్‌లో భారత ఉన్నతాధికారులు

ఇస్లామాబాద్: భారత్, పాక్‌ల మధ్య సంబంధాలు క్షీణించిన సమయంలో ఓ సంచలనం చోటుచేసుకుంది. శుక్రవారం ఇక్కడ జరిగిన పాకిస్తాన్ డే సైనిక పరేడ్‌కు భారత్ దౌత్యవేత్తలు, సైనికాధికారులు హాజరయ్యారు. పరేడ్‌నకు భారత్ అధికారులను పిలవటం ఇదే తొలిసారి. భారత్ ఉన్నతాధికారులను పరేడ్‌నకు ఆహ్వానించాలన్న నిర్ణయం ఆర్మీ చీఫ్ జనరల్ బజ్వాదేనని తెలిపింది. భారత్‌తో చెలిమి కోరుకుంటున్నామని తెలిపేందుకు ఆయన ఈ మేరకు ముందడుగు వేశారని సైనిక వర్గాలు తెలిపాయి. పాక్‌లో భారత రాయబారి బిసారియా, డిప్యూటీ హైకమిషనర్ జేపీ సింగ్, రక్షణ, సైనిక సలహాదారు బ్రిగేడియర్ సంజయ్ విశ్వాస్ తదితరులు పరేడ్‌లో పాల్గొన్నారు. వీరంతా ఇక్కడి అధికారులు అందజేసిన '23 మార్చి పాకిస్తాన్ డే' అని ఉన్న టోపీలను ధరించి పరేడ్‌ను తిలకించారు. పరేడ్‌లో పాక్ అధ్యక్షుడు మమ్నూన్ భారత్‌పై నిప్పులు చెరిగారు. భారత్‌లోని పాక్ రాయబారి సొహైల్ గురువారం తిరిగి ఢిల్లీకి చేరుకున్నారు. దౌత్యాధికారులను భారత్ వేధిస్తోందంటూ హైకమిషనర్ మెహమూద్‌ను వారం క్రితం పాక్ వెనక్కి పిలిపించుకున్న విషయం తెలిసిందే.

కరణ్ థాపర్‌కు జీకే రెడ్డి పురస్కారం



మన్మోహన్ నుంచి అవార్డును అందుకుంటున్న కరణ్ థాపర్. చిత్రంలో సుబ్బరామిరెడ్డి, ఆనంద్‌శర్మ తదితరులు

సాక్షి ప్రతినిధి, న్యూఢిల్లీ: పాత్రికేయరంగంలో ఎనలేని కృషిచేసిన ప్రముఖ జర్నలిస్టు, టీవీ వ్యాఖ్యాత కరణ్ థాపర్‌ను జీకే రెడ్డి స్మారక అవార్డు వరించింది. రాజ్యసభ సభ్యుడు, జీకే రెడ్డి స్మారక అవార్డు వ్యవస్థాపకుడు టి.సుబ్బరామిరెడ్డి, టీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ చేతుల మీదుగా థాపర్ ఈ అవార్డును అందుకున్నారు. సుబ్బరామిరెడ్డి, అవార్డు కమిటీ చైర్మన్, మాజీ కేంద్రమంత్రి కరణ్ సింగ్, మాజీ కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అవార్డుతోపాటు ప్రశంసా పత్రం, రూ.5లక్షల నగదు అందజేశారు.

యూపీలో బీజేపీ ప్రతీకారం

రాజ్యసభ పోరులో కమలం తొమ్మిదో అభ్యర్థి విజయం

- ఒక స్థానాన్ని దక్కించుకున్న ఎస్పీ.. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి ఓటమి
- కర్ణాటకలో కాంగ్రెస్‌కు 3, బీజేపీకి ఒకటి
- బెంగాల్‌లో తృణమూల్, కాంగ్రెస్ కూటమి క్లీన్‌స్వీప్
- జార్ఖండ్‌లో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెరోసీటు
- తాజా ఫలితాలతో రాజ్యసభలో పెరిగిన బీజేపీ బలం



అరుణ్ జైట్లీ | అభిషేక్ సింఘ్వీ | జీవీఎల్ నరసింహారావు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఉత్తర ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. తొమ్మిదో అభ్యర్థిని బరిలోదింపి ప్రత్యర్థి ఎత్తులను చిత్తుచేస్తూ తన అభ్యర్థిని గెలిపించుకుంది. భారీగా క్రాస్ ఓటింగ్ జరగటంతోపాటు ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో ఎస్పీ, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థి విజయానికి గండికొట్టింది. మొన్నటి గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో జరిగిన పరాభవానికి ప్రతీకారం తీర్చుకుంది. మిగిలిన ఆరు రాష్ట్రాల్లోనూ అక్కడ అధికారంలో ఉన్న పార్టీలు మెజారిటీ స్థానాలు గెలుచుకున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ 3, బీజేపీ ఒక స్థానంలో, పశ్చిమబెంగాల్‌లో 4 స్థానాల్లో తృణమూల్, కాంగ్రెస్ ఒక సీటును, ఛత్తీస్‌గఢ్‌లోని ఏకైక స్థానాన్ని బీజేపీ గెలుచుకుంది. కేరళలో ఎల్డీఎఫ్ మద్దతుతో జేడీయూ అభ్యర్థి విజయం సాధించారు. తెలంగాణలోని మూడుసీట్లను టీఆర్ఎస్ గెల్చుకుంది. తాజా ఫలితాలతో రాజ్యసభలో ఎన్డీయే బలం 104కు చేరగా ఇందులో బీజేపీ ఖాతాలో 86 సీట్లున్నాయి. ఏప్రిల్ 2న ఖాళీ కానున్న మొత్తం 59 స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా.. ఇందులో 33 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో బీజేపీ 16 స్థానాలు గెలుచుకుంది. ఎన్నికలు జరిగిన 26 స్థానాల్లో బీజేపీ 12 చోట్ల గెలిచింది.

యూపీలో బీజేపీ జోరు

ఉత్తరప్రదేశ్‌లోని 10 రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 9 స్థానాలను కైవసం చేసుకోగా.. ఎస్పీ ఒక స్థానంలో గెలిచింది. ఎస్పీ మద్దతుతో బరిలో నిలిచిన బీఎస్పీ ఓటమిపాలైంది. ఎనిమిది మంది సభ్యులను గెలిపించుకునేందుకు అవసరమైన బలమే ఉన్నప్పటికీ.. విపక్షకూటమిని చీల్చేందుకు బీజేపీ 9వ అభ్యర్థిని బరిలోకి దించింది. దీంతో బీఎస్పీ, బీజేపీ 9వ అభ్యర్థి మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఓటింగ్ పూర్తయిన తర్వాత.. కౌంటింగ్ ముందు ఇద్దరు సభ్యుల తీరుపై ఎస్పీ, బీఎస్పీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. దీనిపై విచారణ జరిపిన ఈసీ.. ఓ బీఎస్పీ, ఓ బీజేపీ ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవని స్పష్టం చేసింది. ఒక్కొక్కటిగా ఫలితాలు వెలువడగా.. బీజేపీ అభ్యర్థులు కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ, పార్టీ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు సహా 8 మంది విజయం సాధించారు. ఎస్పీ తరపున జయాబచ్చన్ గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

అందరి అ'టెన్షన్'!

పదో అభ్యర్థి కౌంటింగ్ ఉత్కంఠను పెంచింది. బీజేపీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి అనిల్ కుమార్ అగర్వాల్, బీఎస్పీ అభ్యర్థి అంబేడ్కర్ మధ్య హోరాహోరీ పోరు కొనసాగింది. తొలి ప్రాధాన్య ఓట్లలో ఇద్దరు సభ్యులకూ సరిపోయేంత మెజారిటీ (37 ఓట్లు) రాకపోవటంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించాలని అధికారులు నిర్ణయించారు. అయితే వ్యూహాత్మకంగా తొలి 8 మంది అభ్యర్థులకు 39 మంది ఎమ్మెల్యేల చొప్పున ఓట్లను బీజేపీ వేయించింది. రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించాల్సి వచ్చినపుడు 8 మంది అభ్యర్థులకు అదనంగా పడిన తొలి ప్రాధాన్య ఓట్లను పరిగణనలోకి తీసుకోవటంతోపాటు.. రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించటంతో బీజేపీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించారు.

కమలానికి ఛత్తీస్'గఢ్'

ఛత్తీస్‌గఢ్‌లోని ఏకైక రాజ్యసభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో అధికార బీజేపీ అభ్యర్థి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సరోజ్ పాండే సునాయాసంగా విజయం సాధించారు. 90 మంది ఎమ్మెల్యేలున్న అసెంబ్లీలో 87 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 49 మంది బీజేపీ, ఒక స్వతంత్ర అభ్యర్థి, మరో బీఎస్పీ అభ్యర్థి సరోజ్ పాండేకు ఓటేశారు.

జార్ఖండ్‌లో చెరొకటి

జార్ఖండ్‌లో రెండు సీట్లకు ఎన్నికలు జరగగా ఒక సీటును బీజేపీ, మరో సీటును కాంగ్రెస్ గెలుచుకున్నాయి. 82 మంది ఎమ్మెల్యేలున్న అసెంబ్లీలో ఎన్డీయే కూటమికి 47 మంది మద్దతుంది. ఇక్కడ ఒక రాజ్యసభ సీటు గెలిచేందుకు 28 మంది సభ్యుల మద్దతు అవసరం. దీంతో బీజేపీ ఒక సీటును సునాయాసంగా గెలుచుకోగా.. రెండో స్థానానికి పోటీ చేసి ఓడిపోయింది.

మమతకే పశ్చిమబెంగాల్ జై

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో బలమైన పార్టీగా ఉన్న తృణమూల్ తాజా రాజ్యసభ ఎన్నికల్లో నాలుగు సీట్లను సునాయాసంగా గెలుచుకుంది. సరైన బలం లేకున్నా తృణమూల్ మద్దతుతో ఐదో అభ్యర్థిగా బరిలోకి దిగిన కాంగ్రెస్ (అభిషేక్ సింఘ్వీ) ఓ స్థానాన్ని కైవసం చేసుకుంది. 294 మంది ఎమ్మెల్యేలున్న అసెంబ్లీలో ఒక్కో రాజ్యసభ సభ్యుడు గెలిచేందుకు 49 ఓట్లు అవసరం. 42 మంది సభ్యులున్న కాంగ్రెస్‌కు మిగిలిన తృణమూల్ సభ్యులు మద్దతు తెలిపారు.

కర్ణాటకలో కాంగ్రెస్ హవా..

రాష్ట్రంలోని నాలుగు రాజ్యసభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మూడు స్థానాల్లో, బీజేపీ ఒక స్థానంలో గెలుపొందింది. జేడీఎస్ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో ఆ పార్టీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. మొత్తం 224 ఎమ్మెల్యేల్లో 188 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక్కో అభ్యర్థి విజయానికి 46 సీట్లు అవసరం కాగా.. బీజేపీ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్ 50 ఓట్లతో గెలిచారు. కాంగ్రెస్ మొదటి అభ్యర్థి ఎల్.హనుమంతయ్య 44 ఓట్లతో, రెండో అభ్యర్థి జీసీ చంద్రశేఖర్ 46 ఓట్లతో గెలుపొందగా, మూడో అభ్యర్థి నాసీర్ అహ్మద్ 42 ఓట్లతో గెలుపొందారు.

కేరళ జేడీయూదే..


రాజ్యసభకు కేరళనుంచి ఒక అభ్యర్థిని మాత్రమే పంపే అవకాశం ఉండగా.. ఇందుకు అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఎల్డీఎఫ్ నేరుగా తమ అభ్యర్థిని బరిలో దించనప్పటికీ.. జేడీయూ (శరద్‌యాదవ్ వర్గం) రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర కుమార్‌కు సంపూర్ణ మద్దతు తెలిపింది. 140 మంది ఎమ్మెల్యేలున్న రాష్ట్ర అసెంబ్లీ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యేందుకు 71 సభ్యుల మద్దతు అవసరం. అయితే అధికార వామపక్ష కూటమి మద్దతుతో వీరేంద్ర కుమార్ 89 ఓట్లు సంపాదించారు.

రాజ్యసభ ఎన్నికల ఫలితాలు (ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ, కేరళలో జేడీయూ ఒక్కోస్థానాన్ని గెల్చుకున్నాయి)

ఉత్తరప్రదేశ్ (10)		పశ్చిమబెంగాల్ (5)		కర్ణాటక (4)		జార్ఖండ్ (2)	
బీజేపీ	9	టీఎంసీ	4	కాంగ్రెస్	3	బీజేపీ	1
ఎస్పీ	1	కాంగ్రెస్	1	బీజేపీ	1	కాంగ్రెస్	1
బీఎస్పీ	0	వామపక్షాలు	0	జేడీఎస్	0		

ఫ్రాన్స్‌లో ఉగ్రదాడి

వేర్వేరు చోట్ల ఉగ్రకాల్పుల్లో ముగ్గురు మృతి



సూపర్‌మార్కెట్ వద్ద మోహరించిన పోలీసులు

పారిస్: అనుమానిత ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్రవాది ఒకరు ఫ్రాన్స్‌లో పేట్రేగిపోయాడు. ఒక్కరోజే మూడు చోట్ల దాడులకు పాల్పడి ముగ్గురిని బలిగొన్నాడు. తొలుత ఓ కారును హైజాక్ చేసి అందులో ప్రయాణిస్తున్న వ్యక్తిని చంపి డ్రైవర్‌ను గాయపరిచాడు. ఆ తరవాత జాగింగ్ చేస్తున్న పోలీసు అధికారిపై కాల్పులకు దిగాడు. ఆ తర్వాత ఓ సూపర్ మార్కెట్‌లోకి ప్రవేశించి కాల్పులకు ఒడిగట్టి ఇద్దరిని హత్య చేశాడు. మరికొందరిని బందీలుగా తీసుకుని సుమారు మూడు గంటల పాటు తీవ్ర కలకలం సృష్టించాడు. చివరకు పోలీసుల కాల్పుల్లో సూపర్ మార్కెట్‌లోనే హతమయ్యాడు. కార్కసోన్, దాని సమీపంలోని ట్రెబ్స్ పట్టణాల్లో శుక్రవారం ఉదయం ఐఎస్ సాయుధుడు ఈ వరస దాడులకు పాల్పడ్డాడు. నిందితుడు మొరాకో పౌరుడని విచారణాధికారులు గుర్తించారు. అతను ఉగ్రవాదుల వాచ్ లిస్టులో ఉన్నట్లు తెలిసింది. ఈ దాడులను తీవ్రమైనవిగానే పరిగణిస్తున్నామని ఫ్రాన్స్ ప్రధాని ప్రకటించారు. దుండగుడు ఐఎస్ కోసం పనిచేస్తున్నట్లు భావిస్తున్నామని అధికారులు తెలిపారు.

'టోటెం' ప్రమోటర్ల అరెస్టు

రూ. 1,394 కోట్ల మేర బ్యాంకుల్ని మోసగించారు: సీబీఐ

TOTEM Passion to Deliver

న్యూఢిల్లీ/చెన్నై: ఎనిమిది బ్యాంకుల కన్సార్టియంను రూ. 1,394 కోట్లమేర మోసగించిన కేసులో టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రమోటర్లు తొట్టెంపూడి సలలిత్, తొట్టెంపూడి కవితలను సీబీఐ శుక్రవారం అరెస్టు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీబీఐ తెలిపింది. టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఇచ్చిన రూ. 313.84 కోట్ల రుణాన్ని ఎగ్గొట్టారని, 2012లో ఆ రుణం నిరర్థక ఆస్తుల జాబితాలో చేరిందని యూబీఐ పేర్కొంది. రూ. 1394.84 కోట్ల మేర బ్యాంకుల కన్సార్టియంకు బకాయి పడిందని, వివిధ ప్రాజెక్టుల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని సొంత పనులకు నిధుల్ని దారి మళ్లించిందని సీబీఐ ఆరోపించింది.

డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్‌పై సీబీఐ కేసు

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(యూఐఐసీ)కి రూ. 30.54 కోట్ల మేర నష్టం కలిగించారన్న ఆరోపణలపై డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ లిమిటెడ్(డీసీహెచ్ఎల్), దాని చైర్మన్ వెంకటరామ్‌రెడ్డిలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ముంబైకి చెందిన కేర్ రేటింగ్ లిమిటెడ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కో లిమిటెడ్, ఇద్దరు యూఐఐసీ మాజీ ఉద్యోగులు బాల సుబ్రమణియన్, కుంజిల్‌వర్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది.

రూ. 445 కోట్ల మేర మోసం.. ఐడీబీఐ బ్యాంకు జీఎంపై కేసు

రుణగ్రహీతలతో కుమ్మక్కై ఐడీబీఐ బ్యాంకును రూ. 445.32 కోట్ల మేర మోసగించిన కేసులో ఆ బ్యాంకు మాజీ జనరల్ మేనేజర్ బట్టు రామారావుతో 30 మందిపై సీబీఐ కేసువేసింది. హైదరాబాద్‌లోని ఐడీబీఐ బషీర్‌బాగ్ బ్రాంచ్‌లో రామారావు పనిచేస్తున్న సమయంలో 2009–12లో కొందరు వ్యక్తులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పాటు సెక్యూరిటీ మొత్తాల్ని ఎక్కువగా చూపించి కిసాన్ క్రెడిట్ కార్డులు, రుణాల రూపంలో రూ. 192.98 కోట్లు పొందారు.

అనర్హతపై 'ఆప్' విజయం

20 మంది ఎమ్మెల్యేలకు ఊరటనిచ్చిన ఢిల్లీ హైకోర్టు

- సహజన్యాయాన్ని పాటించలేదంటూ ఈసీపై మండిపాటు
- 'లాభదాయక' కేసును పునఃసమీక్షించాలని ఆదేశం



హైకోర్టు తీర్పు తర్వాత ఢిల్లీలో ఆప్ ఎమ్మెల్యేల విజయ సంకేతం

న్యూఢిల్లీ: ఎమ్మెల్యేల లాభదాయక పదవుల కేసులో ఆప్ ఎమ్మెల్యేలకు ఊరట లభించింది. 20 మంది ఆప్ ఎమ్మెల్యేలపై విధించిన అనర్హతను రద్దుచేస్తూ కేసును మళ్లీ విచారించాలని ఎన్నికల సంఘాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హత నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం తీరును కోర్టు తప్పుబట్టింది. అనర్హతపై కేంద్రానికి ఈసీ చేసిన ప్రతిపాదనలను సహజ న్యాయాన్ని, ఎమ్మెల్యేల హక్కులను నీరుగార్చటంగా అభివర్ణించిన ధర్మాసనం.. వారిపై వేటువేసేముందు ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని చెప్పుకునే అవకాశం ఇవ్వకపోవటాన్ని తప్పుబట్టింది. తీర్పుపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు.

ఈసీపై కోర్టు మండిపాటు

'ఎన్నికల కమిషన్ జనవరి 19న ఆప్ ఎమ్మెల్యేల అనర్హతపై రాష్ట్రపతికి సిఫారసు చేసిన ఉద్దేశం చట్టాలను నీరుగార్చటమే. సహజ న్యాయ చట్టాలను అమలు చేయటంలో ఎన్నికలసంఘం విఫలమైంది' అని 79 పేజీల తీర్పులో కోర్టు స్పష్టం చేసింది. 'అనర్హతపై ఆప్ ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని భారత ఎన్నికల సంఘం విని, క్షుణ్ణంగా విచారించాలి. ఆ తర్వాత ప్రభుత్వంలో లాభదాయక పదవులు అంటే ఏమిటనే ముఖ్యమైన అంశాలపై నిర్ణయం తీసుకోవాలి. పార్లమెంటరీ సెక్రటరీలుగా పిటిషనర్లు (ఆప్ ఎమ్మెల్యేలు) అనుభవించిన లాభదాయక పదవులపై నిష్పాక్షికంగా పునఃసమీక్ష జరపాలి' అని ఎన్నికల సంఘాన్ని ఈసీ ఆదేశించింది.

మేం వదలబోం: కాంగ్రెస్

ఆప్ ఎమ్మెల్యేల అనర్హత విషయంలో ఎన్నికల సంఘం వద్ద తమ పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ తెలిపింది. 'లాభదాయక పదవులపై మా పోరాటం కొనసాగుతుంది. హైకోర్టు వీరు తప్పుచేయలేదని నిర్ధారించలేదు. ఎమ్మెల్యేల వాదన వినలేదనే అంశంపై సామాజిక న్యాయం జరగలేదని మాత్రమే అభిప్రాయపడింది' అని ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ మాకెన్ పేర్కొన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో ఆ 20 మంది ఎమ్మెల్యేలు బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యేందుకు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాంనివాస్ అనుమతించారు.

అసలు వివాదమేంటి?

ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం 2015 మార్చిలో 20 మంది ఎమ్మెల్యేలను పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించింది. ఎమ్మెల్యేలుగా వేతనం తీసుకుంటూనే పార్లమెంటు సెక్రటరీలుగా లాభం పొందే పదవులను అనుభవించటంపై బీజేపీ, కాంగ్రెస్ కోర్టును ఆశ్రయించాయి. 2016లో వీరి నియామకాలను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల సంఘం సూచన మేరకు రాష్ట్రపతి ఆదేశాలతో ఈ 20 మందిని కేంద్రం అనర్హులుగా ప్రకటించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై స్టే విధించాలంటూ ఆప్ ఎమ్మెల్యేలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం సున్నితంగా తిరస్కరించింది. అయితే.. ఈ స్థానాల్లో తక్షణమే ఎన్నికలు నిర్వహించటం వంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఈసీకి సూచించింది.

యాంటీ బయోటిక్సే ప్రధాన శత్రువు

- వాటి వాడకం నుంచి బయటపడాలి
- ఏపీ ఫిష్‌టెక్–2018 సదస్సులో నిపుణుల సూచన



సదస్సులో మాట్లాడుతున్న పద్మనాభం

సాక్షి, విశాఖపట్నం: ఆక్వా సాగులో విచ్చలవిడిగా వినియోగిస్తున్న యాంటీ బయోటిక్సే ప్రధాన శత్రువుగా మారాయని, వాటి వాడకాన్ని పూర్తిగా మానుకోవాలని ఆక్వా రైతులకు నిపుణులు సూచించారు. యాంటీ బయోటిక్స్ వినియోగంతో పెరిగిన చేపలు, రొయ్యలపై విదేశాల్లో నిషేధం ఉందన్నారు. ఆక్వా సాగులో ఆధునిక సేంద్రియ పద్ధతులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఆర్థికంగా వృద్ధి సాధించాలని రైతులకు సూచించారు. శుక్రవారం విశాఖలో ఏపీ ఫిష్‌టెక్–2018 సదస్సు జరిగింది. 'భారత మత్స్య పరిశ్రమ, ఆక్వా కల్చర్ రంగంలో అవకాశాలు–ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై చర్చ నిర్వహించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ–కొచ్చి) డైరెక్టర్, సొసైటీ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ ఇండియా అధ్యక్షుడు సి.రవిశంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధీనంలోని సీఐఎఫ్‌టీ, సీఎంఎఫ్‌ఆర్‌ఐ, సీఐఎఫ్‌ఏ, సీఐబీఏ వంటి పరిశోధనా సంస్థలు మత్స్యరంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాయని చెప్పారు. సీఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వి.పద్మనాభం మాట్లాడుతూ మత్స్య పరిశ్రమకు వ్యవసాయ హోదానిచ్చి ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. భువనేశ్వర్ ఐకార్ డైరెక్టర్ జేకే సుందర్‌రాయ్ మాట్లాడుతూ ఆక్వా రైతులు సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శంకరరావు, విశాఖ సీఐఎఫ్‌టీ సైంటిస్ట్ ఇన్‌చార్జి రఘుప్రకాష్, సీఎంఎఫ్‌ఆర్‌ఐ సైంటిస్ట్ ఇన్‌చార్జి సుభదీప్‌ఘోష్, కొచ్చి సీఐఎఫ్‌టీ విభాగాధిపతి ఏఏ జైనుద్దీన్ పాల్గొన్నారు.

'బాలల కమిషన్' కార్యాలయం ప్రారంభం

సాక్షి, అమరావతి: బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర కార్యాలయాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత శుక్రవారం సాయంత్రం విజయవాడలోని మధురానగర్‌లో ప్రారంభించారు. నాలుగేళ్లుగా కార్యాలయం లేకుండానే కార్యకలాపాలు సాగాయి. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ.. బాల్య వివాహాలపై టోల్‌ఫ్రీ నంబరు 1098కి సమాచారం అందించాలన్నారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన బ్రోచర్లు, సీడీలను మంత్రి ఆవిష్కరించారు.

ఏయూ ఆర్‌సెట్ ఫలితాల విడుదల

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధన ప్రవేశాలకు నిర్వహించిన ఆర్‌సెట్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్‌లో ఫలితాలను పొందుపరిచారు. పూర్తి సమాచారం కోసం www.audoa.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

దేశంలో బీజేపీని నమ్మే పరిస్థితి లేదు: సోమిరెడ్డి

సాక్షి, అమరావతి: మోదీ, షా ద్వయం వచ్చాక మిత్ర ధర్మం అర్థం మారిపోయిందని, ఇక దేశంలో ఒక్క ప్రాంతీయ పార్టీ కూడా బీజేపీని నమ్మే పరిస్థితి లేదని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. హోదా కంటే ప్యాకేజీలో ఎక్కువ ప్రయోజనం కల్పిస్తున్నామని చెబితే మిత్రధర్మం పాటించి, తమను నమ్మి భుజాన ఎత్తుకుంటే.. కేసులకు భయపడి హోదాను వదిలేసిందని ప్రతిపక్ష పార్టీ ఊరూవాడా ప్రచారం చేసిందన్నారు. కానీ ఆ సమయంలో ఒక్క బీజేపీ నాయకుడు కూడా తమకు అండగా నిలవకపోగా, ఇరు పార్టీల ఉమ్మడి శత్రువైన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రధాని అపాయింట్‌మెంట్ ఇచ్చి తమను ఘోరంగా అవమానించారన్నారు.

'ఎయిడెడ్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి'

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ప్రభుత్వ ఎయిడెడ్ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన అధ్యాపకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... జీవో నంబర్ 35ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

లైట్ మెట్రో రైలు ప్రాజెక్టుకు జంబో స్టీరింగ్ కమిటీ

సాక్షి, విజయవాడ: విజయవాడలో లైట్ మెట్రో రైలు మార్గాన్ని నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జంబో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. మీడియం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఇప్పటికే డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్(డీపీఆర్)ను సమర్పించగా, దీన్ని మార్చి లైట్ మెట్రో రైలు ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం డీపీఆర్‌ను తయారుచేసే బాధ్యతను ఫ్రాన్స్‌కు చెందిన మెసర్స్ శస్త్ర కన్సల్టెన్సీకి అప్పగించింది. ఈ కంపెనీ ఇచ్చిన నివేదికను పరిశీలించి రూట్ మ్యాప్‌ను ఖరారు చేసే బాధ్యతను జంబో కమిటీ స్వీకరించనుంది. మున్సిపల్ శాఖ మంత్రి చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్, ఎపీఎస్‌ఆర్టీసీ ఎండీ, కృష్ణా జిల్లా కలెక్టర్‌తో సహా 17 మంది సభ్యులు ఉంటారు. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

'గంట' సరిగా మోగిస్తేనే బడులు నడుస్తాయ్

విద్యాశాఖ పనితీరుపై శాసన మండలిలో సభ్యుల ధ్వజం

సాక్షి, అమరావతి: మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సరిగా గంట మోగిస్తేనే బడులు సక్రమంగా నడుస్తాయని, లేకపోతే అంతే సంగతులని పలువురు సభ్యులు వ్యాఖ్యానించారు. శాసన మండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు పి.శమంతకమణి, వై.శ్రీనివాసులురెడ్డి, వితపు బాలసుబ్రమణ్యం, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావులు మాట్లాడుతూ విద్యా నాణ్యతను మెరుగుపరిచేందుకు రాష్ట్రంలో ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం చేసినా అమలు చేయకపోవడం దారుణమన్నారు. బడికి వెళ్లని, మధ్యలో బడి మానేసిన, వలస వచ్చిన పిల్లలను హాస్టళ్లలో చేర్పించి విద్యాభ్యాసం చేయాల్సి ఉన్నా ఆ దిశగా దృష్టి సారించట్లేదన్నారు. రాష్ట్రంలో 2 లక్షల మందికిపైగా చదువుకోవాల్సిన పిల్లలు బడి బయట ఉన్నారన్నారు.

ధాన్యం రవాణాకోసం చార్జీల పేరిట కోట్లు స్వాహా

ధాన్యం సేకరణలో భాగంగా రవాణాకోసం ఇచ్చే చార్జీల పేరిట కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నారని సోము వీర్రాజు(బీజేపీ) పేర్కొన్నారు. మండలి ప్రశ్నోత్తరాల్లో మాట్లాడుతూ ఒక్కో జిల్లాలో రూ.30 నుంచి రూ.40 కోట్ల వరకు అవినీతికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉందని చెప్పారు.

పీజీ మెడికల్, డెంటల్ నోటిఫికేషన్ విడుదల

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): పీజీ మెడికల్ (డిగ్రీ/డిప్లొమా), ఎండీఎస్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో కన్వీనర్ కోటా సీట్లు పొందేందుకు ఈనెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందుబాటులో పెడుతున్నట్లు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ ఎస్.అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీలో ఎంబీబీఎస్/బీడీఎస్ చదివి, నీట్ (మెడికల్/ఎండీఎస్)లో నిర్దేశిత కటాఫ్ మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. నోటిఫికేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలకు, ఆన్‌లైన్ దరఖాస్తులకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లు http://appgmed.apntruhn.in,http://apmds.apntruhs.in, http://ntruhs.ap.nic.inలో పొందవచ్చు. దరఖాస్తులు ఈనెల 26వ తేదీ నుంచి 31వ తేదీ రాత్రి 8గంటలకు వరకు అందుబాటులో ఉంటాయి.


ద్రోణి, ఆవర్తనాలతో నేడు మేఘావృతం!

సాక్షి, విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంకకు ఆనుకుని శుక్రవారం ఆవర్తనం ఏర్పడింది. ఒడిశా నుంచి దక్షిణ తమిళనాడు వరకు కోస్తాంధ్ర, రాయలసీమల మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆవర్తన ప్రభావం రాష్ట్రంపై లేకున్నా ఉపరితల ద్రోణి ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్రలో రానున్న 24 గంటల్లో ఒకట్రెండు చోట్ల చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఉత్తర, దక్షిణ కోస్తాల్లో శనివారం కొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతం కానుందని తెలిపారు. ఆదివారం నాటికి ద్రోణి బలహీనపడనుండడంతో ఉష్ణోగ్రతల తీవ్రత పెరిగే వీలుంటుందని అంచనా వేస్తున్నారు.

జాతీయ పూల్‌తో భారీ నష్టం

- జాతీయ పూల్‌కు మనమిచ్చిన పీజీ వైద్య సీట్లు 428
- మనకు జాతీయ స్థాయి సీట్లొచ్చే అవకాశం 200 లోపే
- తీవ్ర నష్టం జరిగిందన్న ప్రభుత్వ వైద్యుల సంఘం

సాక్షి, అమరావతి: ఈ ఏడాది పీజీ వైద్యవిద్య సీట్లలో జాతీయ పూల్ కారణంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు భారీగా నష్టపోయారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ వైద్య విద్యా సంస్థల్లో తెలుగువారు సీట్లు సాధిస్తారని, జాతీయ పూల్‌లో చేరితే మరిన్ని సీట్లు వస్తాయని ఆశించిన చాలామందికి చేదు అనుభవం ఎదురైంది. నీట్– పీజీ పరీక్ష తొలిసారిగా రాయడం, మైనస్ మార్కులు ఉండటం వంటి కారణాలతో తెలుగు అభ్యర్థులు మంచి ర్యాంకులు సాధించలేకపోయారు. ఈ ఏడాది (2018) దేశవ్యాప్తంగా 1,28,917 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తే కేవలం 43 శాతం మందే అర్హత సాధించారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ప్రైవేటు వైద్య కళాశాలల యాజమాన్యాలు కటాఫ్ మార్కుల శాతాన్ని తగ్గించాలని, లేదంటే సీట్లు మిగిలిపోయే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశాయి.



మనం 428 సీట్లు ఇస్తే..

మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 856 సీట్లుంటే 50 శాతం సీట్లు జాతీయ పూల్‌కు ఇవ్వాలి. ఈ లెక్కన మొత్తం 428 సీట్లు జాతీయ పూల్‌కు వెళ్లాయి. మన అభ్యర్థులకు జాతీయ పూల్‌లో సీటు దక్కాలంటే కనీసం 5 వేల లోపు జాతీయ ర్యాంకు రావాలి. అయితే 5 వేల లోపు ర్యాంకులు సాధించినవారు కేవలం 200 మంది మాత్రమే ఉన్నారు. దీంతో 228 సీట్లు మనం కోల్పోయాం.

తీవ్ర నష్టం జరిగింది

ఈ ఏడాది జాతీయ పూల్‌కు వెళ్లడం వల్ల రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగింది. మనం అదనంగా తెచ్చుకోవాల్సిందిపోయి మనవే కోల్పోవాల్సిన పరిస్థితి. తెలంగాణలోనూ ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో రెండ్రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తాం. మన రాష్ట్ర విద్యార్థులకు అవగాహన లేనందున ఇలా సీట్లు కోల్పోవాల్సిన పరిస్థితి. పీజీ వైద్యసీట్ల విషయంలో జాతీయ పూల్‌కు వెళ్లడం హడావిడిగా చేసిన చర్య. దీంతోపాటు ఇన్‌సర్వీస్ కోటా అమలు విషయంలోనూ గ్రామీణ ప్రాంత వైద్యులకు చాలా నష్టం జరిగింది. వీటన్నిటిపైనా ఆందోళనకు సిద్ధమవుతున్నాం.

– డా.జయధీర్, కన్వీనర్, ప్రభుత్వ వైద్యుల సంఘం

ఒక పీజీ సీటుకు రూ.3 కోట్లు పైనే వ్యయం

ఒక ప్రభుత్వాస్పత్రిలో పీజీ వైద్య సీటు ఏర్పాటుకు రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకూ వ్యయం అవుతుంది. సడలించిన నిబంధనల ప్రకారం అయితే ముగ్గురు పీజీలకు ఒక ప్రొఫెసర్, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉండాలి. వీరితోపాటు ఒక యూనిట్‌లో నలుగురు పీజీలు ఉంటే ఆపరేషన్ థియేటర్, పది పడకలు, స్టాఫ్ నర్సులు, ఆపరేషన్ టెక్నీషియన్లు ఉండాలి. దీంతో పాటు ఇన్‌పేషెంట్లు, ఔట్‌పేషెంట్లు తగినంత మంది అవసరం. రాష్ట్రంలో రేడియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, గైనకాలజీ వంటి సబ్జెక్టుల్లో పీజీ వైద్య సీటు కావాలంటే కనీసం రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకూ అనధికారికంగా వసూలు చేస్తున్నారు. అది కూడా నీట్–పీజీలో ఉత్తీర్ణత సాధిస్తేనే.

అన్యాయం జరిగిందని టెట్ అభ్యర్థుల ఆందోళన



సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న అభ్యర్థులు

సాక్షి, అమరావతి బ్యూరో: టెట్ ఫలితాలతో అభ్యర్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం వివిధ జిల్లాలకు చెందిన సుమారు 40 మంది అభ్యర్థులు వెలగపూడిలోని సచివాలయానికి చేరుకుని ఆందోళనకు దిగారు. తాము రాసిన దానికి, వచ్చిన ఫలితాలకు పొంతన లేదని వాపోయారు. అధికారులకు మూడు రోజులుగా ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోకపోవడంతో కన్నీటిపర్యంతమయ్యారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వై.కవిత మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన 'కీ'ని చూసుకున్నప్పుడు 110 మార్కులు వస్తాయనుకుంటే.. 35 మార్కులే వచ్చాయంది. తాను రాసిన కోడ్ పేపర్‌ను వేరొక కోడ్ పేపర్ 'కీ'తో తుది మూల్యాంకనం చేయడంతోనే అర్హత సాధించలేకపోయానని విలపించింది. నెల్లూరు జిల్లాకు చెందిన కె.ప్రసాద్ మాట్లాడుతూ ఫైనల్ 'కీ'లో 105 మార్కులు వచ్చాయని.. కానీ, ఫలితాల్లో 68 మార్కులే వచ్చాయన్నాడు.

గుంటూరు జీజీహెచ్‌లో లైవ్ సర్జరీ

గుజరాత్ నుంచి వీక్షించిన విదేశీ వైద్యులు



గుంటూరు జీజీహెచ్‌లో లైవ్ సర్జరీ చేస్తున్న డాక్టర్ నరేంద్రరెడ్డి వైద్య బృందం

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో మొట్టమొదటిసారిగా మోకీళ్ల మార్పిడి ఆపరేషన్‌ను లైవ్ ద్వారా నిర్వహించారు. 'గోల్డెన్ నీ'తో నిర్వహించిన మోకీళ్ల మార్పిడి ఆపరేషన్ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమై 6 గంటల వరకు జరిగింది. గుజరాత్‌లో ఈ నెల 23 నుంచి 25 వరకు ఇంటర్నేషనల్ మాస్టర్ కోర్స్ పేరుతో మోకీళ్ల మార్పిడి ఆపరేషన్‌లలో వస్తున్న అత్యాధునిక వైద్య విధానాలను వైద్యులందరికీ తెలిపేందుకు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ఇందులో ఆపరేషన్‌లు చేసేందుకు దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల వైద్యులను ఎంపిక చేశారు. దక్షిణాదిలో గుంటూరు సాయిభాస్కర హాస్పిటల్‌కు లైవ్ ఆపరేషన్ చేసే అవకాశం లభించింది. గుంటూరు జీజీహెచ్‌లో సాయిభాస్కర ఆస్పత్రి అధినేత, మాస్టర్ కోర్స్ నిర్వాహకుడు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి మోకీళ్ల మార్పిడి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. అంతర్జాతీయ సదస్సుకు 23 దేశాలకు చెందిన ఆర్థోపెడిక్ సర్జన్లు హాజరై ఆపరేషన్ చేస్తున్న సమయంలో పలు సందేహాలను లేవనెత్తగా డాక్టర్ నరేంద్రరెడ్డి వాటిని నివృత్తి చేశారు.

స్త్రీ శిశు సంక్షేమ శాఖపై శీతకన్ను

- బడ్జెట్ కేటాయింపుల్లో చిన్నచూపు
- లెక్కలు చెప్పకపోవడంతో కేంద్రం నిధుల్లో కోత
- ఈ ఏడాది ప్రత్యేక పౌష్టికాహారానికి నిధులివ్వని రాష్ట్ర ప్రభుత్వం
- జీతాలు, ఇతర ఖర్చులకు సరిపోయేలా ఐసీడీఎస్‌కు నిధులు

పథకం పేరు	బడ్జెట్ కేటాయింపులు (రూ.కోట్లలో) 2017-18	2018-19
శిశు సంక్షేమం	16.80	10.31
మహిళా సంక్షేమం	9.70	7.87
ప్రత్యేక పౌష్టికాహారం	2.20	0.00
శిశు సదనాల నిర్మాణం	20.00	1.00
బేటీ బచావో బేటీ పడావో	0.51	0.30
సఖి	9.35	3.90
మహిళల పునరావాస సంక్షేమం	3.07	2.35

సాక్షి, అమరావతి: సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులే ఇందుకు నిదర్శనం. మరోపక్క గత సంవత్సరం కేంద్ర సహాయ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం సరైన లెక్కలు చెప్పకపోవడంతో ఈ సంవత్సరం కేంద్రం నుంచి తక్కువ నిధులు వచ్చాయి. మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ పథకాలకు కేంద్రం గత సంవత్సరం ఇచ్చిన నిధులు, ఈ సంవత్సరం ఇచ్చిన నిధులు పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తెలుస్తుంది. స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తుంది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం అసలు నిధులు ఖర్చు చేయడం లేదని స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి.

మాఇంటి మహాలక్ష్మికి నిధులే లేవు..

పౌష్టికాహార లోపంతో బాధపడే శిశువులు, గర్భిణిలు, బాలింతల కోసం ప్రత్యేక పౌష్టికాహార కార్యక్రమం కింద గత సంవత్సరం రూ. 2.20 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే ఈ సంవత్సరం ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. అయితే ఐసీడీఎస్ కేంద్రాలకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ నిధులు కేటాయించారు. జీతాలు, భవనాల నిర్మాణాలు, అద్దెలు, ఇతర అవసరాల కోసం ఖర్చులు పోను పౌష్టికాహారానికి నిధులు వచ్చేది చాలా తక్కువగా ఉంటుందని స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి. శిశు సంక్షేమానికి గత సంవత్సరం రూ. 16.80 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది దానిని రూ. 10.31 కోట్లకు తగ్గించారు.

సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకాల కోసం గత సంవత్సరం రూ. 20 కోట్లు ఇస్తే ఈ సంవత్సరం కేవలం ఒక కోటి రూపాయలు మాత్రమే కేటాయించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మాఇంటి మహాలక్ష్మి పథకానికి గత సంవత్సరం రూ. 15.40 కోట్లు కేటాయించారు. అయితే ఒక్క బాలిక పేరుతో కూడా డిపాజిట్‌లు చేయలేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. వచ్చిన దరఖాస్తులను పట్టించుకునే నాథుడే లేడు.

ఆ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల్లేవు..

జాతీయ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నిధులివ్వడం లేదు: మంత్రి గంటా

సాక్షి, అమరావతి: రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న ఏడు జాతీయ విద్యా సంస్థల్లో ఐదు సంస్థలను కేంద్రం మంజూరు చేసినప్పటికీ అవి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తరహాలో ఉన్నాయని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జాతీయ విద్యా సంస్థల స్థితిపై శుక్రవారం అసెంబ్లీలో జరిగిన లఘు చర్చపై మంత్రి సమాధానం ఇచ్చారు. ఐదు జాతీయ విద్యా సంస్థలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పక్కా క్యాంపస్‌ల నిర్మాణం చేపట్టడం లేదని, మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులపై ప్రభావం పడుతోందని ఆయన చెప్పారు. ఉదాహరణకు ఐఐఎం ఆంధ్రా యూనివర్సిటీలో ప్రారంభమయిందని, అయితే సరైన వసతులు లేకపోవడంతో అక్కడికి విద్యార్థులు రావడం లేదని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన స్థాయిలో నిధులను ఇవ్వడం లేదన్నారు. డీపీఆర్‌లు ఇవ్వలేదనే సాకును చూపడం సరికాదన్నారు. ప్రస్తుతం ఇస్తున్న నిధులను చూస్తుంటే ఈ విద్యా సంస్థలకు పూర్తిస్థాయి మౌలిక వసతులు, సిబ్బందికి నివాసాలు పూర్తికావడానికి 25 ఏళ్ల సమయం పట్టేలా ఉందని మంత్రి తెలిపారు. విద్యా సంస్థల కోసం రాష్ట్ర ప్రభుత్వం 3,508 ఎకరాలను ఇచ్చిందన్నారు.

ఇదేమైనా రియల్ ఎస్టేట్ కంపెనీయా?

భూములిచ్చామని, నిధులివ్వడం లేదంటూ రాష్ట్ర సర్కారు చేస్తున్న వ్యాఖ్యలపై బీజేపీ సభ్యుడు ఆకుల సత్యనారాయణ మండిపడ్డారు. ఇదేమైనా రియల్ ఎస్టేట్ కంపెనీయా అంటూ ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. విశాఖలో ఐఐఎంకు ఈ నెల 8వ తేదీన భూములు ఇస్తూ జీవో ఇచ్చారని, మరో పక్క కొన్ని విద్యా సంస్థలకు వివాదాలతో కూడిన భూములను ఇచ్చారని, అలాగే డీపీఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేదని, ఇవేమీ చేయకుండా కేంద్రం నిధులు ఇవ్వలేదనడం సరికాదన్నారు. త్వరలోనే సెంట్రల్, గిరిజన యూనివర్సిటీలను మంజూరు చేస్తామని తెలిపారు. వివాదాలు లేని భూములు అప్పగించకుండా కేంద్రం ఎలా టెండర్లను పిలుస్తుందని ఆయన నిలదీశారు. బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ.. 2019 ఎన్నికల లోపే జాతీయ విద్యాసంస్థలన్నింటికీ పక్కా భవనాల నిర్మాణాన్ని కేంద్రంపూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో గెలిచి ఇక్కడకు వస్తారా అంటూ అధికార సభ్యులు పేర్కొన్నారు. దీనిపై రాజు తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే ఇప్పుడే రాజీనామా చేస్తాం.. మీరు(అధికార సభ్యులు) రాజీనామా చేయండి... ఎవరు ఇక్కడకు వస్తారో తేలిపోతుందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఎలా గెలిచారో ప్రపంచానికంతటికీ తెలిసి విస్తుపోయిందని రాజు అధికార పక్షానికి చురకలు అంటించారు.

26న శ్రీరామనవమి సెలవు

సాక్షి, అమరావతి: శ్రీరామనవమి పండుగ సెలవు ఈ నెల 26వ తేదీకి మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొదట ఈ నెల 25న శ్రీరామనవమి పండుగగా పేర్కొంటూ ప్రభుత్వం ఆరోజును సెలవు దినంగా ప్రకటించింది. అయితే, 25న నవమితో పాటు అష్టమి కలిసి రావడంతో ఆ రోజు సీతారాముల కల్యాణం నిర్వహించడం ఆగమ శాస్త్రాల ప్రకారం శుభం కాదన్న పండితుల సూచన మేరకు దేవదాయ శాఖ కమిషనర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పండుగ సెలవును 26వ తేదీకి మార్చుతూ ప్రభుత్వ కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. 26న సాధారణ సెలవుదినంతో పాటు కేంద్ర ప్రభుత్వ చట్టం నెగోషబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్ట ప్రకారం కూడ సెలవుదినం అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

జీవో నంబర్ 35ను రద్దు చేయాలి

- అన్‌ఎయిడెడ్ ఉపాధ్యాయుల యూనియన్ డిమాండ్
- అసెంబ్లీ ముట్టడికి యత్నించిన లెక్చరర్ల అరెస్ట్

సచివాలయం (తుళ్లూరురూరల్): రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు బోధన, బోధనేతర సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసే ఉన్న జీవోను రద్దు చేయాలని ఏపీ అన్‌ఎయిడెడ్ బోధన, బోధనేతర ఉపాధ్యాయుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దిద్దె అంబేడ్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం అన్ని జిల్లాల నుంచి కాంట్రాక్ట్ లెక్చరర్లు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలివచ్చారు. అసెంబ్లీ ప్రాంతానికి చేరుకున్న 140 మందిని తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లలకు తరలించారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన ఉపాధ్యాయులు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. జీవో నంబర్ 35ను రద్దు చేసి కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులర్ చేస్తూ అమల్లో ఉన్న జీవో నంబర్ 328ను పొడిగించాలన్నారు.

అసెంబ్లీ ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో ఉంది: శాసనసభ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ 30 యాక్ట్, 144 సెక్షన్‌లు అమలవుతున్నాయి. వెలగపూడి ప్రాంతంలో ధర్నాలు, నిరసనలు, ముట్టడులు చేయడం నేరం.

– సుధాకరరావు, తుళ్లూరు సీఐ

శ్రమ దోపిడీ జరుగుతోంది: రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల యాజమాన్యాలు ఆయా కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది శ్రమను దోపిడి చేస్తున్నాయి. ఎక్కువ పని చేయించుకుని తక్కువ వేతనాలు ఇస్తున్నారు. యాజమాన్యాలు ఇచ్చే రూ. 5 వేలతో కుటుంబాలను ఎలా పోషించాలి.

– దిద్దె అంబేడ్కర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

ఈశాన్య రాష్ట్రాలపై అంత ప్రేమెందుకు?

కేంద్రానికి ఆర్థిక మంత్రి యనమల ప్రశ్న

సాక్షి, అమరావతి: కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల్లో కోత విధిస్తూ ఈశాన్య రాష్ట్రాలకు రూ.3 వేల కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించడం దారుణమని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలపై ఎనలేని ప్రేమ ఎందుకని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఏపీపై చిన్నచూపు చూడడం దారుణమన్నారు. ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధి నిధులు ఇచ్చి.. పీఎంవో అనుమతి లేదంటూ రూ.350 కోట్లు వెనక్కి తీసుకోవడం, అలాగే పోలవరానికి కేటాయించిన రూ.1,400 కోట్లలో రూ.300 కోట్లు కోత విధించడం అన్యాయమని యనమల పేర్కొన్నారు.

సుదీర్ఘ ప్రసంగాలు కుదరదు..

అసెంబ్లీలో శాసనసభ్యులు సుదీర్ఘ ప్రసంగాలు ఇవ్వడం మానుకోవాలని మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పంచాయితీరాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ మాట్లాడిన తర్వాత ఆయనను పొగడ్తలతో ముంచెత్తుతూ మాట్లాడుతున్న సభ్యులను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోజూ సాయంత్రం వరకూ సభ జరగడం కుదరదని, క్లుప్తంగా మాట్లాడి ముగించాలని హితవుపలికారు.

పాఠశాల విద్యా శాఖ నిలువుదోపిడీ

- టెట్ అభ్యర్థుల నుంచి ఆన్సర్‌షీట్ పేరిట రూ.200 చొప్పున వసూలు
- ప్రైవేట్ ఐటీ సంస్థతో విద్యాశాఖ లాలూచీ
- ఇప్పటికే పరీక్ష ఫీజు పేరిట రూ.22.35 కోట్లు దండుకున్న వైనం

సాక్షి, అమరావతి: నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకపోగా పరీక్ష ఫీజుల పేరిట ప్రభుత్వం వారిని నిలువుదోపిడీ చేస్తోంది. ఇటీవల నిర్వహించిన టెట్ ఆన్‌లైన్ పరీక్ష బాధ్యతలను ఒక ప్రైవేటు ఐటీ కంపెనీకి అప్పగించింది. టెట్‌కు 4,46,833 మంది దరఖాస్తు చేయగా ఒక్కొక్కరి నుంచి పేపర్‌కు రూ.500 చొప్పున రూ.22.34 కోట్లు వసూలు చేసింది. నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీలతోపాటు నిరుద్యోగులకు మినహాయింపునివ్వాల్సి ఉన్నా ఇవ్వలేదు. తాజాగా టెట్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో పొరపాట్ల కారణంగా అనేక మంది అభ్యర్థుల మార్కులు తారుమారయ్యాయి. ఎక్కడ తప్పు జరిగిందో తెలియాలంటే రెస్పాన్స్ (ఆన్సర్) షీట్‌ను, ప్రైమరీ, ఫైనల్ కీని పరిశీలిస్తే కానీ అభ్యర్థులు చెప్పలేరు. ఆ ఆన్సర్‌షీట్ కావాల్సినవారు రూ.200 చొప్పున చెల్లించాలంటూ అధికారులు మెలికపెట్టారు. ఇది ప్రభుత్వం.. ప్రైవేటు ఐటీ సంస్థతో కుమ్మక్కై చేస్తున్న వ్యవహారమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఏపీపీఎస్సీ, ఎంసెట్‌లో ఉచితంగానే ఆన్సర్‌షీట్లు

వివిధ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న ఏపీపీఎస్సీ పరీక్ష ఫీజు రూ.80 మాత్రమే వసూలు చేస్తోంది. వివిధ కేటగిరీల అభ్యర్థులకు మినహాయింపూ ఉంది. ప్రాసెసింగ్ ఫీజుగా రూ.250 తీసుకుంటున్నారు. అభ్యర్థులకు వారి రెస్పాన్స్ షీట్లను ఎలాంటి రుసుము లేకుండా వారి ఈమెయిళ్లకు పంపిస్తోంది. అదేవిధంగా ఎంసెట్‌లో రెస్పాన్స్‌షీట్లను ఉచితంగానే వారి ఈమెయిళ్లకు పంపిస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ మాత్రం టెట్ పరీక్ష ఫీజును రూ.500 చొప్పున వసూలు చేసి ఇప్పుడు రెస్పాన్స్‌షీట్‌కు రూ.200 ఫీజు వసూలు చేయడం దారుణమనే విమర్శలు వస్తున్నాయి.

రెస్పాన్స్ షీట్‌తోపాటు ఆడిట్ ట్రయిల్ రిపోర్ట్ కూడా ఇస్తున్నాం

ఏపీపీఎస్సీ, ఎంసెట్ అధికారులు కేవలం రెస్పాన్స్ షీట్ మాత్రమే అభ్యర్థులకు ఇస్తాయి. తాము రెస్పాన్స్ షీట్‌తోపాటు ఆడిట్ ట్రయల్ రిపోర్టు కూడా ఇస్తాం. ఇది 45 నుంచి 50 పేజీల వరకు ఉంటుంది. అందుకే రూ.200 రుసుము వసూలు చేస్తున్నాం.

– కె. సంధ్యారాణి, పాఠశాల విద్యా శాఖ కమిషనర్

గతంలోనూ ప్రైవేటు సంస్థకు రూ.33 కోట్లు చెల్లింపు

ఈ ఏడాది 8, 9 తరగతుల సమ్మేటివ్–1 పరీక్షలను ఓఎమ్మార్ షీట్ల ద్వారా నిర్వహించేలా ఒక ప్రైవేటు సంస్థతో పాఠశాల విద్యా శాఖ ముద్రణ ఒప్పందం కుదుర్చుకుంది. అనేక లోపాలతో చాలా ఆలస్యంగా ఆ సంస్థ ఈ పత్రాలను ఇవ్వగా వాటిని విమానాల్లో తరలించి పరీక్షలు నిర్వహించారు. అనాలోచిత నిర్ణయంతో ఆ సంస్థకు ఏకంగా రూ.33 కోట్ల వరకు చెల్లించాల్సి వచ్చింది. జిల్లాల వారీగా ముద్రణ చేసి పంపిణీ చేయిస్తే అన్ని జిల్లాలకు కలిపి రూ.కోటికి మించి కాదని పాఠశాల విద్యాశాఖ వర్గాలే చెప్పాయి.

మూడు సీట్లూ గులాబీకే

రాజ్యసభ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ విజయం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికలు జరిగిన మూడు స్థానాల్లోనూ టీఆర్‌ఎస్ విజయం సాధించింది. శుక్రవారం జరిగిన ఈ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థులు జోగినపల్లి సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్యయాదవ్, బండా ప్రకాశ్ గెలుపొందారు. వీరిలో బండా ప్రకాశ్‌కు అత్యధికంగా 33 ఓట్లురాగా.. సంతోష్, లింగయ్యయాదవ్‌లకు 32 ఓట్ల చొప్పున పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌కు 10 ఓట్లు పడ్డాయి. దీంతో ముగ్గురు టీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొందినట్టుగా రిటర్నింగ్ అధికారి నర్సింహాచార్యులు ప్రకటించి, ధృవపత్రాలు అందజేశారు.

107 ఓట్లు మాత్రమే..


రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఇద్దరు సభ్యులు (కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్) ఇటీవల అనర్హత వేటుకు గురయ్యారు. దాంతో ఎన్నికల సంఘం మిగతా 117 సభ్యులను ఓటర్లుగా ప్రకటించగా.. 108 మంది ఓటు వేశారు. మొత్తంగా టీఆర్‌ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే ఈసారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీడీపీకి చెందిన ముగ్గురు (శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డితో పాటు ఆర్.కృష్ణయ్య, సండ్ర వెంకటవీరయ్య), బీజేపీకి చెందిన ఐదుగురు, సీపీఎం సభ్యుడు ఒకరు ఓటు వేయలేదు.

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా

సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
శనివారం 24-3-2018

స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులు.. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు నాణ్యమైన బోధన అందించేలా మానవ వనరులను తీర్చిదిద్దేందుకు ఉద్దేశించినవి. దేశవ్యాప్తంగా పలు ఇన్‌స్టిట్యూట్‌లు ఈ కోర్సులను అందిస్తున్నప్పటికీ... మైసూరులోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఏఐఐఎస్‌హెచ్) మాత్రం ప్రత్యేకంగా నిలుస్తోంది. తాజాగా 2018-19 సంవత్సరానికి ఏఐఐఎస్‌హెచ్ ప్రవేశ ప్రకటన వెలువడింది. ఈ నేపథ్యంలో ఆయా కోర్సుల వివరాలు, ప్రవేశ ప్రక్రియ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కథనం..



స్పెషల్ ఎడ్యుకేషన్.. @ ఏఐఐఎస్‌హెచ్

ఏఐఐఎస్‌హెచ్.. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1966లో ఏర్పాటైన అటానమస్ ఇన్‌స్టిట్యూట్. ప్రస్తుతం ఇక్కడ డిప్లొమా, పీజీ డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్నిటికి ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు ఖరారు చేస్తుండగా.. నిర్దేశిత అర్హత పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా మరికొన్ని కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి బోధన, పరిశోధన, ఎన్‌జీఓ విభాగాల్లో అవకాశాలు లభిస్తాయి.

ప్రవేశ పరీక్షతో కోర్సులు

బ్యాచిలర్ ఆఫ్ ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ



- **వ్యవధి:** నాలుగేళ్లు.
- **సీట్ల సంఖ్య:** 62.
- **అర్హత:** ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత. ఇంటర్/10+2 స్థాయిలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీల్లో ఏవైనా మూడు సబ్జెక్టులను తప్పనిసరిగా చదవాలి. జనరల్ అభ్యర్థులు 50 శాతం; ఎస్సీ/ఎస్టీలు 45 శాతం మార్కులు పొంది ఉండాలి. జాతీయ స్థాయి ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా ప్రవేశాలు ఖరారు చేస్తారు.

ఎంఎస్సీ-ఆడియాలజీ

- **వ్యవధి:** రెండేళ్లు (నాలుగు సెమిస్టర్లు).
- **సీట్ల సంఖ్య:** 36.
- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో బీఎస్సీ (స్పీచ్ అండ్ హియరింగ్) లేదా బీఏఎస్‌ఎల్‌పీ ఉత్తీర్ణత. ప్రవేశ పరీక్షలో పొందిన ర్యాంకు ఆధారంగా అడ్మిషన్ కల్పిస్తారు.

ఎంఎస్సీ (స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ)

- **వ్యవధి:** రెండేళ్లు (నాలుగు సెమిస్టర్లు).
- **సీట్ల సంఖ్య:** 36. • **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో బీఎస్సీ (స్పీచ్ అండ్ హియరింగ్) లేదా బీఏఎస్‌ఎల్‌పీ ఉత్తీర్ణత. ఎంట్రన్స్ టెస్ట్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు ఖరారు చేస్తారు.

ఎంఈడీ-స్పెషల్ ఎడ్యుకేషన్

- **వ్యవధి:** రెండేళ్లు (నాలుగు సెమిస్టర్లు).
- **సీట్ల సంఖ్య:** 20 • **అర్హత:** బీఈడీ (హియరింగ్ ఇంపెయిర్డ్)/బ్యాచిలర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్)/ బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్) ఉత్తీర్ణత. జనరల్ అభ్యర్థులు 50 శాతం; ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 45 శాతం మార్కులు పొంది ఉండాలి. జూలై 1 నాటికి 35 ఏళ్లకు మించరాదు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా ప్రవేశం లభిస్తుంది.

పీహెచ్‌డీ - ఆడియాలజీ

- **వ్యవధి:** మూడేళ్లు • **సీట్ల సంఖ్య:** 4 (జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్స్).
- **అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో ఎంఎస్సీ (స్పీచ్ అండ్ లాంగ్వేజ్ పాథాలజీ)/ఎంఎస్సీ(ఆడియాలజీ)/ఎంఎస్సీ (స్పీచ్ అండ్ హియరింగ్) ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం ఉత్తీర్ణత ఉండాలి. ఏడాది అనుభవంతో ఎంఏఎస్‌ఎల్‌పీ ఉండాలి. మైసూర్ యూనివర్సిటీ నిర్వహించే పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి.

పీహెచ్‌డీ (స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ)

- **వ్యవధి:** మూడేళ్లు. • **సీట్ల సంఖ్య:** 4 (జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్స్)
- **అర్హత:** జనరల్ అభ్యర్థులు 55 శాతం; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం కనీస మార్కులతో ఎంఎస్సీ (స్పీచ్ అండ్ లాంగ్వేజ్ పాథాలజీ)/ ఎంఎస్సీ (ఆడియాలజీ)/ఎంఎస్సీ (స్పీచ్ అండ్ హియరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. ఏడాది అనుభవంతో ఎంఏఎస్‌ఎల్‌పీ తప్పనిసరి. మైసూర్ యూనివర్సిటీ నిర్వహించే పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి.

పీహెచ్‌డీ (స్పీచ్ అండ్ హియరింగ్)



- **వ్యవధి:** మూడేళ్లు. • **అర్హత:** జనరల్ అభ్యర్థులు 55 శాతం; ఎస్సీ/ఎస్టీ/పీహెచ్ అభ్యర్థులు 50 శాతం కనీస మార్కులతో ఎంఎస్సీ (స్పీచ్ అండ్ లాంగ్వేజ్ పాథాలజీ)/ఎంఎస్సీ (ఆడియాలజీ)/ ఎంఎస్సీ (స్పీచ్ అండ్ హియరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి. ఏడాది అనుభవంతో ఎంఏఎస్‌ఎల్‌పీ ఉండాలి. మైసూర్ యూనివర్సిటీ నిర్వహించే పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి.

నేరుగా ప్రవేశాలు లభించే కోర్సులు

సంబంధిత అకడమిక్ కోర్సుల్లో పొందిన మార్కులను పరిగణనలోకి తీసుకొని వచ్చిన దరఖాస్తుల నుంచి మెరిట్ జాబితా రూపొందిస్తారు. దీని ఆధారంగా వివిధ కోర్సుల్లో నేరుగా ప్రవేశం కల్పిస్తారు. బ్యాచిలర్ డిగ్రీ, ఇంటర్మీడియెట్ తదితర అర్హతలతో ఈ కోర్సుల్లో ప్రవేశించొచ్చు.

కోర్సుల వివరాలు..



- బీఈడీ-స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్).
- డిప్లొమా ఇన్ హియరింగ్ ఎయిడ్ అండ్ ఇయర్ మౌల్డ్ టెక్నాలజీ.
- డిప్లొమా ఇన్ ఎర్లీ చైల్డ్‌హుడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్).
- డిప్లొమా ఇన్ హియరింగ్, లాంగ్వేజ్, అండ్ స్పీచ్.
- పీజీ డిప్లొమా ఇన్ క్లినికల్ లింగ్విస్టిక్స్ ఫర్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ.
- పీజీ డిప్లొమా ఇన్ ఫోరెన్సిక్ స్పీచ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ.
- పీజీ డిప్లొమా ఇన్ ఆగ్మెంటేటివ్ అండ్ ఆల్టర్నేటివ్ కమ్యూనికేషన్.
- పీజీ డిప్లొమా ఇన్ న్యూరో-ఆడియాలజీ.
- పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్.

పదో తరగతి ఉత్తీర్ణతతో..

ఏఐఐఎస్‌హెచ్‌లో పదో తరగతి ఉత్తీర్ణతతోనూ అడుగుపెట్టొచ్చు. వీరికి 'కేర్‌గివర్స్ ఆఫ్ చిల్డ్రన్ విత్ డెవలప్‌మెంటల్ డిజెబిలిటీస్' అనే సర్టిఫికెట్ కోర్సు అందుబాటులో ఉంది. ఈ కోర్సు వ్యవధి 14 వారాలు; ఇందులో మొత్తం 20 మందికి అవకాశం కలిస్తారు.

ముఖ్య తేదీలు

- **దరఖాస్తు విధానం:** ఎంట్రన్స్ టెస్ట్‌తో ప్రవేశాలు కల్పించే కోర్సులకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మే 2, 2018. • **ప్రవేశ పరీక్ష తేదీ:** మే 26, 2018.
- అకడమిక్ మెరిట్‌తో ప్రవేశాలు కల్పించే కోర్సులకు ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవాలి. దాన్ని పూర్తిచేసి, ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ చిరునామాకు పంపాలి. • **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** మే 2.
- **వెబ్‌సైట్:** www.aiishmysore.in

ఉపాధి అవకాశాలు

ఏఐఐఎస్‌హెచ్‌లో కోర్సులు పూర్తిచేసిన వారికి ప్రధానంగా రిహాబిలిటేషన్ సెంటర్స్, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూళ్లు, ఆస్పత్రుల్లో ఉద్యోగావకాశాలు ఉంటాయి. డిప్లొమా కోర్సులను పూర్తిచేస్తే.. క్లినికల్ అసిస్టెంట్స్‌గా నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు సంపాదించొచ్చు. బీఏఎస్‌ఎల్‌పీ, బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులు పూర్తిచేసిన వారు బోధనా రంగంలో స్థిరపడొచ్చు. ప్రతి స్కూల్లోనూ ఒక స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉండాలనే నిబంధన (ఇటీవల ప్రభుత్వం రూపొందించింది) కారణంగా బోధనా రంగ అవకాశాలు విస్తృతం కానున్నాయి. పీజీ స్థాయి కోర్సులు పూర్తిచేసిన వారికి ఉన్నత అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

– డాక్టర్ ఎం.సందీప్, రీడర్, ఏఐఐఎస్‌హెచ్.

విద్య, ఉద్యోగ సమాచారం



ఐటీఐ లిమిటెడ్‌లో 16 ఖాళీలు

కేరళలోని పాలక్కడ్‌లో ఉన్న ఐటీఐ లిమిటెడ్ శాఖ.. 16 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** కాంట్రాక్ట్ ఇంజనీర్ (సీఈ)-10; అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ట్రైనీ-6.
- **వేతనం:** సీఈకి మొదటి ఏడాది-రూ.15,000; రెండో ఏడాది-రూ.16,000; మూడో ఏడాది-రూ.17,000; ఏఈఈ ట్రైనీకి శిక్షణలో నిబంధనల మేర స్టైపెండ్.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను బట్టి కనీసం 60 శాతం (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ-55 శాతం) మార్కులతో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ (ఈసీఈ/ఎంఈ/ఈఈఈ/ఈఐఈ/సీఎస్ఈ). ఏఈఈ ట్రైనీ పోస్టులకు అదనంగా టెలికమ్యూనికేషన్ సెక్టార్/అనుబంధ ఇండస్ట్రీల్లో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **వయసు:** సీఈకి 28 ఏళ్లు, ఏఈఈ ట్రైనీకి 30 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్. ❖ **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** ఏప్రిల్ 7, 2018.
- **వెబ్‌సైట్:** www.itiltd-india.com

ఐఎన్‌ఎస్‌టీలో పీహెచ్‌డీ, పీడీఎఫ్

పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నానో సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎన్‌ఎస్‌టీ).. 2018 ఆగస్టు సెషన్‌కు పీహెచ్‌డీ, పీడీఎఫ్ (పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ. ❖ **కోర్సులు:** పీహెచ్‌డీ, పీడీఎఫ్. ❖ **స్టైపెండ్:** పీడీఎఫ్‌కు నెలకు రూ.45,000తో పాటు ఏడాదికి కంటింజెన్సీ గ్రాంట్ రూ.40,000 ఇస్తారు. పీహెచ్‌డీ థీసిస్ సమర్పించి, అవార్డు కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు నెలకు రూ.25,000 స్టైపెండ్ ఉంటుంది; పీహెచ్‌డీ అభ్యర్థులకు నిబంధనల మేర స్టైపెండ్ ఇస్తారు. ❖ **విభాగాలు:** నానో సైన్స్, నానో టెక్నాలజీ అనుబంధ విభాగాలు.

- **అర్హతలు:** పీహెచ్‌డీకి ఎంఎస్సీ (కెమిస్ట్రీ/ఫిజిక్స్/మెటీరియల్ సైన్సెస్/లైఫ్ సైన్సెస్)/ఎంఫార్మా/ఎంటెక్ (బేసిక్/అప్లైడ్ సైన్సెస్/ఇంజనీరింగ్)/తత్సమాన విద్య. అలాగే గేట్/సీఎస్ఐఆర్/యూజీసీ-నెట్/జెస్ట్/జేజీఈఈబీఐఎల్ఎస్ (టిఫర్/ఎన్‌సీబీఎస్)/ఐసీఎంఆర్-జేఆర్ఎఫ్/డీబీటీ-జేఆర్ఎఫ్/డీఎస్‌టీ-ఇన్‌స్పైర్/జీప్యాట్ క్వాలిఫై స్కోర్; పీడీఎఫ్‌కు సైన్స్/ఇంజనీరింగ్ విభాగాల్లో పీహెచ్‌డీ, అలాగే పరిశోధన నైపుణ్యం తదితర అర్హతలు ఉండాలి.
- **వయసు:** 2018, ఆగస్టు 1 నాటికి పీడీఎఫ్‌కు 35 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **దరఖాస్తు రుసుం:** జనరల్/ఓబీసీ-రూ.450; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ-రూ.150.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** పీహెచ్‌డీకి ఏప్రిల్ 24, 2018; పీడీఎఫ్‌కు మే 2, 2018.
- **వెబ్‌సైట్:** www.inst.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 6 ఖాళీలు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యూఓహెచ్)... 6 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)-1; రీసెర్చ్ అసోసియేట్ (ఆర్ఏ)-1; ప్రాజెక్ట్ అసోసియేట్ (పీఏ)-4 (అడ్మినిస్ట్రేషన్-1+సెక్రటేరియల్ అసిస్టెన్స్-1+లైబ్రరీ-1+ఆడిట్-1).
- **స్టైపెండ్:** జేఆర్ఎఫ్-రూ.25,000; ఆర్ఏ-రూ.36,000; పీఏ-రూ.18,000-రూ.24,000. అలాగే నిబంధనల మేర హెచ్ఆర్ఏ ఇస్తారు. ❖ **అర్హతలు:** జేఆర్ఎఫ్‌కు ఎంఎస్సీ (యానిమల్ బయాలజీ, బయోటెక్నాలజీ/బయోటెక్నాలజీ+నెట్/గేట్/బెట్); ఆర్ఏకు పీహెచ్‌డీ (యానిమల్ సైన్సెస్)తోపాటు ఇన్‌సెక్ట్ మాలిక్యులర్ బయాలజీలో అనుభవం; పీఏకు సంబంధిత విభాగాలను అనుసరించి గ్రాడ్యుయేషన్‌తోపాటు కంప్యూటర్ అప్లికేషన్స్/స్టెనోగ్రఫీ+టైప్‌రైటింగ్, సంబంధిత రంగంలో అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ:** జేఆర్ఎఫ్, ఆర్ఏకు ఏప్రిల్ 6, 2018; పీఏకు ఏప్రిల్ 2, 2018. ❖ **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.uohyd.ac.in

ఐఐటీ రూర్కీలో పీజీ ప్రోగ్రామ్స్

ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ).. 2018-19కి పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సులు:** ఎంటెక్, ఎంఆర్క్, ఎంయూఆర్‌పీ.
- **వ్యవధి:** రెండేళ్లు. ❖ **అర్హతలు:** సంబంధిత విభాగాల్లో కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో బీఈ/బీటెక్/బీఆర్క్/ఎంఎస్సీ/ఎంబీఏ/ఎంసీఏ/తత్సమాన విద్య. అలాగే గేట్ క్వాలిఫై స్కోర్‌కార్డ్. ❖ **ఎంపిక:** గేట్ స్కోర్ ఆధారంగా ఎంపిక నిర్వహిస్తారు. స్పాన్సర్డ్ కేటగిరీ అభ్యర్థులకైతే రాత పరీక్ష/ఇంటర్వ్యూ, అనుభవం ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** జనరల్/ఓబీసీ- రూ.300; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ- రూ.150. ❖ **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. ❖ **చివరి తేదీ:** ఏప్రిల్ 13, 2018. ❖ **వెబ్‌సైట్:** www.iitr.ac.in

India wins Nidahas Trophy by 4 wickets



Current Affairs

INTERNATIONAL

UN issues $951 million appeal for Rohingya refugees

The United Nations has issued an appeal for 951 million Dollars to meet the needs of nearly 900,000 Rohingya refugees in Bangladesh. Over the months since the most recent Rohingya influx began, it has become the world's fastest growing refugee crisis with tens of thousands fleeing by land and sea daily from Myanmar's northern Rakhine state at the peak of the emergency. So far, the emergency response from September 2017 to February 2018 has received 321 million Dollars of the 434 million required.

Call on N Korea to end its nuclear programme

Leaders of Association of South-East Asian Nations (ASEAN) and Australia's Prime Minister on 18th March called on North Korea to end its nuclear programme. They also urged United Nations countries to fully implement sanctions. The call came in a joint statement issued at the end of a two day special ASEAN summit held in Sydney, Australia. It is the first time Australia has hosted the ASEAN summit.

NATIONAL

Ayushman Bharat approved

The Union Cabinet has approved the launch of Ayushman Bharat -National Health Protection mission. The Scheme has the benefit cover of 5 lakh rupees per family per year. The target beneficiaries under the scheme will be over 10 crore poor and vulnerable families.

Govt decides to declare 2018 as National Year of Millets

The government has decided to declare 2018 as 'National Year of Millets to boost the cultivation of millets like Ragi and Jowar on a mission mode to achieve nutritional security.

Approval for admission under Disabilities Quota

In accordance with the Rights of Persons with Disabilities Act, 2016, the percentage of seats for admission to PG medical courses to be filled up by persons with disabilities has been increased from 3% to 5%. The Ministry of Health and Family Welfare has granted approval to amend the regulation in order to expand the scope of persons with disabilities getting benefit of reservation.

Amendments for Surrogacy bill approved

Union Cabinet approved moving of official amendments in the Surrogacy (Regulation) Bill, 2016. The bill, proposes to regulate surrogacy in India by establishing National Surrogacy Board at the central level and State Surrogacy Boards and Appropriate Authorities in the States and Union Territories.

BILATERAL

Agreement on sharing earth observation data

India and the European Union (EU) have signed an agreement that will enable them to share earth observation data from each other's satellites. Under this arrangement, Indian Space Research Organisation ISRO will share data from its earth observation satellites. The European Commission will provide India with free, full and open access to the data from the Copernicus Sentinel family of satellites using high bandwidth connections from data hub to data hub.

ENVIRONMENT

World Water Forum begins in Brazil after UN warning

World Water Forum, the world's biggest water-related event organized by the World Water Council, opened in the Brazilian capital city of Brasilia on 19th March. The forum conducted conference till March 23 and its mission is "to promote awareness, build political commitment and trigger action on critical water issues at all levels, to facilitate the efficient conservation, protection, development, planning, management and use of water in all its dimensions on an environmentally sustainable basis for the benefit of all life".

SPORTS

India wins Nidahas Trophy by 4 wickets

India beat Bangladesh by four wickets to win the Nidahas Cricket Trophy final in Colombo on 18th March. Dinesh Karthik was named Man of the Match for his great knock scoring 29 off just eight balls.

Ranji Champions Vidarbha Clinch Maiden title

In Cricket, reigning Ranji Trophy champions Vidarbha have lifted their maiden Irani Trophy. On the final day of the match in Nagpur on 18th March, they beat Rest of India.

PERSONS IN NEWS

Vladimar Putin: Russian President Vladimir Putin stormed to victory in presidential election, giving him another six years in power. Putin, who has ruled Russia for almost two decades, won more than 75% of the vote according to preliminary results.



Rajendra Sharma
Current Affairs Faculty, Hyderabad.

సాక్షి బిజినెస్

శనివారం 24-3-2018

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
410 ▼	117 ▼
32,597	9,998

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు

సూచీ	ముగింపు	మార్పు
నాస్‌డాక్	7,115	▼ 52
డోజోన్స్	23,944	▼ 14
ఎఫ్‌టీఎస్‌ఈ 100	6,922	▼ 31
డాక్స్	11,886	▼ 214
షాంఘై	3,153	▼ 110
నికాయ్	20,618	▼ 974

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యూఎస్ డాలర్	64.45	66.06
బ్రిటన్ పౌండ్	90.71	93.67
యూరో	79.11	81.77
జపాన్ ఎన్ (100)	61.20	63.30
ఆస్ట్రేలియా డాలర్	49.47	51.21
సింగపూర్ డాలర్	48.92	50.44
సౌదీ రియాల్	15.77	18.69
యూఏఈ దిర్హామ్	16.14	18.87
చైనా యువాన్	7.29	11.82

వాణిజ్య యుద్ధ మేఘాలు!!



సుంకాలతో కత్తిదూసిన అగ్రరాజ్యాధినేత ట్రంప్

60 బిలియన్ డాలర్ల విలువైన చైనా దిగుమతులపై టారిఫ్

సై అన్న చైనా; 3 బిలియన్ డాలర్ల అమెరికా దిగుమతులపై సుంకం

తామూ వెనకాడబోమని సంకేతాలిచ్చిన యూరోప్ దేశాలు

ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం...

మళ్లీ ప్రపంచీకరణకు ముందునాటి రోజులొస్తాయనే భయాలు

(సాక్షి, బిజినెస్ విభాగం)

భారత్‌కు ఎగుమతి అవుతున్న హార్లీ డేవిడ్‌సన్ బైక్‌ల గురించి... సరిగ్గా నెల రోజుల కిందట వైట్‌హౌస్‌లో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ''ఈ మధ్యే ఒక దేశ ప్రధాన మంత్రి నాకు ఫోన్ చేసి.. మీ దేశం నుంచి దిగుమతి అవుతున్న హార్లీ డేవిడ్‌సన్ బైక్‌లపై సుంకాన్ని 100 శాతం నుంచి 50 శాతానికి తగ్గిస్తున్నామని చాలా గొప్పగా చెప్పారు. నిజంగా ఆయన గొప్ప వ్యక్తి. కాకపోతే, ఇక్కడ అమెరికాకు చేసిన మేలు ఏంటో నాకు అర్థం కాలేదు. సుంకం తగ్గిస్తే మాకేంటి లాభం? ఇంకా మా కంపెనీల నుంచి 50 శాతం సుంకాన్ని ముక్కుపిండి వసూలు చేస్తున్నారు కదా!!. దీనికి ప్రతీకారం తప్పదు'' అంటూ ట్రంప్ కుండ బద్దలు కొట్టారు. చాలా దేశాలు అమెరికా ఎగుమతులపై భారీ సుంకాలు రాబడుతున్నాయని, తాము మాత్రం విదేశీ దిగుమతులకు ప్రోత్సాహకాల పేరుతో చాలా కోల్పోయామని నిప్పులు చెరిగారు. చైనా, భారత్‌లే కాదు... ఇక తమపై సుంకాలు విధిస్తున్న ఏ దేశాన్నీ వదలబోమంటూ వాణిజ్య యుద్ధానికి సంకేతాలిచ్చారు. ముందుగా తమ దేశంలోకి దిగుమతి అవుతున్న ఉక్కు ఉత్పత్తులపై 25 శాతం, అల్యూమినియం ఉత్పత్తులపై 10 శాతం చొప్పున సుంకాలు విధిస్తూ ఆదేశాలు జారీచేసి ప్రపంచానికి షాక్ ఇచ్చారు. దీనితర్వాత ఇప్పుడు నేరుగా చైనా నుంచి దిగుమతి అయ్యే 60 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులపై సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించడంతో పోరు తీవ్రమయింది. చైనా కూడా తక్షణం ప్రతీకార సుంకాలతో దూకింది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య రేగిన ఈ చిచ్చు... ఇతర దేశాలను వణికిస్తోంది. చినికిచినికి గాలివానగా మారి తమనెక్కడ ముంచేస్తుందోనన్నది ఇతర దేశాల భయం.

వాణిజ్య యుద్ధం అంటే..?

ఒక దేశ వాణిజ్య ప్రయోజనాలను మరో దేశం దెబ్బతీయడాన్నే వాణిజ్య యుద్ధంగా చెప్పొచ్చు. యుద్ధాల్లో క్షిపణుల మాదిరే ఈ వాణిజ్య యుద్ధంలో 'సుంకాల్ని' ప్రయోగిస్తారు. ఇక్కడ అమెరికానే తీసుకుంటే... ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకం విధించడం వల్ల ఇప్పటివరకూ ఆ దేశానికి ఎగుమతులు చేస్తున్న చైనా, జపాన్, జర్మనీ, భారత్ ఇతరత్రా దేశాలపై భారం పడుతుంది. ఆయా దేశాల కంపెనీల లాభాలు హరించుకుపోతాయి. ఇతర మార్కెట్లను వెతుక్కోవాల్సి వస్తుంది. దీనికి ప్రతిగా ఇతర దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తాయి. వాణిజ్యం తీవ్రంగా దెబ్బతిని.. ఉద్యోగాల కోతలు... ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యే పరిస్థితికి దారితీస్తుంది.

చైనాపై ఎందుకీ మంట...!

ప్రపంచ వాణిజ్య మండలిలో (డబ్ల్యూటీఓ) సభ్యత్వం ఉన్న దేశాలు ఇష్టానుసారం మరో దేశంపై సుంకాలు వేయటానికి వీల్లేదు. అయితే, తయారీ రంగంలో ప్రపంచాన్ని శాసిస్తున్న చైనా... చౌక ఉత్పత్తులతో ఇతర దేశాల్ని ముంచేస్తోంది. దీంతో పలు దేశాలు యాంటీ డంపింగ్ సుంకాన్ని విధిస్తున్నాయి. దీనిపై చైనా డబ్ల్యూటీఓలో రచ్చ చేయడం వల్ల కొన్ని దేశాలు వెనక్కితగ్గాయి. ఇప్పుడు ట్రంప్ తమ వ్యాపార అవకాశాలు, ఉద్యోగాలను ఇతర దేశాలు తన్నుకుపోతున్నాయంటూ డబ్ల్యూటీఓ నుంచి వైదొలగుతామని కూడా హెచ్చరించడంతో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి. చైనాతో తమ వాణిజ్య లోటు 375 బిలియన్ డాలర్లకు పెరిగిపోయిందని.. దీనివల్ల ఏకంగా అమెరికాలో కల్పించాల్సిన 20 లక్షలకుపైగా ఉద్యోగాలను చైనా తన్నుకుపోయిందని ట్రంప్ సర్కారు దుమ్మెత్తిపోస్తోంది. వాణిజ్య బంధాల వల్ల అమెరికా కంటే చైనాయే అత్యధికంగా లబ్ధి పొందిందని లెక్కలతో సహా వివరించింది. డబ్ల్యూటీఓలో 2001లో చైనా చేరినప్పుడు ఆ దేశ జీడీపీ 1 ట్రిలియన్ డాలర్లు కాగా... ఇపుడది 12 ట్రిలియన్ డాలర్లకు చేరింది. మరోపక్క, తమ ఆర్థిక వ్యవస్థ (ప్రస్తుతం 18 ట్రిలియన్ డాలర్లు) బలహీన పడిందని అమెరికా చెబుతోంది. కొన్నేళ్ల క్రితం 3.5 శాతం వృద్ధి రేటుండగా.. ఇపుడది 2 శాతానికి దిగజారిందని చైనాపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు.

చైనాతో అమెరికా వాణిజ్య ముఖ చిత్రం...(బిలియన్ డాలర్లలో)

సంవత్సరం	చైనాకు అమెరికా ఎగుమతులు	అమెరికాకు చైనా నుంచి దిగుమతులు	వాణిజ్య లోటు
2014	124	468	344
2015	116	483	367
2016	116	463	347
2017	130	505	375

దీనికి తోడు ఎన్నికల్లో ఇచ్చిన భారీ ఉద్యోగాల హామీ కూడా ఈ వాణిజ్య యుద్ధానికి ట్రంప్‌ను తెరతీసేలా చేసింది.

సుంకాలు ఒక్కటే కాదు..

ప్రపంచ వాణిజ్యంలో అమెరికా, చైనాలదే అత్యధిక వాటా. కానీ ట్రంప్ చైనాతో పాటు అమెరికాకు అత్యధికంగా ఎగుమతులు చేసే యూరప్ దేశాలనూ లక్ష్యంగా చేసుకున్నారు. తమ సుంకాలకు ప్రతిగా యూరప్ దేశాలు గనుక సుంకాలు విధిస్తే... అక్కడి ఆటోమొబైల్ పరిశ్రమను ఉక్కిరిబిక్కిరి చేస్తామని బెదిరించారు కూడా. ఎందుకంటే ఫోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ ఇతరత్రా అనేక దిగ్గజ వాహన కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్. సుంకాలు విధిస్తే వాటి వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటాయి. దీనివల్ల ఆయా దేశాల్లో ఉద్యోగాలకు ముప్పు ఖాయం. సుంకాలతో పాటు ఇతర దేశాల వ్యాపార సంస్థలపైనా ట్రంప్ నేరుగా గురిపెట్టారు. ఇటీవలే అమెరికన్ చిప్ తయారీ సంస్థ క్వాల్‌కామ్‌ను సింగపూర్‌కు చెందిన బ్రాడ్‌కామ్ కొనుగోలు చేసేందుకు సంబంధించిన ఒప్పందాన్ని ట్రంప్ అడ్డుకున్నారు. ఇదీ వాణిజ్య యుద్ధమే. దీనికి భద్రతపరమైన కారణాలను ట్రంప్ తెరపైకి తెచ్చారు. ఈ డీల్ విలువ 117 బిలియన్ డాలర్లు. ట్రంప్ దెబ్బతో ఒప్పందాన్ని ఇరు సంస్థలూ విరమించుకోవాల్సి వచ్చింది. ఈ డీల్ కుదిరితే చైనా టెలికం దిగ్గజంహువావేకు భారీగా లబ్ధి చేకూరుతుందనేది అమెరికా భయం.

ఇకపై ఏం జరగొచ్చు?

వాణిజ్య యుద్ధంలో విజేతలెవరూ ఉండరని.. క్షతగాత్రులే మిగులుతారనేది ప్రపంచ ఆర్థిక వేత్తల మాట. డబ్ల్యూటీఓలో ప్రధాన సభ్యులు యూరోపియన్ యూనియన్, జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్‌లు తామూ అమెరికా సుంకాలపై ప్రతిదాడి చేస్తామని చెప్పాయి. ట్రంప్ మొండి వైఖరికి ప్రతిగా ఇతర దేశాలూ ప్రతీకారానికి దిగితే మున్ముందు ఈ సమస్య తీవ్రమవుతుందని డబ్ల్యూటీఓ చీఫ్ రాబర్ట్ అజెవెడో హెచ్చరించారు. కాగా, వాణిజ్య యుద్ధానికి వెనుకాడబోమన్న చైనా కూడా 3 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై తాజాగా సుంకాన్ని విధించింది. మరోవంక ట్రంప్ ఇప్పుడు చేస్తున్నది ఆరంభమేనని విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికాలోకి దిగుమతయ్యే యురేనియంపైనా సుంకాల పోటు ఉండొచ్చని భావిస్తున్నారు. చైనా కూడా అమెరికాపై మున్ముందు మరిన్ని ప్రతీకార చర్యలకు సిద్ధమవుతోంది. 2015లో అమెరికా కంపెనీ బోయింగ్‌తో చైనా ఎయిర్‌లైన్స్ కుదుర్చుకున్న 38 బిలియన్ డాలర్ల విమానాల కొనుగోలు ఆర్డర్లను రద్దు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా, వ్యవసాయం, టెక్నాలజీ ఇతరత్రా కీలక రంగాలకు చెందిన అమెరికా దిగుమతులపైనా చైనా సుంకాల మోత మోగిస్తుందనేది పరిశీలకుల అభిప్రాయం.

భారత్‌పై ప్రభావం ఏంటి?

అమెరికా సుంకాల ప్రభావం భారత్‌పై తక్కువే కానీ... అన్ని దేశాలూ అమెరికా పాటే పాడితే కచ్చితంగా మన ఆర్థిక వ్యవస్థకు దెబ్బే. ఇప్పుడు భారత్ స్టీల్ ఎగుమతుల్లో అమెరికాకు వెళ్తున్నవి 2 శాతమే. అల్యూమినియం ఎగుమతులూ నామమాత్రమే. అయితే, ట్రంప్ సుంకాల ప్రకటన తర్వాత భారత్ లోహ కంపెనీల షేర్లు తీవ్ర కుదుపులకు గురవుతున్నాయి. ఇక ఎగుమతిదారులకు భారత్ అనేక సబ్సిడీ పథకాలను ఇస్తోందని.. ఇది పోటీతత్వాన్ని దెబ్బతీయడమేనని డబ్ల్యూటీఓకు కూడా అమెరికా ఫిర్యాదు చేసింది. ఐటీ ఇతరత్రా సేవల్లో అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాలాంటి అగ్రరాజ్యంతో తలపడితే భారత్‌కు తలనొప్పులు ఖాయం. అందుకే ఈ సుంకాలపై భారత్ ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇక చైనాపై అమెరికా సుంకాల వల్ల మన కంపెనీలకు కొంత మేలు జరగొచ్చనేది నిపుణుల మాట. అయితే, భవిష్యత్తులో భారత్‌కూ ఇలాంటి చిక్కులొస్తే పరిస్థితి ఏంటన్నది మన వ్యాపార సంస్థలకు గుబులు పుట్టిస్తోంది.

20 లక్షల ఉద్యోగాలను కోల్పోయాం

చైనాతో వాణిజ్య లోటుపై వైట్‌హౌస్ • ఇన్నాళ్లూ లాభపడింది ఆ దేశమేనని విమర్శ





వాషింగ్టన్: చైనా ఉత్పత్తులపై ఏకపక్షంగా భారీ టారిఫ్‌లు విధించడాన్ని అమెరికా సమర్థించుకుంది. చైనాతో వాణిజ్యలోటు వల్ల అమెరికాలో 20 లక్షల ఉద్యోగాలను కోల్పోయినట్టు వైట్‌హౌస్ పేర్కొంది. ''అమెరికా అనైతిక వాణిజ్య విధానాల వల్ల ఆ దేశంతో వాణిజ్య లోటు 370 బిలియన్ డాలర్లకు చేరింది. మార్కెట్ వక్రీకరణ విధానాల కారణంగా ఏర్పడే ప్రతి బిలియన్ డాలర్ వాణిజ్య లోటు వల్ల మా వద్ద 6,000 ఉద్యోగాలకు నష్టం వాటిల్లింది. సంప్రదాయ లెక్కల మేరకు వాణిజ్య లోటు ఫలితంగా 20 లక్షల అదనపు ఉద్యోగాలు చైనాలో సమకూరగా, మా దగ్గర అంతే మొత్తం తగ్గాయి. ఇది తీవ్రమైన సమస్య'' అని అమెరికా అధ్యక్ష కార్యాలయం ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఇక ఏ విధంగా స్పందించాలనేది చైనా ఇష్టమని వ్యాఖ్యానించారు. వాణిజ్య బంధం ద్వారా అమెరికా కంటే చైనాయే ఎక్కువగా లబ్ధి పొందిందన్నారు. చైనా ఆర్థిక విధానాలపై అమెరికాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగానూ ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. తమ వాణిజ్య భాగస్వామ్య దేశాలు చాలా వరకు ఇవే ఆందోళన వ్యక్తం చేశాయని అధ్యక్ష కార్యాలయం అధికారి చెప్పారు. కాగా ట్రంప్ సర్కారు చర్యలను సెనేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు రాన్‌వైడన్, సెనేటర్ షెరాడ్‌బ్రోన్ స్వాగతించారు.

ఏకపక్ష చర్యలు వద్దు: అమెరికా కంపెనీలు

అయితే, ఏకపక్ష చర్యలు సమస్యకు పరిష్కారం కాదని అమెరికాలోని ప్రముఖ కంపెనీల సీఈవోల సంఘం 'బిజినెస్ రౌండ్‌టేబుల్' పేర్కొంది. చైనాలో సంస్కరణలు తెచ్చేలా దీర్ఘకాలిక వ్యూహం అమలు చేయకుండా ఏకపక్షంగా టారిఫ్ విధించడం లేదా ఇతర ఆంక్షలనేవి అమెరికాలో ధరల పెరుగుదలకు దారితీస్తాయని అభిప్రాయపడింది. దీనివల్ల అమెరికా కంపెనీలు, ఉత్పత్తులు పోటీ పడలేని పరిస్థితి ఏర్పడుతుందని, అమెరికా వినియోగదారులు, కార్మికులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

అమెరికా ఉత్పత్తులకూ చైనా అదేశిక్ష

అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 3 బిలియన్ డాలర్ల సరుకులపై అధిక టారిఫ్‌లు విధించనున్నట్టు చైనా ప్రకటించింది. దీన్ని అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తులపై వేసిన టారిఫ్‌కు ప్రతిచర్యగా చైనా పేర్కొంది. వైన్, సీమ్‌లెస్ స్టీల్ ట్యూబులు, పంది మాంసం తదితర 128 ఉత్పత్తులపై పన్ను పెంపు ఉంటుందని చైనా వాణిజ్య శాఖ స్పష్టం చేసింది. పండ్లు, వైన్, సీమ్‌లెస్ స్టీల్ ట్యూబులపై 15 శాతం పన్ను, పంది మాంసం, శుద్ధి చేసిన అల్యూమినియం ఉత్పత్తులపై 25 పన్ను విధించనున్నట్టు తెలిపింది. రెండు దశల్లో వీటిని అమలు చేస్తామని పేర్కొంది.

ప్రపంచ ఆర్థిక రికవరీకి అడ్డు: రాజన్

చైనా, అమెరికా వాణిజ్య యుద్ధంపై వ్యాఖ్య


కోచి/న్యూఢిల్లీ: అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం చోటు చేసుకుంటే అది ప్రపంచ ఆర్థిక రంగ రికవరీకి విఘాతం కలిగిస్తుందని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ''ఈ విషయంలో ఆందోళన కలిగించే ఎన్నో అంశాలున్నాయి. దీన్ని తేలిగ్గా కొట్టిపారేయలేం'' అని రాజన్ పేర్కొన్నారు. అయితే,



ఒక దేశం చర్యకు, మరో దేశం ప్రతిస్పందించే విధానం నుంచి బయటపడతామనే ఆశాభావం వ్యక్తం చేశారు. ''వాణిజ్య యుద్ధం అనే పదాన్ని వినియోగించడం ఇష్టం లేదు. ఎందుకుంటే వారు ఇంకా ఆ దశలో లేరు. అయితే, ఈ విధమైన చర్యలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే ప్రస్తుత ఆర్థిక రంగ రికవరీకి హాని కలుగుతుంది. అమెరికా పూర్తి బలంగా ఉండి, ఉద్యోగాలు తగినన్ని ఉన్న తరుణంలో ఈ విధంగా చేయడం సరికాదని భావిస్తున్నా'' అని రాజన్ అన్నారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగో, బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో రాజన్ ప్రస్తుతం ఫైనాన్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

ఏకపక్షంగా చర్యలు తీసుకుంటే స్పందిస్తాం: ప్రభు

అమెరికా రక్షణాత్మక చర్యలతో ప్రపంచం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని, ఎగుమతుల పెంపునకు మార్గాలను అన్వేషించాలని కేంద్ర వాణిజ్య మంత్రి సురేష్ ప్రభు అన్నారు. చైనా సహా తన వాణిజ్య భాగస్వాములకు వ్యతిరేకంగా అమెరికా కఠిన చర్యలు చేపట్టిందన్నారు. ''నిబంధనలకు లోబడి, పారదర్శక, భాగస్వామ్య వాణిజ్య విధానాన్ని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఒకవేళ ఏ దేశమైనా ఏకపక్షంగా చర్యలకు దిగితే దీన్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకోవడం ద్వారా తగు రీతిలో ఎదుర్కొంటాం''అని ప్రభు స్పష్టం చేశారు.



ఎగుమతుల పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కొత్త మార్కెట్లు, కొత్త ఉత్పత్తులకు అవకాశాలను అన్వేషిస్తున్నట్టు చెప్పారు.

భారత్ చొరవ చూపాలి: ఫిక్కి

ప్రపంచ వ్యాప్తంగా దేశాల మధ్య వాణిజ్య యుద్ధ మేఘాలు ఆవరిస్తుండటంతో వాటిని తగ్గించేందుకు భారత్ చురుకైన పాత్ర పోషించాలని ఫిక్కి కోరింది. ప్రపంచ వాణిజ్య ప్రగతిని అవి దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా రక్షణ విధానాలు వాణిజ్య ఘర్షణకు తెరతీసిన నేపథ్యంలో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) విధానాలను కొనసాగించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేసింది. ఓ ముఖ్య దేశంగా భారత్‌కు ప్రపంచ దేశాల్లో ఆమోదం పెరుగుతున్న నేపథ్యంలో డబ్ల్యూటీవో బలోపేతానికి చర్యలు చేపట్టాలని సూచించింది.

మార్కెట్ గు'బేర్'!

10వేల పాయింట్ల దిగువకు నిఫ్టీ

చైనాపై అమెరికా వాణిజ్య ఆంక్షలు • స్పందనగా చైనా ప్రతిచర్యలు

వాణిజ్య యుద్ధాల భయాలతో ప్రపంచ మార్కెట్లు కుదేలు • ఎగసిన ముడి చమురు ధరలు

మరో రుణ కుంభకోణం వెలుగుతో బ్యాంక్ షేర్లు బేజార్ • 5 నెలల కనిష్టానికి సూచీలు

410 పాయింట్ల నష్టంతో 32,597కు సెన్సెక్స్ • 117 పాయింట్లు పతనమై 9,998కు నిఫ్టీ

రూ.1.57 లక్షల కోట్లు ఆవిరి

స్టాక్ మార్కెట్ భారీ పతనం కారణంగా రూ.1.57 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్‌ఈలో లిస్టైన మొత్తం కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,57,269 కోట్లు తగ్గి రూ.1,39,30,643 కోట్లకు పడిపోయింది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై పేల్చిన వాణిజ్య సుంకాల తూటా ధాటికి ప్రపంచ మార్కెట్లు కకావికలమైపోయాయి. దీనికి చైనా ప్రతిచర్య తీసుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. అమెరికా రక్షణాత్మక విధానాలకు ప్రతిగా ఇతర దేశాలు ప్రతిచర్యలు తీసుకుంటాయని, దీంతో వాణిజ్య యుద్ధాలు చెలరేగుతాయనే ఆందోళన ఇన్వెస్టర్లను అమ్మకాలకు పురికొల్పింది. వాణిజ్య యుద్ధ భయాలకు తోడు ముడి చమురు ధరలు భగ్గుమనడం, మరో రూ.1,241 కోట్ల బ్యాంక్ రుణ మోసం వెలుగులోకి రావడం, మరో వారంలోనే దీర్ఘకాల మూలధన లాభాల పన్ను అమల్లోకి రానుండటం వంటి అంశాలు కూడా జత కావడంతో మన మార్కెట్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కీలకమైన 10,000 పాయింట్ల దిగువకు, బీఎస్‌ఈ సెన్సెక్స్ మళ్లీ 33 వేల పాయింట్ల దిగువకు పతనమయ్యాయి. ఈ సూచీలు ఐదు నెలల కనిష్ట స్థాయికి దిగజారాయి. ఐటీ, మీడియా మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 410 పాయింట్లు(1.24%) నష్టపోయి 32,597 వద్ద, నిఫ్టీ 117 పాయింట్లు (1.15%)పతనమై 9,998 పాయింట్ల వద్ద ముగిశాయి. ఈ ఏడాది స్టాక్‌సూచీల కనిష్ట స్థాయిలు ఇవే. రియల్టీ, లోహ, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, పీఎస్‌యూ, వాహన, ఆయిల్, గ్యాస్ షేర్లు పడిపోయాయి. నిఫ్టీ 10 వేల దిగువకు రావడం గత ఏడాది అక్టోబర్ 11 తర్వాత ఇదే తొలిసారి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 522 పాయింట్లు, నిఫ్టీ 163 పాయింట్లు నష్టపోయాయి.

నాలుగో వారమూ నష్టాలే...

వరుసగా నాలుగో వారం కూడా సూచీలు నష్టపోయాయి. ఈ వారంలో సెన్సెక్స్ 579 పాయింట్లు (1.75%), నిఫ్టీ 197 పాయింట్లు(1.93%) చొప్పున నష్టపోయాయి. ఈ నెల 15 ట్రేడింగ్ సెషన్లలో 10 సెషన్లలో స్టాక్ మార్కెట్ నష్టాల్లోనే ముగిసింది. ఈ నెలలో ఇప్పటివరకూ సెన్సెక్స్ 3.45%, నిఫ్టీ 3.6% చొప్పున క్షీణించాయి.

ఆల్‌టైమ్ హై నుంచి 10 శాతం డౌన్...

వాణిజ్య యుద్ధ భయాల ఆందోళనలకు తోడు ముడి చమురు ధరలు కూడా ఎగియడంతో మార్కెట్ భారీగా నష్టపోయిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. రికార్డ్ స్థాయిల నుంచి ప్రధాన స్టాక్ సూచీలు 10 శాతానికి పైగా కరెక్టయ్యాయని, లోహ, ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్ల పతనం కొనసాగుతోందని వివరించారు. అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు ప్రపంచ మార్కెట్లను పడగొట్టాయని సెంట్రమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ హెడ్(ఈక్విటీ) దేవాంగ్ మెహతా చెప్పారు. ఇక దేశీయంగా గత నెల ఆరంభం నుంచే మార్కెట్లు పతనమవుతున్నాయని పేర్కొన్నారు. దీర్ఘకాల మూలధన లాభాల పన్ను(ఎల్‌టీసీజీ), బ్యాంక్ రుణ మోసాలు తగిన ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఎన్నికలు మరో ఏడాదిలో రానున్న కారణంగా ఒడిదుడుకులు మరింత తీవ్రంగా మరికొంత కాలం పాటు కొనసాగుతాయని ఆయన అంచనా వేస్తున్నారు. వారాంతం కావడం, వచ్చే వారమే ఈ నెల డెరివేటివ్స్ కాంట్రాక్టులు ముగియడం వంటి కారణాల వల్ల పొజిషన్లు తీసుకోవడానికి ట్రేడర్లు ముందుకు రాలేదని, దీంతో కొనుగోళ్ల మద్దతు లభించలేదని ఒక బ్రోకర్ పేర్కొన్నారు. మరో వారంలో దీర్ఘకాల మూలధన లాభాల పన్ను అమలు కానున్నందున మార్కెట్లో ఒడిదుడుకులు కొనసాగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏడాది కనిష్టానికి ఎస్‌బీఐ

తాజా పతనంతో పలు షేర్లు తాజా ఏడాది కనిష్ట స్థాయిలను తాకాయి. ఎస్‌బీఐ, టాటామోటార్స్, భెల్, అంబుజా, భారత్ ఎలక్ట్రానిక్స్, కేడిలా హెల్త్‌కేర్, కమిన్స్ ఇండియా, ఇండియన్ ఆయిల్, లుపిన్, పీఎఫ్‌సీ తదితర బీఎస్‌ఈ 500 సూచీలోని 60 షేర్లు ఈ జాబితాలో ఉన్నాయి.

పతనానికి ప్రధాన కారణాలు..

వాణిజ్య ఉద్రిక్తతలు: చైనా దిగుమతులపై అమెరికా 6,000 కోట్ల డాలర్ల మేర సుంకాలు విధించింది. దీనికి ప్రతిగా అమెరికా దిగుమతులపై చైనా 300 కోట్ల డాలర్ల మేర సుంకాలు విధించింది. రక్షణాత్మక విధానాలకు ప్రతిచర్యలు ఉంటాయని, దీంతో వాణిజ్య యుద్ధాలు చెలరేగుతాయనే భయాలతో గురువారం అమెరికా మార్కెట్ భారీగా నష్టపోయింది. దీంతో ఆసియా మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలతో ఆరంభమయ్యాయి. మన స్టాక్ మార్కెట్ కూడా నష్టాల్లోనే ఆరంభమైంది. జపాన్ నికాయ్ 4.5%, హాంగ్ కాంగ్ హాంగ్‌సెంగ్ 2.4%, షాంగై కాంపొజిట్ 3.3% చొప్పున నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు నష్టాలతోనే ఆరంభమయ్యాయి.

బ్యాంక్ షేర్లు బేజారు...: రూ.1,394 కోట్ల రుణ మోసం విషయమై టోటెమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సీబీఐ కేసు దాఖలు చేయడంతో బ్యాంక్ షేర్లు కుప్పకూలాయి. ఈ కంపెనీకి అత్యధికంగా రుణాలిచ్చిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 8% పతనమై రూ.86.85 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ షేర్ 9% నష్టంతో 11 ఏళ్ల కనిష్టానికి, రూ.86కు పడిపోయింది. బ్యాంక్ నిఫ్టీ 471 పాయింట్లు నష్టపోయి 8 నెలల కనిష్టానికి 23,670 పాయింట్లకు పడిపోయింది. యాక్సిస్, పీఎన్‌బీ, యస్‌బ్యాంక్, కెనరా బ్యాంక్, ఐసీఐసీఐ, ఐడీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ, బీఓబీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు 4% వరకూ నష్టపోయాయి.

ముడిచమురు ధరలు: అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భగ్గుమనడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. 2017 నాటి ఉత్పత్తి కోతను వచ్చే ఏడాది కూడా అమలు చేయడానికి ఒపెక్‌ను, రష్యాని ఒప్పించాలని సౌదీ యోచిస్తోందన్న వార్తల కారణంగా శుక్రవారం చమురు ధరలు 1% ఎగిశాయి. చమురు ధరలు పెరిగితే కరంట్ అకౌంట్ లోటు ఎగబాకుతుందనే ఆందోళన ఇన్వెస్టర్లను కలవరపాటుకు గురిచేసింది.

టెక్నికల్ కారణాలు...: నిఫ్టీ 10,200కు ఎగిసిన 4 పర్యాయాల్లో 3 సార్లు అమ్మకాల ఒత్తిడి కనిపించిందని, మార్కెట్ పెరగాలంటే నిఫ్టీకి 10,200 మార్క్ కీలకమని అనలిస్ట్‌లు అంటున్నారు. ప్రస్తుత స్థాయిల నుంచి పడిపోతే తాజా కనిష్ట స్థాయిలు తప్పవని వారంటున్నారు.

జిగ్నేష్ షాపై సీబీఐ కేసు

న్యూఢిల్లీ: మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీకి 2003లో జాతీయ స్థాయి ఎక్స్ఛేంజీ హోదా కల్పించిన వివాదంలో ఎంసీఎక్స్ మాజీ ఎండీ జిగ్నేష్ షాతో పాటు ఫార్వర్డ్ మార్కెట్ కమిషన్ మాజీ చైర్‌పర్సన్స్ నలుగురు, మరికొందరిపై సీబీఐ కేసు నమోదు చేసింది. షా కార్యాలయం సహా ముంబై, గ్వాలియర్, సిమ్లాలోని మరికొందరి ఆఫీసుల్లోనూ సోదాలు నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అర్హత లేకపోయినప్పటికీ ఎంసీఎక్స్‌కి జాతీయ ఎక్స్ఛేంజీ హోదా సాధించడంలో నిందితులు కుమ్మక్కయ్యారని ఆరోపణలు ఉన్నాయి. కేసులు నమోదైన వారిలో ఫార్వర్డ్ మార్కెట్ కమిషన్ మాజీ చైర్మన్‌లు బిష్ణు ఖటువా, కేవల్ రామ్, ఆనంద్ కుమార్ భట్, రాజీవ్ కుమార్ అగర్వాల్ ఉన్నారు. అలాగే ఎంసీఎక్స్ మాజీ డిప్యూటీ ఎండీ జోసెఫ్ మాసీ, మార్కెట్ కమిషన్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ విశాల్ నాయర్‌లపై కూడా ఎఫ్ఐఆర్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా 26 లక్షల పైచిలుకు షేర్లను తమ దగ్గరే అట్టే పెట్టుకున్న జిగ్నేష్ షా, ఎఫ్‌టీఐఎల్.. ఆ తర్వాత వాటిని విక్రయించి రూ.137 కోట్ల మేర సొమ్ము చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, కొన్ని స్వార్థ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను తప్పుదోవ పట్టిస్తున్నాయని 63 మూన్స్ (గతంలో ఎఫ్‌టీఐఎల్) వ్యాఖ్యానించింది.

రాజన్... 'క్రియా' యూనివర్సిటీ వస్తోంది



యూనివర్సిటీ ప్రకటన సందర్భంగా రాజన్, ఆనంద్ మహీంద్రా, సజ్జన్ జిందాల్ తదితరులు

- కార్పొరేట్లతో కలిసి శ్రీసిటీలో ఏర్పాటు
- 2019 నుంచి క్లాసులు ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నారు. కొందరు కార్పొరేట్లతో కలిసి యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వీరిలో జేఎస్ డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్మన్ ఆనంద్ మహీంద్రా ఉన్నారు. చిత్తూరు జిల్లా శ్రీసిటీలో రానున్న ఈ యూనివర్సిటీకి 'క్రియా' అని పేరు పెట్టారు. క్రియా యూనివర్సిటీకి తొలుత రూ.750 కోట్ల నిధులు సమకూరతాయని ఇండస్‌ఇండ్ బ్యాంక్ చైర్మన్, యూనివర్సిటీ సూపర్‌వైజరీ బోర్డు చైర్మన్ ఆర్.శేషసాయి ముంబైలో తెలిపారు. దాతృత్వంలో భాగంగా కార్పొరేట్లు ఈ యూనివర్సిటీకి ఖర్చు చేస్తారన్నారు. యూనివర్సిటీ గవర్నింగ్ కౌన్సిల్ సలహాదారుగా రఘురామ్ రాజన్ వ్యవహరిస్తారు. యూనివర్సిటీ ఆఫ్ షికాగోకు చెందిన బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఫైనాన్స్ సబ్జెక్టును రాజన్ బోధిస్తున్న సంగతి తెలిసిందే.

క్లాసులు 2019 నుంచి..: యూనివర్సిటీలో 2019 జూలై నుంచి తొలి బ్యాచ్ ప్రారంభమవుతుంది. హాస్టల్ వసతితో కలిపి ఫీజు రూ.7–8 లక్షలు ఉండనుంది. లిబరల్ ఆర్ట్స్, సైన్సెస్‌లో బీఏ హానర్స్, బీఎస్సీ హానర్స్ డిగ్రీ కోర్సులు ఆఫర్ చేస్తారు. మెరిట్ ఆధారంగానే అడ్మిషన్లుంటాయి. తాత్కాలికంగా శ్రీసిటీలోని ఐఎఫ్ఎంఆర్ క్యాంపస్‌లో క్లాసులు ప్రారంభిస్తారు. తర్వాత సొంత భవనంలోకి మారుస్తారు. 200 ఎకరాల్లో నిర్మించే క్రియా యూనివర్సిటీ సొంత భవనం 2020 నాటికి సిద్ధమవుతుంది. ప్రపంచ అభివృద్ధిలో పాలుపంచుకునే నవతరం భారతీయులను ఇక్కడ తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా రాజన్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు అందుబాటులో లేని, భవిష్యత్‌కు అవసరమైన విద్యావిధానం తీసుకొస్తామని చెప్పారు. కాగా, జిందాల్, మహీంద్రాలు యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. పద్మభూషణ్ నారాయణన్ వఘుల్ కౌన్సిల్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. విద్యావేత్త సుందర్ రామస్వామి వైస్ చాన్స్‌లర్‌గా ఉంటారు.

2017లోనే మోసపూరితమైనవిగా

కనిష్క్, సంపత్ అకౌంట్లు!

న్యూఢిల్లీ: కనిష్క్ గోల్డ్, నాదెళ్ల సంపత్ జ్యూవెలరీ ప్రైవేట్ లిమిటెడ్ (ఎన్ఎస్‌జేపీఎల్) అకౌంట్లను 2017 చివరినాటికే మోసపూరితమైనవిగా వర్గీకరించడమైందని బ్యాంకింగ్ దిగ్గజం– స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) గురువారం ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది. చెన్నైకి చెందిన కనిష్క్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ అకౌంట్‌ను 2017 నవంబర్ 16న ఫ్రాడ్‌గా వర్గీకరించడం జరిగిందని పేర్కొంది. 21న మొత్తం విషయాన్ని ఆర్‌బీఐకి నివేదించినట్లు తెలిపింది. ఇక ఎన్ఎస్‌జేపీఎల్ అకౌంట్‌ను 2017 డిసెంబర్ 22న ఫ్రాడ్‌గా వర్గీకరించినట్లు వివరించింది.

జియోతో సావన్ జట్టు



న్యూఢిల్లీ: దాదాపు 1 బిలియన్ డాలర్ల పైగా విలువ చేసే డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాం నెలకొల్పే దిశగా జియో మ్యూజిక్, డిజిటల్ మ్యూజిక్ సేవల సంస్థ సావన్ చేతులు కలిపాయి. దేశీయంగా మ్యూజిక్ స్ట్రీమింగ్ మార్కెట్లో ఈ భాగస్వామ్యం జియో–సావన్ యూజర్ల సంఖ్యను మరింతగా పెంచుకునేందుకు తోడ్పడగలదని రిలయన్స్ జియో (ఆర్‌జియో) డైరెక్టర్ ఆకాశ్ అంబానీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ డీల్‌కి సంబంధించి జియో మ్యూజిక్ విలువ 670 మిలియన్ డాలర్లుగా లెక్కగట్టారు. ఒప్పందం ప్రకారం డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాంపై రిలయన్స్ 100 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుంది.

కోకిలా అంబానీపై కేసు కొట్టేసిన సెబీ



రిలయన్స్ గ్రూప్ వ్యవస్థాపకులు, ధీరుభాయ్ అంబానీ, సతీమణి కోకిలా అంబానీపై ఉన్న కేసును మార్కెట్ నియంత్రణ సంస్థ, సెబీ కొట్టేసింది. అనిల్ అంబానీ గ్రూప్‌కు చెందిన మూడు రిలయన్స్ కంపెనీలు–రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రియలన్స్ పవర్ షేర్ల లావాదేవీలకు సంబంధించి డిస్‌క్లోజర్ నిబంధనలను కోకిలాఅంబానీ ఉల్లంఘించారనే ఈ కేసును సెబీ కొట్టివేసింది.

భారత్‌లో ప్లాంట్లు పెట్టండి

బ్యాటరీ తయారీ కంపెనీలకు కేంద్రం సూచన



న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రభుత్వం భారీగా ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో దేశీయంగా ప్లాంట్లు ఏర్పాటు చేయాలంటూ బ్యాటరీ తయారీ సంస్థలకు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కే సింగ్ సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం తన వంతుగా పెట్టుబడులకు అనువైన పరిస్థితులు కల్పించడంలో మరింత సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. భారత్‌లో బ్యాటరీల తయారీని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలపై పరిశ్రమ వర్గాలతో సమావేశం అయిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. ఇప్పటికే ఎలక్ట్రానిక్ వాహనాల కోసం టెండర్లు జారీ చేయడంతో పాటు కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, రాబోయే రోజుల్లో కొనుగోళ్లు మరింతగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో వివరించింది.

జనవరిలో తగ్గిన టెలికం యూజర్ల సంఖ్య

117.5 కోట్లకు తగ్గుదల



న్యూఢిల్లీ: చిన్న ఆపరేటర్స్ నుంచి కస్టమర్స్ వైదొలుగుతూ ఉండటంతో టెలికం యూజర్ల సంఖ్య జనవరిలో 117.5 కోట్లకు తగ్గింది. '2017 డిసెంబర్‌లో 119.06 కోట్లుగా ఉన్న టెలికం సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య నెలవారీగా 1.32 శాతం క్షీణతతో 2018 జనవరిలో 117.5 కోట్లకు తగ్గింది' అని టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ వెల్లడించింది. మరోవైపు మొబైల్ సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య 116.74 కోట్ల నుంచి 115.19 కోట్లకు తగ్గింది. గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే ఇది 1.33 శాతం తగ్గుదల. భారీ టెలికం ఆపరేటర్ల కొత్త కనెక్షన్ల సంఖ్య 1.26 కోట్ల మేర పెరిగింది. ఇందులో అత్యధికంగా రిలయన్స్ జియో వాటా 83 లక్షలుగా ఉంది. నికరంగా భారతీ ఎయిర్‌టెల్ కొత్త సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య 15 లక్షల మేర పెరగ్గా, వొడాఫోన్ 12.82 లక్షలు, ఐడియా 11.44 లక్షలు, బీఎస్ఎన్ఎల్‌లో 3.96 లక్షల కొత్త కస్టమర్స్ చేరారు.

బ్రిటిష్ ఆసియన్స్‌లో ధనిక కుటుంబం.. హిందూజా

వరుసగా ఇది ఐదవ ఏడాది



లండన్: హిందూజా కుటుంబం బ్రిటన్‌లోని బ్రిటిష్ ఆసియన్లలో అత్యంత ధనిక కుటుంబంగా నిలిచింది. 2017లో ఈ కుటుంబ సంపద విలువ 22 బిలియన్ పౌండ్లు. హిందూజా కుటుంబానికి ఈ తరహా గుర్తింపు లభించడం ఇది వరుసగా ఐదవ ఏడాది. నలుగురు సోదరులు– శ్రీచంద్ పీ హిందూజా, గోపీచంద్ పీ హిందూజా, ప్రకాశ్ పీ హిందూజా, అశోక్ పీ హిందూజా నేతృత్వంలో లండన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిందూజా గ్రూప్– 2017లో వీరి కుటుంబ సంపద విలువను అంతక్రితం ఏడాదితో పోల్చితే 3 బిలియన్ పౌండ్లు పెంచింది. బ్రిటన్‌కు చెందిన ఆసియన్ మీడియా గ్రూప్ (ఏఎంజీ) ప్రచురించిన వార్షిక 'ఆసియన్ రిచ్ లిస్ట్' తాజా వివరాలను తెలిపింది.

రెండవ స్థానంలో లక్ష్మీ మిట్టల్

జాబితాలో రెండవ స్థానం– ఇండియన్ స్టీల్ దిగ్గజం– లక్ష్మీ నివాస్ మిట్టల్‌కు దక్కింది. ఆయన సంపద 14 బిలియన్ పౌండ్లు. 2016లో ఈ విలువ 12.6 బిలియన్ పౌండ్లు.

ఐదవ స్థానంలో అనిల్ అగర్వాల్

- పెట్రోకెమికల్, టెక్స్‌టైల్స్ కంపెనీ– ఇండోరమా కార్పొరేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ ప్రకాశ్ లోహియా 5.1 బిలియన్ పౌండ్ల సంపదతో మూడవ స్థానంలో నిలిచారు.
- నాల్గవ స్థానంలో 2.35 బిలియన్ పౌండ్లతో పాకిస్తానీ అన్వర్ పర్వేజ్ (బెస్ట్‌వే వ్యవస్థాపకులు) ఉన్నారు.
- రిటైల్ దిగ్గజాలు సిమన్, బాబీ అండ్ రాబిన్ అరోరా, మెటల్ కింగ్ అనిల్ అగర్వాల్‌లు 2.3 బిలియన్ పౌండ్ల సంపదతో సంయుక్తంగా ఐదవ స్థానంలో నిలిచారు.

సంపద మొత్తం 80.2 బిలియన్ డాలర్లు...

- దక్షిణాసియాలో మూలాలు ఉన్న 101 మంది బ్రిటన్ మిలియనీర్ల సంపద మొత్తంగా చూస్తే, 2017లో 80.2 బిలియన్ పౌండ్లు. 2016తో పోల్చితే ఈ సంపద 11 బిలియన్ పౌండ్లు పెరిగింది. వీరిలో మొదటి 10 మంది ప్రముఖ బ్రిటిష్ ఆసియన్ల సంపద 54.25 బిలియన్ పౌండ్లు. మొత్తం సంపదలో ఇది 68 శాతం.
- తాజా జాబితాను లండన్‌లో జరుగుతున్న 21వ వార్షిక ఆసియన్ బిజినెస్ అవార్డుల కార్యక్రమంలో లాంఛనంగా ఆవిష్కరిస్తారు. ఆర్థికంగా సవాళ్లు ఉన్నా... బ్రిటన్ ఆసియన్లు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుండటం గమనార్హం.

ఐసీఐసీఐ బ్యాంకుకూ...

ఈ అవార్డుల కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ (ఆసియన్ బిజినెస్ బ్యాంక్ ఆఫ్ ది ఇయర్), హోటల్స్ వ్యాపారవేత్త జోగిందర్ సింగ్ (బిజినెస్‌మెన్ ఆఫ్ ది ఇయర్), బ్రిటన్‌లో డిష్యూమ్ ఇండియన్ రెస్టారెంట్ల చైన్ చీఫ్ షామిల్ తక్రార్ (రెస్టారెంట్ ఆఫ్ ది ఇయర్)లకు కూడా ప్రతిష్టాత్మక అవార్డులు దక్కుతుండటం గమనార్హం.

స్టాక్ మార్కెట్ డేటా

టర్నోవర్ (రూ. కోట్లలో)	
బీఎస్ఈ	3,393
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	32,450
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	7,84,704
ఎఫ్ఐఐ	1,628
డీఐఐ	- 935

బులియన్ (రూ.లలో)

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	30,835	▲	160
బంగారం (99.5, 10గ్రా)	30,685	▲	160
వెండి (కిలో)	38,465	▼	15
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		–
బంగారం (22 క్యారెట్లు)	29,390	▲	160
వెండి (కిలో)	– –		–
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	30,810	▲	140
బంగారం (22 క్యారెట్లు)	29,340	▲	130
వెండి (కిలో)	41,600	▲	100
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	31,450	▲	100
బంగారం (22 క్యారెట్లు)	29,120	▲	50
వెండి (కిలో)	39,600		0
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	31,230		0
బంగారం (22 క్యారెట్లు)	29,210		0
వెండి (కిలో)	41,100	▲	100
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	31,800		
బంగారం (22 క్యారెట్లు)	29,350		
వెండి(కిలో)	39,600		
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	31,780	▲	180
బంగారం (22 క్యారెట్లు)	29,390	▲	160
వెండి (కిలో)	39,600		0

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	65.52 (రాత్రి 11.00కు)	$64.30 (గురువారం ముగింపు)
బ్రెంట్	69.73 (రాత్రి 11.00కు)	$68.91 (గురువారం ముగింపు)

వడ్డీ రేట్లు (అంకెలు శాతాల్లో)

బేస్‌రేట్ రేంజ్	8.65 – 9.45
డిపాజిట్ రేట్ రేంజ్ (ఏడాది)	6.25 – 6.75
డాలర్ లిబార్(6 నెలలు)	2.30

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 24-3-2018

విశాఖ	325–00
చిత్తూరు	363–00
వరంగల్	317–00
ముంబై	355–00
చెన్నై	370–00
విజయవాడ	310–00
గోదావరి	310–00
నమక్కల్	360–00
22–3–2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	315–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.75
బెంగళూరు	350–00
కోల్‌కతా	352–00
ఢిల్లీ	310–00


ఒక కంపెనీ.. 22 బ్రాండ్లు!

- దేశంలో ఏకైక స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ ప్లాంట్ ప్లసెరో
- నెలకు 3 లక్షల బాటిళ్ల విక్రయం; రూ.2.5 కోట్ల ఆదాయం
- 9 నెలల్లో విపణిలోకి లంచ్ బాక్స్, కంటైనర్స్ విడుదల
- 'స్టార్టప్ డైరీ'తో ప్లసెరో ఇంటర్నేషనల్ సీఈఓ వేదాంత్ పాడియా



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశంలో స్టార్టప్స్ హవా మొదలయ్యాక.. వయసు, అనుభవంతో సంబంధం లేకుండా సక్సెస్ సాధించిన వారు చాలామందే ఉన్నారు. ప్లసెరో ఇంటర్నేషనల్ కూడా ఈ కోవలోదే. పట్టుమని పాతికేళ్లు లేని ఢిల్లీ కుర్రాడు స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించేసి.. విజయవంతంగా నడిపిస్తున్నాడు. దేశంతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా తదితర దేశాలకూ ఎగుమతి చేస్తున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 22 బ్రాండ్లు.. నెలకు 3 లక్షల బాటిళ్లు.. రూ.2.5 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే స్థాయికి కంపెనీని తీసుకెళ్లాడు. మరిన్ని వివరాలు ప్లసెరో ఇంటర్నేషనల్ సీఈఓ వేదాంత్ పాడియా 'స్టార్టప్ డైరీ'తో పంచుకున్నారు.

''ఢిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక మార్కెటింగ్‌లో పలు ఆన్‌లైన్ కోర్సులు చేశా. తర్వాత పాకెట్ యాడ్ పేరిట ప్రకటనల విభాగంలో సేవలందించే స్టార్టప్‌ను ప్రారంభించా. సరైన వ్యాపార విధానం లేకపోవటం, అంతర్గత సమస్యలు, ఇతరత్రా కారణాల వల్ల దీన్ని మూసేశా. రెండేళ్ల తర్వాత ప్లాస్టిక్ బాటిల్స్‌కు ప్రత్యామ్నాయం చూపించాలని సంకల్పించి.. రూ.3 కోట్లతో 2015 మార్చిలో ప్లసెరో ఇంటర్నేషనల్‌ను ప్రారంభించా. దేశంలో స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ తయారు చేసే ఏకైక సంస్థ ప్లసెరోనే. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మిల్టాన్, సెల్లో వంటి కంపెనీలు ఆయా ఉత్పత్తులను చైనా నుంచి దిగుమతి చేసుకుంటాయి. మేకిన్ ఇండియా ఉత్పత్తే మా ప్రత్యేకత.



22 బ్రాండ్లు... ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ కొనుగోలు

ప్లసెరో నుంచి పెక్స్‌పో, డ్యూమా, క్యాన్‌టాస్, ఎన్ డ్యూరా తదితర 22 బ్రాండ్ల వాటర్ బాటిల్స్ ఉన్నాయి. ఫ్రిడ్జ్, స్పోర్ట్స్, థర్మో మూడు విభాగాల్లో బాటిల్స్ ఉంటాయి. 500 ఎంఎల్, 750 ఎంఎల్ 1,000 ఎంఎల్ సైజుల్లోని బాటిల్స్ ధరలు రూ.325 నుంచి రూ.1,999 వరకూ ఉన్నాయి. దేశంలో 102 మంది డీలర్లున్నారు. ఆన్‌లైన్‌లో విక్రయాల కోసం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం. వచ్చే 6 నెలల్లో సొంత ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభిస్తాం. బిగ్ బజార్, డీమార్ట్ వంటి హైపర్‌మార్కెట్లతో పాటూ టెలిషాపింగ్ లోనూ కొనుగోలు చేయొచ్చు.

నెలకు 3 లక్షల విక్రయాలు; 25 శాతం ఎగుమతులే

ఢిల్లీ–హర్యానా సరిహద్దులోని సోనిపట్‌లో 4 ఎకరాల్లో ప్లాంట్ ఉంది. నెలకు 7 లక్షల బాటిళ్ల తయారీ సామర్థ్యం. ప్రస్తుతం 60 శాతమే వాడుతున్నాం. దేశంతో పాటూ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, దుబాయ్‌లోనూ నెలకు 3 లక్షల బాటిల్స్ విక్రయిస్తున్నాం. ప్రధాన బ్రాండ్ అయిన పెక్స్‌పో నెలకు ఆన్‌లైన్‌లో 10 వేలు, డీలర్‌షిప్స్ ద్వారా 85 వేలు విక్రయమవుతోంది. మొత్తం అమ్మకాల్లో ఎగుమతుల వాటా 25 శాతం వరకుంటుంది. మా విక్రయాలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఎక్కువ. మా మొత్తం వ్యాపారంలో ఏపీ, తెలంగాణ వాటా 15 శాతం. గతేడాది ఈ రెండు రాష్ట్రాల్లో 62 వేల బాటిల్స్ విక్రయించాం. ప్రస్తుతం నెలకు 2.5 కోట్ల ఆదాయాన్ని సాధిస్తున్నాం. నికర లాభం 18% ఉంటుంది. గతేడాది రూ.30 కోట్ల టర్నోవర్ నమోదు చేశాం. ప్రతి నెలా 35% వృద్ధిని నమోదు చేస్తున్నాం.

రూ.10 కోట్ల నిధుల సమీకరణ..

వచ్చే ఏడాది కాలంలో రూ.60 కోట్ల ఆదాయం, 50 లక్షల విక్రయాలకు చేరాలని లక్ష్యించాం. సౌదీ అరేబియా, యూఏఈ దేశాలకూ విస్తరిస్తాం. ఈ ఏడాది ముగిసేలోగా లంచ్ బాక్స్‌లు, కంటైనర్స్‌ను మార్కెట్లోకి విడుదల చేయనున్నాం. ప్రస్తుతం సంస్థలో 225 మంది ఉద్యోగులున్నారు. తొలిసారిగా రూ.10 కోట్ల నిధుల సమీకరణ చేయాలని నిర్ణయించాం. చర్చలు ప్రారంభమయ్యాయి. ఏడాదిలో ముగిస్తాం''.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే **startups@sakshi.com** కు మెయిల్ చేయండి...

టాటా స్టీల్ చేతికి భూషణ్ స్టీల్ !

- సక్సెస్ ఫుల్ బిడ్డర్‌గా ఎంపిక
- అతి పెద్ద ఉక్కు కంపెనీగా టాటా స్టీల్!



న్యూఢిల్లీ: దివాళా ప్రక్రియలో ఉన్న భూషణ్ స్టీల్ కంపెనీని బిడ్డింగ్‌లో దక్కించుకున్నామని టాటా గ్రూప్‌కు చెందిన టాటా స్టీల్ తెలిపింది. ఎంత ధరకు ఈ కంపెనీని చేజిక్కించుకున్న వివరాలను టాటా స్టీల్ వెల్లడించలేదు. అయితే రూ.35,000 కోట్లకు (అంతా నగదులోనే)భూషణ్ స్టీల్ టాటా స్టీల్ పరం కానున్నదని పరిశ్రమ వర్గాలంటున్నాయి.

భూషణ్ స్టీల్ విజయవంతమైన రిజల్యూషన్ అప్లికెంట్‌గా రుణదాతల కమిటీ తమను నిర్ణయించిందని టాటా స్టీల్ పేర్కొంది. భూషణ్ స్టీల్‌ను చేజిక్కించుకోవడానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ), కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) వంటి సంస్థల ఆమోదాలు పొందాల్సి ఉందని వివరించింది. రూ.48,100 కోట్ల రుణాల చెల్లింపుల్లో విఫలమైనందుకు రుణ దాతల కమిటీ భూషణ్ స్టీల్‌పై ఎన్‌సీఎల్‌టీలో దివాలా ప్రక్రియను ప్రారంభించింది. భూషణ్ స్టీల్ కొనుగోలుకు ఆసక్తి గల కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. టాటా స్టీల్‌తో పాటు జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఒక ప్రైవేట్ ఈక్విటీ సంస్థతో కలసి భూషణ్ స్టీల్ ఉద్యోగులు బిడ్‌లు దాఖలు చేశారు. చివరకు విజయవంతమైన బిడ్డర్‌గా టాటా స్టీల్ నిలిచింది. భూషణ్ స్టీల్ చేరికతో టాటా స్టీల్ భారత్‌లోనే అతి పెద్ద ఉక్కు కంపెనీగా అవతరించనున్నది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌ను తోసిరాజని టాటా స్టీల్ ఈ స్థానానికి ఎగబాకుతుంది.

టోటెమ్ బకాయిలకు పూర్తి కేటాయింపులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడి



న్యూఢిల్లీ: టొటొమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రుణాలకు పూర్తి కేటాయింపులు ఉన్నాయని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. రూ.1,394 కోట్ల రుణ మోసం కేసు తాజాగా వెలుగులోకి రావడంతో హైదరాబాద్‌కు చెందిన టొటొమ్ కంపెనీకి అధికంగా రుణాలిచ్చిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్ శుక్రవారం 8 శాతం పతనమైంది. టొటొమ్ కంపెనీ మొత్తం 8 బ్యాంక్‌ల నుంచి తీసుకున్న రుణాలు రూ.1,394 కోట్లకు చేరాయని, దీంట్లో తమ వాటా రూ.314 కోట్లని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరణ ఇచ్చింది. 2012లోనే ఈ బకాయిని మొండి బకాయిగా వర్గీకరించామని, ఈ ఏడాది జనవరి నాటికి రూ.163.64 కోట్ల వడ్డీని కూడా కలుపుకొని ఈ మొత్తం రూ.314 కోట్లకు పెరిగిందని వివరించింది. ఈ మొండి బకాయికి వంద శాతం కేటాయింపులు జరిపామని, తాజా సీబీఐ కేసు కారణంగా తమపై ఎలాంటి ప్రభావం ఉండబోదని బ్యాంక్ స్పష్టం చేసింది.

ఆండ్రాయిడ్ ఓరియోలో లావా కొత్త స్మార్ట్‌ఫోన్

ధర రూ.4,400 • రూ.2,000 ఎయిర్‌టెల్ క్యాష్ బ్యాక్ ఆఫర్



న్యూఢిల్లీ: మొబైళ్లు తయారు చేసే లావా కంపెనీ ఆండ్రాయిడ్ ఓరియో(గో ఎడిషన్)లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తెచ్చింది. జడ్50 పేరుతో ఈ స్మార్ట్‌ఫోన్‌ను టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ భాగస్వామ్యంతో తక్కువ ధరకే అందిస్తున్నామని లావా తెలిపింది. ఈ స్మార్ట్‌ఫోన్ అసలు ధర రూ.4,000 అని భారతీ ఎయిర్‌టెల్ మేరా పెహ్లా స్మార్ట్‌ఫోన్(నా తొలి స్మార్ట్‌ఫోన్) కార్యక్రమంలో భాగంగా ఆ కంపెనీ రూ.2,000 క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ని ఇస్తోందని, దీంతో ఈ ఫోన్ రూ.2,400కే లభిస్తుందని వివరించింది. ఈ జడ్50 స్మార్ట్‌ఫోన్‌లో 4.5 అంగుళాల డిస్‌ప్లే, 1.1 గిగాహెట్జ్ క్వాడ్–కోర్ ప్రాసెసర్, 1 జీబీ ర్యామ్, 8 జీబీ ఇంటర్నల్ స్పేస్, 5 మెగా పిక్సెల్ రియర్, ఫ్రంట్ కెమెరా విత్ ఫ్లాష్ వంటి ప్రత్యేకతలున్నాయని పేర్కొంది. ఈ స్మార్ట్‌ఫోన్ లక్షకు పైగా రిటైల్ స్టోర్స్‌లతో పాటు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, స్నాప్‌డీల్ వంటి ఈ కామర్స్ వెబ్‌సైట్‌ల్లో కూడా లభిస్తుందని పేర్కొంది.

గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్‌లో ఆండ్రాయిడ్ ఓరియో గో ఎడిషన్‌లో ఒక స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తెచ్చింది. ఈ ఓఎస్‌పై పనిచేసే స్మార్ట్‌ఫోన్‌లో యాప్‌లు తక్కువ డేటాను వినియోగించుకుంటూనే వేగంగా పనిచేస్తాయి.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	362.4	358.25
AMBUJA CEME	227.2	228.25
ASIAN PAINT	1112.65	1107.1
AXIS BANK L	499.5	518.2
BAJAJ AUTO	2789.95	2834.95
BAJAJ FINAN	1685.3	1695.6
BHARTI AIRT	412.7	415.6
BOSCH LIMIT	17361.8	17350.2
BHARAT PETR	413.45	414.7
CIPLA LTD	538.4	540.75
COAL INDIA	269.95	269.4
EICHER MOTO	27896.1	28030.5
GAIL (INDIA	439.6	438.4
HCL TECHNOL	957.4	930.55
HDFC LTD	1789.6	1809.55
HDFC BANK L	1841.55	1867.75
HERO MOTOCO	3413.75	3452.3
HINDALCO I	206.1	216.8
HINDUSTAN P	339	342.85
HINDUSTAN Unili.	1301.65	1311.85
INDIABULLS	1200.4	1220.35
ICICI BANK	275.55	283.25
INDUSIND BA	1749.5	1753.1
BHARTI INFR	342.5	335.2
INFOSYS LIM	1167.6	1161.3
INDIAN OIL	168.85	170.1
ITC LTD	256	258.3
KOTAK MAHIN	1038.8	1053.05
LARSEN & TO	1267.9	1296.25
LUPIN LIMIT	734.5	758.5
MAHINDRA &	732.9	730.85
MARUTI SUZU	8607.25	8696.55
NTPC LTD	170.05	170.95
OIL AND NAT	177.4	178.9
POWER GRID	194.25	192.7
RELIANCE IN	893.9	908.15
STATE BANK	234.8	241.55
SUN PHARMAC	502.4	508.4
TATA MOTORS	330.85	338.2
TATA STEEL	566.5	580.9
TATA CONSUL	2818.15	2831.35
TECH MAHIND	623.35	619.05
ULTRATECH C	3873.75	3925.15
UPL LIMITED	704.75	716.9
VEDANTA LIM	276	291.8
WIPRO LTD	284.65	288.45
YES BANK LI	286.65	298.25
ZEE ENTERTA	569.4	559.2
ADANI PORT	363.7	370

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1277.9	1289.8
ACC LIMITED	1528.55	1549.4
ASHOK LEYLA	142.05	142
BAJAJ FINSE	5126.7	5119.85
BANK OF BAR	133.2	134.95
BHARAT ELEC	139.95	143.4
BHEL	81.4	81.4
BRITANNIA I	4839.65	4838.2
CADILA HEAL	370.35	377.3
COLGATE PAL	1037.2	1045.2
CONTAINER C	1210.3	1180.95
CUMMINS IND	733.7	732.95
DABUR INDIA	318.2	316.95
DLF LIMITED	203	213.2
AVENUE SUPE	1281.1	1320.45
EMAMI LIMIT	1060.15	1056.85
GLAXOSMITHK	2174.3	2215.05
GLENMARK PH	535.4	544.85
GODREJ CONS	1094.9	1084.05
GLAXOSMITHK	6426	6426.1
HAVELLS IND	492.65	495.9
HINDUSTAN Zinc	301.45	312.75
ICICI PRU L	381.6	378.05
IDEA CELLUL	77.65	77.6
INTERGLOBE	1247.1	1258.7
JSW STEEL L	286	286
LIC HOUSING	519.85	525.25
MARICO LIMI	325.55	322.95
UNITED SPIR	3078.95	3054.6
MOTHERSON S	306.15	310.95
MRF LTD	69236.9	69489.3
NHPC LTD	26.55	26.2
NMDC LTD.	120.15	121
ORACLE FIN	3797.2	3816.05
OIL INDIA L	349.95	341.35
PIRAMAL ENT	2395.4	2477.7
PETRONET LN	232	234.15
POWER FIN C	85.15	86.8
P&G HYGIENE	9252.85	9320.1
PIDILITE IN	902.2	908.1
PUNJAB NATI	93.15	96.55
RURAL ELEC	123.45	126.4
STEEL AUTHO	68.7	73.7
SHREE CEMEN	16039.3	16354.45
SIEMENS LTD	1090.9	1095.55
SHRIRAM TRA	1394.1	1401.1
SUN TV NETW	831.25	848.25
TATA POWER	80	80
TITAN COMPA	895.05	887.55
TORRENT PHA	1250.8	1247.8

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	9.11	9.13
Alphageo	730	744.1
Alu Flouride	103.05	104.8
Amar Raja Bat	770.5	779.4
And Bank	39.9	42
And Cemen	9.45	9.67
And Paper	289	291.1
And Petro	51.35	54
Anjani Portl	175.85	177.05
Aries Agro Ltd	180	184.4
Aurobindo Ph	550.55	556.95
Avantel Soft	519.25	525.9
Avanti Feeds	2164.7	2246.3
AvonOrg	10.3	10.83
BKV Industrs	1.6	1.6
BN Rathi Sec	37	38.2
Balaji Amin	568	572.4
Bambino Agro	220	221.05
Baron Info	0.3	0.31
Bartronics	10.04	10.56
Bhagira Chem	272.1	299
Bhagya Nag	42.9	44.85
Bhagya Wood	25.6	25.9
Brilliant Sec	9.12	9.59
CIL Securi	26.1	26.55
Color Chip	32	32.25
Cont Coffee	286	275.9
CoroFert	519.6	519.85
Cosboard Ind	26.5	27.65
Country Club	11.4	11.95
Cubex Tub	21.4	21.4
Cybermate	2.5	2.66
DR Reddy	2073.8	2107.7
Danlaw Tec	72	74.85
DecCement	522	517.25
Divi's Lab	1033.3	1069.05
Divya Granit	97.95	98.3
Dolphin Medi	1.19	1.25
Dredgin Corp	591	624.5
Empee Sugars	2.75	2.89
Everest Org	112	116.85
Fortune Info	74	75.6
Four Soft	69.9	68.25
GMR Ferro	2.7	2.73
GMR Infra	16.65	17.5
GVK Power	13.35	14
Galada Tele	7	7.05
Gati Corpn	97.2	99.8
Gayatri Proj	180.75	187.45
Gayatri Sugrs	10.25	10.15
Gennex Lab	3.78	3.87
GodavDru	31.3	32.05
Goldstn Tele	182.1	186.2
Goldstone Tech	12.29	12.57
Granules (I)	103.35	104.6
HBL Nife Pow	43.75	46.65
HYDIndus	1495.9	1569.05
Heritage Food	716.1	727.75
HindFlurocarb	10.09	9.61
ICSA Ltd	2.83	2.81
IDL Industrs	498.1	509.05
IKF Soft	0.56	0.57
IQMS Soft	15.45	14.75
IVRCL Infras	3.38	3.55
Incap	86.7	82.8
IndoNationl	820.05	826.8
Infotech En	660.9	658.95
Innaredy Com	2.83	2.81
Invinex Lab	106	101.2
JSTL	40	42.05
KCP LTD	114.85	113.25
KNR Constructio	290.65	291.2
Kabsons Indu	6.01	6.32
KakatiCem	233	243.35
Kallam Spg	29.7	30.65
Kernex Micro	37.8	39.45
Krebs Bio	168	167
LGS Global	4.39	4.62
LancoIndus	309.95	315.65
Lokesh Mach	50	52.6
Lotus Choc	49.3	48.9
MIC Elec	4.75	4.99
Madhucon Proje	20.5	21.35
Maytas Infra	31.55	32.5
Mold-tek	48.75	50.55
Moldtek Plastic	307	314.4
Moschip Semi	32	33.15
NCLInd	216.5	222.75
NETTLINX	76.5	79.4
NMDC Ltd	119.35	121.05
NagarAgrich	40.25	41.55
NagarConst	115.4	118.9
Natco Pharma	789.3	781.85
Nava Bh Ventur	132.4	136
Neha Inter	6.25	6.4
Neocure Ther	3.42	3.59
Neuland Lab	694.3	709.9
Nihar Info Glo	13.9	14.5
Nile	686	710.65
Oil Country	31.35	33.8
Online Media	0.35	0.36
Padmalaya Tele	3.2	3.29
Pankaj Poly	9	8.84
Panyam Cemen	39.65	41
Peeti Securt	8.07	7.92
PennInd	51.85	53.45
Phytochem I	61.9	62.3
Pitti Lamin	80.7	82.65
Pokarna	190	198.45
Prajay Engs	11.41	12.01
PremiExpl	328.5	336.65
Prism Cement	108.25	114.3
Raasi Refrac	3.71	3.9
Rain Industries	373.45	380.65
Raj Packagin	36	36
Ram Informat	36.9	38.7
Reg.Ceramic	5.39	5.25
Restile Cer	6.1	7.1
Sagar Cem	891.45	883.9
Samkrg Pist	272	279.05
Sampre Nutri	49.95	50
SangInd	110	114.8
Satvah. Ispat	18.8	19.5
South Bio Tech	2.22	2.25
South Magnes	21.7	20.75
SrRayAlk	51	52.05
Srinivasa Ship	49.5	52.35
Starchik Sp	22	21.25
Sujana Metal	1.09	1.05
Sujana Towers	3.26	3.42
Sujana Univers	0.71	0.74
Surana Tele	4.72	4.76
Suryachakra Pow	0.84	0.87
Suryalata Sp	141.2	143.5
SuvarCem	117.6	118.95
Suven Pharma	168.75	169.95
TCI Finance	23.95	24.15
Taj Gvk Hotel	155.1	158.85
Tanla Solutions	30.75	33
Trans Biotek	2.27	2.19
Transport Co	259.65	264.4
Trendy Knit	0.22	0.22
Usher Agro	4.44	4.46
VBC Ferro	37.95	39.9
VST Indus	2896	2952
Vamshi Rubb	47	46.6
Viceroy Hotels	14	14.7
VijayTextil	39.5	41.5
Vimta Labs	180.9	190.4
Virat Crane	54	55.05
Virinchi Con	102.4	102.2
VisakaInd	638.35	666.25
Vision Tech	1.44	1.38
Vista Pharma	37.05	39
Vivimed Labs	72.85	76.7
Vjil Consult	15.65	16.35
ZenoTech Lab	40	40

వైభవంగా విధుశేఖర భారతి
మహాస్వామి శోభాయాత్ర



ప్రత్యేక వాహనంపై ఆశీనులైన విధుశేఖర భారతీ మహాస్వామి

నరసరావుపేటఈస్ట్: గుంటూరు జిల్లా నరసరావుపేట పట్టణంలోని పాతూరులో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక ఉత్సవాలకు హాజరైన శ్రీ శృంగేరి శారదా పీఠ ఉత్తరాధికారి శ్రీ విధుశేకర భారతీ మహాస్వామికి ఘన స్వాగతం లభించింది. చిలకలూరి పేటరోడ్డులోని ఓవర్ బ్రిడ్జి వద్ద నుంచి స్వామివారి శోభాయాత్ర శుక్రవారం రాత్రి 7 గంటలకు ప్రారంభమైంది. దాదాపు అరకిలోమీటరు పొడవునా దేవతా వేషధారులు, కేరళ తరహా సంప్రదాయ వాద్యకారులు, అశ్వాలు, వృషభాలతో శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. ఈ శోభాయాత్రలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీ విధుశేఖరస్వామి ఆశీనులయ్యారు. ఓవర్ బ్రిడ్జి వద్ద స్వామివారికి శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, ఆదాయ కమిటీ అధ్యక్షుడు మద్ది బాల సుబ్రమణ్యం, పట్టణ ప్రముఖులు స్వాగతం పలికారు.

బీసీ కమిషన్ చైర్మన్ రాజీనామా

తాను నిర్వర్తించాల్సిన పని పూర్తయ్యిందని వెల్లడి

- అందుకే పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రభుత్వానికి లేఖ
- ముఖ్యమంత్రి తీరుతో విసుగెత్తి మంజునాథ్ రాజీనామా?
- కమిషన్ సభ్యులతో నివేదిక తెప్పించుకున్న చంద్రబాబు
- నేటికీ అధికారికంగా బీసీ కమిషన్ నివేదిక అందుకోని ప్రభుత్వం



సాక్షి, అమరావతి

బీసీ కమిషన్ చైర్మన్ కేఎల్ మంజునాథ్ తన పదవికి రాజీనామా చేశారు. తాను నిర్వర్తించాల్సిన పని పూర్తయినందున పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాజీనామా లేఖను ప్రభుత్వానికి పంపించారు. నిజానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుతో పూర్తిగా విసిగిపోయి ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించే అంశంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి, నివేదిక ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం బీసీ కమిషన్‌కు అప్పగించింది. ఈ కమిషన్‌కు కేఎల్ మంజునాథ్‌ను చైర్మన్‌గా నియమించింది. అన్ని జిల్లాల్లోనూ బీసీ కమిషన్ పర్యటించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తులు పరిశీలించి, నివేదికను రూపొందించింది. నివేదికను కమిషన్ చైర్మన్ అధికారికంగా పంపించకముందే ఇది ముఖ్యమంత్రి చేతుల్లోకి వెళ్లింది. కమిషన్ సభ్యుల్లో తమకు అనుకూలురైన కొందరి చేత నివేదిక కాపీని చంద్రబాబు తెప్పించుకున్నారు. బీసీ కమిషన్‌కు ఏమాత్రం విలువ ఇవ్వకుండా తన ఇష్టప్రకారమే వ్యవహరించారు. దీంతో కమిషన్ చైర్మన్ మంజునాథ్ కినుక వహించారు. అప్పటి నుంచి కార్యాలయానికి కూడా రాలేదు. ముఖ్యమంత్రి నుంచి అవమానాలు ఎదురుకావడంతోపాటు ఆయన కనుసన్నల్లో పనిచేస్తున్న కమిషన్ సభ్యులు తనను లక్ష్యపెట్టకపోవడంతో మంజునాథ్ ఆవేదనకు గురై చివరకు పదవి నుంచి తప్పుకున్నట్లుసమాచారం. విలువ లేని కమిషన్‌కు చైర్మన్‌గా కొనసాగడం వ్యర్థమని ఆయన నిర్ణయానికొచ్చినట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి చెప్పినట్లే చేయాలా?

బీసీ కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అధికారికంగా అందజేస్తామని చెప్పిన చైర్మన్ మాట ఇప్పటికీ నెరవేరలేదు. 2017 డిసెంబర్ 9న నివేదికను కమిషన్ మెంబర్ సెక్రటరీ కృష్ణమోహన్ ద్వారా అధికారికంగా ప్రభుత్వానికి అందిస్తామని మంజునాథ్ చెప్పారు. అయితే, ప్రభుత్వ పెద్దల బలవంతంపై సెలవులో వెళ్లిన కృష్ణమోహన్ అప్పట్లో నెల రోజులపాటు కనిపించలేదు. బీసీ కమిషన్‌లోని కొందరు సభ్యులు తనకు తెలియకుండా నివేదికను ముఖ్యమంత్రి చేతికి ఇవ్వడంపై మంజునాథ్ అప్పట్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో తాను లేని సమయంలో నివేదిక కాపీని తీసుకుపోయారని ఆయన పేర్కొన్నారు. అధికారికంగా బీసీ కమిషన్ నివేదిక ఇవ్వకపోయినా ఇచ్చినట్లు ఎలా భావిస్తారని చైర్మన్ అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. తాను చెప్పినట్లే నివేదిక తయారుచేసి ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పడాన్ని ఆయన వ్యతిరేకించినట్లు సమాచారం. నివేదిక సమర్పించే పని పూర్తయినందున తాను పదవి నుంచి తప్పుకుంటున్నట్లు రాజీనామా లేఖలో మంజునాథ్ పేర్కొన్నారు.

చైర్మన్‌ను పక్కనపెట్టిన సీఎం

టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఐదుగురు సభ్యులతో బీసీ కమిషన్‌ను నియమించింది. కమిషన్‌కు రిటైర్డ్ జస్టిస్ కేఎల్ మంజునాథ్ చైర్మన్‌గా, రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వర సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ప్రొఫెసర్ మల్లెల పూర్ణచంద్రరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీమంతుల సత్యనారాయణ సభ్యులుగా, ఎ.కృష్ణమోహన్ మెంబర్ సెక్రటరిగా ఉన్నారు. వీరంతా పలు జిల్లాల్లో పర్యటించి కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడంలో ఎదురయ్యే సమస్యలపై అధ్యయనం చేశారు. ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు తీర్మానం చేసే విషయంలో సభ్యుల మధ్య విభేదాలు తలెత్తాయి. కమిషన్ చైర్మన్‌తో ప్రమేయం లేకుండా, పూర్ణచంద్రరావు, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యంల ద్వారా ముఖ్యమంత్రి నివేదిక వివరాలు తెప్పించుకున్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదించినట్లు ప్రకటించారు. బలిజ, ఒంటరి, తెలగలకు రిజర్వేషన్ ఇవ్వాలని, కాపులకు ఇవ్వాల్సిన అవసరం లేదని బీసీ కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే, దీనిని కొందరు సభ్యులు వ్యతిరేకించినట్లు తెలిసింది.

నాకు కొన్ని విలువలు ఉన్నాయి: మంజునాథ్

పని లేకుండా జీతం తీసుకోవడం తనకు ఇష్టం లేదని, అందుకే బీసీ కమిషన్ చైర్మన్ పదవికి రాజీనామా చేశానని కేఎల్ మంజునాథ్ చెప్పారు. ఆయన శుక్రవారం 'సాక్షి'తో మాట్లాడారు. తనకు కొన్ని విలువలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. బీసీ కమిషన్ పని డిసెంబర్‌లోనే పూర్తయిందని, అప్పటివరకే జీతం తీసుకున్నానని వెల్లడించారు. రెండేళ్లపాటు విధి నిర్వహణలో ఉన్నట్లు తెలిపారు. నివేదికను ప్రభుత్వానికి ఇప్పటికీ ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించగా... తాను మెంబర్ సెక్రటరీకి ఇచ్చానని, అంటే తన పని పూర్తయినట్లేనని పేర్కొన్నారు. కమిషన్ సభ్యులు కొనసాగుతారా? వారు కూడా రాజీనామా చేస్తారా? అని అడగ్గా... ఆ విషయం నాకు తెలియదన్నారు. వారు కొనసాగాలనుకుంటే కొనసాగవచ్చని చెప్పారు.


కేంద్ర పథకాల ఖర్చుపై లెక్కలడిగింది నిజమే

ఎంపీ మేకపాటి ప్రశ్నకు కేంద్రం సమాధానం



సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఏటా చేస్తున్న ఖర్చు వివరాలను కేంద్ర ప్రభుత్వం అడిగిన మాట వాస్తవమేనని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పి.రాధాకృష్ణన్ తెలిపారు. ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా లోటు ఉన్న రాష్ట్రమేనా? ప్రాజెక్టులను పూర్తి చేసే పరిస్థితిలో గానీ, అత్యవసర ప్రాజెక్టులు అమలు చేసే పరిస్థితిలో గానీ లేదా? అని ప్రశ్నించగా 'లేదు. కేంద్రం పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా 2014-15 రెవెన్యూ లోటు భర్తీకి రూ.4,118 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.3,980 కోట్లు చెల్లించింది. దీనికితోటు పన్నుల వాటా పంపిణీ అనంతరం ఏపీకి రెవెన్యూ లోటు గ్రాంటు కింద పద్నాలుగో ఆర్థిక సంఘం కాలానికి రూ.22,212 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఇందులో ఇప్పటివరకు రూ.15,969 కోట్లు ఇచ్చాం..' అని పేర్కొన్నారు.

ఆ ప్రతిపాదనలు పంపలేదు



ప్రకాశం జోన్ పరిధిలోని ఆయుష్ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది భర్తీకి ప్రతిపాదనలేవీ కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు పంపలేదని ఆ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు ఆయన ఈ సమాధానం ఇచ్చారు.

సూళ్లూరుపేటలో రైళ్లు ఆపండి



సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లను ఆపాలని తిరుపతి ఎంపీ వెలగపల్లి వరప్రసాదరావు కేంద్ర రైల్వే సహాయ మంత్రి మనోజ్ సిన్హాకు విజ్ఞప్తి చేశారు. షార్‌పై ఆధారపడిన దాదాపు 5 వేల కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయన్నారు. హౌరా మెయిల్, కోరమండల్ ఎక్స్‌ప్రెస్, జీటీ ఎక్స్‌ప్రెస్, తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లను ఇక్కడ ఆపాలని ఆయన కోరారు.

ఏపీలో పేదరికం పెరిగింది

- అసెంబ్లీలో మంత్రి యనమల వెల్లడి
- బిలియనీర్లు, మిలియనీర్ల సంపద పైపైకి
- రాష్ట్ర వృద్ధిరేటులో సామాన్యుల వాటా రెండు శాతమే

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఒకవైపు బిలియనీర్లు, మిలియనీర్ల సంఖ్య, వారి సంపద వృద్ధి చెందుతుండగా, మరోవైపు పేదరికం పెరుగుతోందని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో దేశంలో సగటున 6.6 శాతం వృద్ధిరేటు నమోదు కాగా, మన రాష్ట్రం 11.22 శాతం వృద్ధిరేటు సాధించిందని తెలిపారు. రాష్ట్ర వృద్ధిరేటులో సామాన్యుల వాటా కేవలం 2 శాతమేనని, మిగిలినదంతా బిలియనీర్లు, మిలియనీర్లదేనని స్పష్టం చేశారు. శుక్రవారం శాసనసభలో 344 నిబంధన కింద సమ్మిళిత అభివృద్ధిపై జరిగిన చర్చలో మంత్రి యనమల మాట్లాడారు. దేశంలో పేదరికంపై కేంద్ర ప్రణాళిక సంఘం సర్వే చేసి లెక్కలు తేల్చేదని చెప్పారు. 2011-12 సర్వే ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 9.2 శాతం పేదరికం ఉండేదన్నారు.

మల్టీ డైమెన్షనల్ సర్వే: రాష్ట్ర విభజన తర్వాత ఇటీవల ఆక్స్‌ఫర్డ్ సంస్థ ప్రతినిధులతో మల్టీ డైమెన్షనల్ సర్వే చేయించామని యనమల రామకృష్ణుడు వెల్లడించారు. రాష్ట్రంలో 21 శాతం పేదరికం ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైందన్నారు. విద్య, వైద్యం, జీవనోపాధి తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకుని సర్వే చేశారన్నారు. సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. 2018-19 బడ్జెట్‌లో పేదల సంక్షేమానికి రూ.67 వేల కోట్లు కేటాయించామని తెలిపారు.

పట్టణ జనాభా పెంచేందుకు చర్యలు

2011-12లో కేంద్ర ప్రణాళిక సంఘం నిర్వహించిన సర్వేలో.. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదల తలసరి ఆదాయం నెలకు రూ.860 ఉంటే.. వ్యయం రూ.1,563 ఉందని మంత్రి యనమల వివరించారు. దీన్నిబట్టి చూస్తే పేదలు వైద్యం, విద్య వంటి కనీస అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో 29 శాతమే జనాభా ఉందని.. ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో 50% మంది పట్టణాల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పట్టణ జనాభా పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



ఆటోమొబైల్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- ఈజ్ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందంజలో ఉన్నాం
- హీరో మోటార్‌కార్ప్ పరిశ్రమ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

సాక్షి, చిత్తూరు

తిరుపతి, నెల్లూరు, అనంతపురం ప్రాంతాలను కలుపుతూ ఆటోమొబైల్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుతెలిపారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామమని చెప్పారు. చిత్తూరులోని శ్రీసిటీ సమీపంలో శుక్రవారం హీరో మోటార్‌కార్ప్ చిత్తూరు ప్లాంటుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈజ్ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మన రాష్ట్రం దేశంలోనే రెండోస్థానంలో ఉందన్నారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనువైన ప్రాంతమన్నారు. పారిశ్రామికవేత్తలకు సదుపాయాల కల్పనకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పరిశ్రమలు స్థాపిస్తే నాణ్యమైన శ్రామికశక్తిని అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాలా సహకరిస్తుందన్నారు. దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ హీరో ప్లాటు లేదని తెలిపారు. చిత్తూరును పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు చెప్పారు. కృష్ణపట్నం పోర్టు, చెన్నై సమీపంలో ఉండటం వల్ల సత్యవేడు, తడ ప్రాంతాలు పెట్టుబడులకు అనుకూలమని వివరించారు.



హీరో మోటార్‌కార్ప్ చిత్తూరు ప్లాంటుకు శంకుస్థాపన చేస్తున్న సీఎం చంద్రబాబు

రూ.1,600 కోట్ల పెట్టుబడి..

చిత్తూరు ప్లాంటు నిర్మాణం కోసం రూ.1,600 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నామని హీరో మోటార్‌కార్ప్ సీఎండీ పవన్‌ముంజాల్ చెప్పారు. 1.8 మిలియన్ యూనిట్ల వార్షిక వాహన ఉత్పత్తి సామర్థ్యంతో శ్రీసిటీ సమీపంలో ప్లాంటును నిర్మిస్తున్నామని తెలిపారు. దీన్ని 3 దశల్లో పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ముంజాల్ వెల్లడించారు. ప్లాంటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 12 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయని ఆయన తెలిపారు. 2019 డిసెంబర్ కల్లా మొదటి ప్లాంటు సిద్ధం అవుతుందన్నారు. చిత్తూరు ప్లాంటు పూర్తయితే ఏటా 11 మిలియన్ యూనిట్ల మోటార్ సైకిళ్లు, స్కూటర్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల అధికారులు సాల్మన్ ఆరోకియారాజ్, సిద్ధార్థజైన్, క్రిష్ణారావు, శ్రీసిటీ ఎండీ రవిసన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లంచాధికారుల బాహాబాహీ?

మంత్రి లోకేశ్ శాఖలో ఘటన

సాక్షి, అమరావతి: లంచం విషయంలో ఇద్దరు అధికారులు బాహాబాహీకి తలపడ్డ ఘటన మంత్రి నారా లోకేశ్ శాఖలో జరిగింది. గురువారం కార్యాలయంలోనే ఈ సంఘటన చోటుచేసుకోగా, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ రంజిత్ బాషా వద్ద అధికారులు ఇద్దరూ ఫిర్యాదు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు ఎంపీడీవో కార్యాలయంలోని ఓ ఉద్యోగి సర్వీసు విషయానికి సంబంధించి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో దాదాపు లక్షన్నర రూపాయలు లంచం తీసుకున్నారని సమాచారం. ఈ విషయంలో కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ రంగా, సూపరింటెండెంట్ భాస్కర్‌ల మధ్య వివాదం ఏర్పడిందని తెలిసింది. ఇద్దరు అధికారులు గురువారం సాయంత్రం కార్యాలయంలోనే చొక్కాలు పట్టుకుని కొట్టుకోబోవడంతో సహచర ఉద్యోగులు వారిని నిలువరించారని తెలుస్తోంది.



ఫ్లాట్ కాదు... పెంట్‌హౌస్!

టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ముంబైలో ఖరీదైన ఫ్లాట్ కొనుగోలు ఆలోచనను విరమించుకున్నాడు. బాంద్రా, వెర్సోవా ప్రాంతాల్లో ఓ పెంట్‌హౌస్ తీసుకోవాలని అతడు భావిస్తుండటమే దీనికి కారణం. దీంతో వర్లీ ప్రాంతంలో రూ.34 కోట్లతో 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న అధునాతన ఫ్లాట్ కొనేందుకు ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఈ నెల 20న రద్దు చేసుకున్నాడు. కోహ్లి ప్రస్తుతం వర్లీలోనే సముద్ర తీరానికి ఎదురుగా ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంటూ నెలకు రూ.15 లక్షల అద్దె చెల్లిస్తున్నాడు.

పేరుకే ‘ప్రపంచ కప్’

క్రికెట్ 10 దేశాలకే పరిమితం

- ప్రహసనంగా మారిన క్వాలిఫయింగ్
- ఐసీసీ తీరుపై విమర్శలు

2014 హాకీ ప్రపంచకప్‌లో 12 దేశాలు పాల్గొన్నాయి. ఈసారి జట్ల సంఖ్య 16కు పెరిగింది. వచ్చే ఏడాది జరిగే బాస్కెట్‌బాల్ ప్రపంచ కప్‌లో పాల్గొనే జట్ల సంఖ్యను 24 నుంచి 32కు పెంచారు. ప్రస్తుతం ఉన్న 32 జట్ల నుంచి 2026 ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో భాగమయ్యే దేశాల సంఖ్యను 48కి పెంచాలని ‘ఫిఫా’ ప్రతిపాదించింది. ఇదంతా ఆయా ఆటలకు ప్రాచుర్యం పెంచే ఆలోచన, ‘ప్రపంచం’లో ఎక్కువ మందికి చేరువయ్యేలా, వారు కూడా భాగమయ్యేలా చేసే పద్ధతి.



సాక్షి క్రీడా విభాగం

1975లో వన్డే ప్రపంచకప్ ప్రారంభం కాగా ఇప్పటి వరకు 11 టోర్నీలు జరిగాయి. ప్రతీ సారి కనీసం ఒక్క అసోసియేట్ టీమ్ అయినా టోర్నీలో పాల్గొంది. మొదటిసారి అసోసియేట్ టీమ్ ప్రాతినిధ్యం లేకుండా వరల్డ్ కప్ జరగనుంది. ‘ఏకపక్ష మ్యాచ్‌లు జరుగుతాయి, ఆసక్తి తక్కువ’ పేరుతో ఐసీసీ చిన్న జట్లను మెగా టోర్నీకి దూరంగా ఉంచడంపై అన్ని వైపుల నుంచి విమర్శలు వస్తున్నాయి. అదృష్టవశాత్తూ సుడి తిరగడంతో వెస్టిండీస్ చివరి క్షణంలో క్వాలిఫై అవగలిగింది కానీ నిజంగా విండీస్ ఓడిపోయి దూరమై ఉంటే వరల్డ్ కప్‌కు కళ ఉండేదా! అసలు జట్లను పదికి పరిమితం చేయడంలోనే ఐసీసీ వైఫల్యం కనిపిస్తోంది. జట్ల సంఖ్యను పెంచకపోవడం సరే... 2015 తరహాలో కనీసం 14 టీమ్‌లతోనైనా నిర్వహించడం వారికి ఎందుకు చేత కావడం లేదనేదే అసలు ప్రశ్న. అసలు 10 జట్ల టోర్నీని ప్రపంచకప్ అనగలమా?

అద్భుతంగా ఆడినా...

వెస్టిండీస్, అఫ్ఘనిస్తాన్ మాత్రమే అసలు టోర్నీకి అర్హత సాధించినా... క్వాలిఫయింగ్‌లో మిగతా జట్లు కూడా అద్భుతమైన ఆటతీరు కనబర్చాయి. ముఖ్యంగా అఫ్గాన్‌ను ఓడించి, జింబాబ్వేతో మ్యాచ్ ‘టై’ చేసుకొని విండీస్‌ను దాదాపు ఓడించినంత పని చేసిన స్కాట్లాండ్‌కు తుది ఫలితం గుండె పగిలేలా చేసింది. కనీస మ్యాచ్ ఫీజులు లేని, రోజువారీ ఖర్చులకు కూడా డబ్బులు లేని దివాళా స్థితిలో జింబాబ్వే ఈ టోర్నీలో పట్టుదలగా ఆడి మంచి విజయాలు సాధించింది. కానీ డక్‌వర్త్ లూయిస్ కారణంగా 3 పరుగులతో ఓడిన ఆ జట్టు అర్హత సాధించలేకపోయింది. వరల్డ్ కప్‌లో కూడా తమను చూసుకోలేని ఇలాంటి స్థితిలో జింబాబ్వే క్రికెట్ మరింత పతనం కావడం ఖాయం. ఎన్నో సార్లు సంచలన ప్రదర్శనతో వరల్డ్ కప్ ఆడే స్థాయి తమకు ఉందని నిరూపించుకున్న ఐర్లాండ్ కూడా త్రుటిలో అవకాశం కోల్పోయింది. టోర్నీని పది జట్లకే పరిమితం చేయకుండా ఉంటే ఈ టీమ్‌లన్నీ విశ్వ వేదికపై సత్తా చాటేందుకు సిద్ధమయ్యేవి. బలహీన జట్లు ఉంటే టోర్నీ వన్నె తగ్గుతుందని గుడ్డిగా నమ్ముతున్న ఐసీసీకి... పసికూనలుగా బరిలోకి దిగి వరల్డ్ కప్‌లలో కెన్యా, బంగ్లాదేశ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ సాధించిన సంచలన విజయాల గురించి తెలియదా?

కంగాళీ నిర్వహణ...

పది జట్ల నుంచి రెండింటికి మాత్రమే అర్హత సాధించే అవకాశం ఉన్నప్పుడు ఆయా టీమ్‌ల కోణంలో క్వాలిఫయింగ్ టోర్నీకి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఒక చిన్న పొరపాటు కూడా వారి అవకాశాలను దెబ్బ తీయవచ్చు. కానీ ఐసీసీ మాత్రం ఈ టోర్నీని అధమ స్థాయిలో నిర్వహించింది. నిబంధనలపై వారికే స్పష్టత లేకుండా పోయింది. కొన్ని మ్యాచ్‌లకు వన్డే హోదా ఇచ్చి మరికొన్నింటికి దేశవాళీ మ్యాచ్‌గా గుర్తింపు ఇచ్చింది. లీగ్ దశలో లేని సూపర్ ఓవర్ నిబంధనను అప్పటికప్పుడు సూపర్ సిక్స్‌లో చేర్చి తర్వాతి రోజే దానిని తొలగించింది. జింబాబ్వేలో వర్షాకాలంలో మ్యాచ్‌లు నిర్వహిస్తూ కనీసం సూపర్ సిక్స్‌కు కూడా రిజర్వ్ డే పెట్టకుండా డక్‌వర్త్ లూయిస్‌కే ఫలితాన్ని అప్పగించేసింది. అన్నింటికి మించి ఇంత ప్రాధాన్యత ఉన్న టోర్నీకి కనీసం డీఆర్ఎస్ అమలు చేయలేదు. అంపైర్ తప్పుడు ఎల్బీడబ్ల్యూ నిర్ణయంతో స్కాట్లాండ్.. రెండు సార్లు తప్పుడు నోబాల్‌లతో జింబాబ్వే తమ విజయావకాశాలు కోల్పోవాల్సి వచ్చింది. పెద్ద దేశాలు, ఆదాయ పంపిణీలే తప్ప చిన్న జట్ల భవిష్యత్తు, ఆయా దేశాల్లో క్రికెట్ ఎదుగుదల గురించి ఏమాత్రం పట్టింపు లేని ఐసీసీ లెక్కలేనితనమే ఈ టోర్నీ నిర్వహణలో కనిపించింది. ఎప్పుడో మళ్లీ వచ్చే అవకాశం కోసం ఎదురు చూస్తూ ఆ దేశాల్లో క్రికెట్ మనగలుగుతుందా!

క్రికెట్‌కు వచ్చేసరికి 2015లో వన్డే వరల్డ్ కప్ 14 జట్లతో జరిగింది. వచ్చే సంవత్సరం ఇంగ్లండ్‌లో జరిగే టోర్నీ 10 దేశాలకు మాత్రమే పరిమితం. 105 సభ్య దేశాలు ఉన్న అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) పేరుకే ప్రపంచకప్‌ను నిర్వహిస్తున్న తీరు ఇది. ఇందులోనూ ఎనిమిది జట్లకు మాత్రమే చోటు ఖరారు చేసి, మిగిలిన 2 స్థానాల కోసం మరో పది జట్ల మధ్య క్వాలిఫయింగ్ పేరుతో నిర్వహించిన ప్రహసనం మరొకటి. ఇది మిగిలిన దేశాలను క్రికెట్‌కు దూరం చేసే శైలి.

ఐసీసీ తమ వెబ్‌సైట్‌లో ప్రపంచ వ్యాప్తంగా ఆటకు ప్రాచుర్యం కల్పించడం, క్రీడా స్ఫూర్తి గురించి చాలా చెప్పుకుంటోంది. కానీ వారి మాటలకు, చేతలకు పొంతనే లేదు. తమ ‘విలువల’ గురించి వారు ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.

-ప్రెస్టన్ మామ్‌సెన్, స్కాట్లాండ్ సీనియర్ క్రికెటర్

ఇంగ్లండ్ అలవోకగా...

ఆస్ట్రేలియాపై 8 వికెట్లతో విజయం • ముక్కోణపు టి20 టోర్నీ

ముంబై: ముక్కోణపు టి20 టోర్నీలో ఇంగ్లండ్ మహిళల జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్‌పై విజయం సాధించిన కంగారూలు ఇంగ్లండ్ జోరు ముందు నిలవలేకపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. కెప్టెన్ హేన్స్ (65; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీతో ఆకట్టుకోగా... ఓపెనర్ అలీసా హీలీ (31; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), గార్డ్‌నర్ (28; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. ప్రత్యర్థి బౌలర్లలో జెన్నీ గన్ 3, స్కీవర్ 2 వికెట్లు తీశారు. అనంతరం బరిలో దిగిన ఇంగ్లండ్ 17 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 150 పరుగులు చేసి నెగ్గింది. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ స్కీవర్ (68 నాటౌట్; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), బ్యూమౌంట్ (58 నాటౌట్; 8 ఫోర్లు) అర్ధ శతకాలతో చెలరేగడంతో ఇంగ్లండ్ మరో మూడు ఓవర్లు మిగిలుండగానే గెలుపొందింది. ఆదివారం జరిగే మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది.



స్కీవర్ బ్యూమౌంట్



యూకీ ముందంజ

ఫ్లోరిడా (అమెరికా): మయామి మాస్టర్స్ సిరీస్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత నంబర్‌వన్ యూకీ బాంబ్రీ శుభారంభం చేశాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 107వ ర్యాంకర్ యూకీ 7–5, 6–3తో మీర్జా బేసిక్ (బోస్నియా)పై విజయం సాధించాడు. గంటా 32 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ రెండు ఏస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసిన ఈ ఢిల్లీ ప్లేయర్ తన సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయాడు. రెండో రౌండ్‌లో ప్రపంచ 11వ ర్యాంకర్ జాక్ సోక్ (అమెరికా)తో యూకీ తలపడతాడు. ఏటీపీ సర్క్యూట్‌లో వీరిద్దరూ ముఖాముఖిగా తలపడనుండటం ఇదే తొలిసారి.

అఫ్గాన్‌దే ప్రపంచకప్ బెర్త్

క్వాలిఫయింగ్ టోర్నీలో ఫైనల్‌కు

హరారే: వచ్చే ఏడాది జరుగనున్న వన్డే ప్రపంచకప్‌నకు అఫ్గానిస్తాన్ జట్టు అర్హత సాధించింది. ఈ మెగా ఈవెంట్ కోసం నిర్వహిస్తోన్న క్వాలిఫయింగ్ టోర్నీలో ఐర్లాండ్‌పై విజయం సాధించిన అఫ్గాన్ వరుసగా రెండోసారి వరల్డ్‌కప్ బరిలో దిగనుంది. శుక్రవారం ఇక్కడ జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో అఫ్గాన్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట ఐర్లాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. స్టిర్లింగ్ (55) ఆకట్టుకున్నాడు. ప్రత్యర్థి బౌలర్లలో రషీద్ 3, జద్రాన్ 2 వికెట్లు తీశారు. అనంతరం అఫ్గాన్ 49.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 213 పరుగులు చేసి నెగ్గింది. షహజాద్ (54), నైబ్ (45) రాణించారు. ఆదివారం జరుగనున్న టోర్నీ ఫైనల్లో వెస్టిండీస్‌తో అఫ్గానిస్తాన్ ఆడనుంది.



ఫైనల్లో పంకజ్

యాంగాన్ (మయన్మార్): ఆసియా బిలియర్డ్స్ చాంపియన్‌షిప్‌లో టైటిల్ నిలబెట్టుకునేందుకు భారత స్టార్ ప్లేయర్ పంకజ్ అద్వానీ మరో విజయం దూరంలో నిలిచాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో పంకజ్ 5–1తో (100–72, 0–100, 100–30, 100–2, 100–6, 100–0) ధ్వజ్ హరియా (భారత్)పై గెలిచాడు. అంతకుముందు క్వార్టర్ ఫైనల్లో ఇదే స్కోరుతో అంగ్ హెతె (మయన్మార్)ను ఓడించాడు.

భారత్‌కు మరో పతకం

సిడ్నీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్‌లో భారత్‌కు ఐదో పతకం లభించింది. శుక్రవారం జరిగిన జూనియర్ పురుషుల ట్రాప్ వ్యక్తిగత ఈవెంట్‌లో వివాన్ కపూర్ కాంస్య పతకం గెలిచాడు. ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో వివాన్ కపూర్, లక్షయ్, అలీ అమన్ ఇలాహీలతో కూడిన భారత జట్టు మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. ఆరుగురు పాల్గొన్న ఫైనల్లో 16 ఏళ్ల వివాన్ 30 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచాడు. మాటియో మారోన్‌గియు (ఇటలీ), యిలియు ఒయాంగ్ (చైనా) స్వర్ణ, రజత పతకాలు సాధించారు.

ఆస్ట్రేలియా 245/9

దక్షిణాఫ్రికాతో మూడో టెస్టు

కేప్‌టౌన్: ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మూడో టెస్టు రెండో రోజు కూడా పోటాపోటీగా సాగింది. శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఆసీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. బెన్‌క్రాఫ్ట్ (77) అర్ధ సెంచరీతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా పేసర్లు మోర్నీ మోర్కెల్ (4/87), రబడ (3/81) ధాటికి ఆసీస్ ఒక దశలో 175 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. అయితే అనూహ్యంగా ఎదురుదాడికి దిగిన నాథన్ లయన్ సఫారీలను అడ్డుకున్నాడు. 38 బంతుల్లోనే 8 ఫోర్లతో 47 పరుగులు చేసిన అతను, టిమ్ పైన్ (33 బ్యాటింగ్)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 66 పరుగులు జోడించాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా మరో 66 పరుగులు వెనుకబడి ఉంది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 266/8తో ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా 311 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్‌గా వచ్చి చివరి వరకు అజేయంగా నిలిచిన డీన్ ఎల్గర్ (141 నాటౌట్) మూడో సారి ఈ ఘనత సాధించి విండీస్ దిగ్గజం డెస్మండ్ హేన్స్‌తో సమంగా నిలవడం విశేషం.



మోర్కెల్

5 **కెరీర్‌లో చివరి సిరీస్ ఆడుతున్న దక్షిణాఫ్రికా పేసర్ మోర్నీ మోర్కెల్ టెస్టుల్లో 300 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. 85వ టెస్టు ఆడుతున్న మోర్కెల్ 300 వికెట్ల ఘనత సాధించిన ఐదో దక్షిణాఫ్రికా బౌలర్.**



సౌత్‌జోన్ చాంపియన్ ఆంధ్ర

అండర్-23 మహిళల టోర్నీ

సాక్షి, గుంటూరు: బీసీసీఐ అండర్–23 మహిళల టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు సత్తా చాటింది. మూలపాడులో జరిగిన ఈ టోర్నమెంట్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌గా నిలిచింది. శుక్రవారం గోవా జట్టుతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర 33 పరుగుల తేడాతో ఘనవిజయాన్ని సాధించి విజేతగా అవతరించింది. సౌత్‌జోన్ గ్రూప్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ అజేయంగా నిలిచి 20 పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. కేరళ జట్టు 4 మ్యాచ్‌ల్లో గెలిచి 16 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది. హైదరాబాద్ (12 పాయింట్లు), కర్ణాటక (8 పాయింట్లు) వరుసగా మూడు, నాలుగు స్థానాలను దక్కించుకున్నాయి.

గోవాతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్ర నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 110 పరుగులు సాధించింది. సీహెచ్ ఝాన్సీలక్ష్మి (47 బంతుల్లో 43; 6 ఫోర్లు) ఆకట్టుకోగా, పద్మజ (20; 1 ఫోర్) రాణించింది. ప్రత్యర్థి బౌలర్లలో వనిత, తేజస్విని చెరో 2 వికెట్లు దక్కించుకున్నారు. అనంతరం సాధారణ లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన గోవా జట్టును ఆంధ్ర బౌలర్ పద్మజ (3/14) కట్టడి చేసింది. దీంతో గోవా 17.5 ఓవర్లలో 77 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ సంజులా నాయక్ (30; 1 ఫోర్) మినహా ఎవరూ రాణించలేకపోయారు. ఆంధ్ర బౌలర్లలో కె. జ్యోతి, కె. అంజలి శర్వాణి, ఝాన్సీలక్ష్మి తలా వికెట్ దక్కించుకున్నారు.

హైదరాబాద్ గెలుపు

తమిళనాడు జట్టుతో జరిగిన మరో మ్యాచ్‌లో హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు 19.5 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌటైంది. ఎస్. అనూష (30; 2 ఫోర్లు) టాప్ స్కోరర్. హైదరాబాద్ బౌలర్లలో రచన, బి. శ్రావణి చెరో 3 వికెట్లు తీశారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని హైదరాబాద్ 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. త్రిష (22; 3 ఫోర్లు), చిత్ర మహేశ్వరి (19) దూకుడుగా ఆడారు. పోటీల అనంతరం టోర్నీ ముగింపు కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) కార్యదర్శి సీహెచ్ అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెంట్రల్ జోన్ కార్యదర్శి కె. రమేశ్, సౌత్‌జోన్ కార్యదర్శి నాగేశ్వర్ రాజు, అడ్మిన్ మేనేజర్ ఎస్. దుర్గా ప్రసాద్, మీడియా మేనేజర్ సీఆర్ మోహన్ పాల్గొన్నారు.

విలియమ్సన్ రికార్డు సెంచరీ

- న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 229/4
- ఇంగ్లండ్‌తో తొలి టెస్టు

ఆక్లాండ్: ఇంగ్లండ్‌తో జరుగుతోన్న డే–నైట్ టెస్టులో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (102; 11 ఫోర్లు, 1 సిక్స్) రికార్డు సెంచరీ నమోదు చేశాడు. 91 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన అతను అండర్సన్ బంతికి సింగిల్ తీయడం ద్వారా టెస్టు క్రికెట్‌లో 18వ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో న్యూజిలాండ్ తరపున టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. అంతకుముందు కివీస్ తరపున రాస్ టేలర్, మార్టిన్ క్రో చెరో 17 శతకాలతో అగ్రస్థానంలో ఉన్నారు. తొలి టెస్టు రెండో రోజు ఆటకు వరుణుడు అడ్డుపడటంతో 23.1 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఓవర్‌నైట్ స్కోరు 175/3తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కివీస్ శుక్రవారం ఆట నిలిచిపోయే సమయానికి 4 వికెట్ల నష్టానికి 229 పరుగుల వద్ద నిలిచింది. ఆరు వికెట్లు చేతిలో ఉన్న కివీస్ ప్రస్తుతం 171 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది. నికోల్స్ (49 బ్యాటింగ్), వాట్లింగ్ (17 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ప్రత్యర్థి బౌలర్లలో అండర్సన్ 3 వికెట్లు పడగొట్టాడు.





చంద్రబాబు 'అవిశ్వాస' రాజకీయం

ఆ పార్టీ తీర్మానానికి మద్దతిచ్చే ప్రసక్తే లేదు ● లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ తంబిదురై స్పష్టీకరణ







సాక్షి, చెన్నై: కేంద్రంపై అవిశ్వాసం అంటూ ఏపీ సీఎం చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని అన్నాడీఎంకే ఎంపీ, లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ తంబిదురై విమర్శించారు. ఆ పార్టీ ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కావేరి అభివృద్ధి మండలి, పర్యవేక్షణ కమిటీ సాధన లక్ష్యంగా పార్లమెంట్ స్తంభించేలా తాము కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నామన్నారు. టీడీపీ ఎంపీల అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని డీఎంకే కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తమకు సూచిస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.

లంచం కేసులో అకౌంటెంట్ జనరల్ అరెస్ట్

సాక్షి, చెన్నై: తమిళనాడు ప్రభుత్వ అకౌంటెంట్ జనరల్ అరుణ్ గోయల్‌ను శుక్రవారం సీబీఐ అరెస్టు చేసింది. రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. తమిళనాడు ప్రభుత్వ పద్దుల్ని అకౌంటెంట్ జనరల్ అరుణ్ గోయల్ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహిస్తారు. అయితే ఆయనపై ఆ కార్యాలయ సిబ్బందే ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం చెన్నై తేనాంపేటలోని అకౌంటెంట్ జనరల్ కార్యాలయంపై సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు. రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా గోయల్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు.











Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.